సమావేశము - V
వాల్యూము - I
నెం. 3

వెల : రూ. 75-00
11 మార్చి, 2020
బుధవారం,
(శక సం. 1941,
ఫాల్గుణ బ. - 2)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1.	ప్రశ్నోత్తరాలు	...	1
2.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు	...	22
3.	వాయిదా ప్రతిపాదన	...	23
4.	జీరో అవర్	...	23
5.	సంతాప ప్రతిపాదన	...	28
6.	2020-2021 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్): 2020-2021 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై మొదటి రోజు సాధారణ చర్చ	...	28

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ బి. కమలాకర్ శ్రీ ఇ. సంజీవరావు శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి శ్రీ ఎ. సుధాకర్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఐదవ సమావేశము - మూడవ రోజు)

బుధవారము, మార్చి 11, 2020

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:– శాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం ఎంతో విశిష్టమైనది. శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు పాలనా యంత్రాంగానికి సంబంధించి, పాలనా విషయాలకు సంబంధించి ఎంతో విలువైన సమాచారాన్ని ప్రభుత్వం నుండి రాబడుతారు. ఈ ప్రశోత్తరాల సమయం ఉదయం 10.00–11.00 గంటల వరకు సద్వినియోగం చేసుకునేందుకు అందరికీ అవకాశం ఉంటుంది. ఉదయం 11.00 గంటల తరువాత మిగిలిన ప్రశ్నలకు సింగిల్ మెంబర్ సప్లమెంటరీ ఇవ్వడానికి మాత్రమే అవకాశం ఉంటుంది. కావున, సభ్యులు సభా సమయం వృధా కాకుండా సూటిగా, స్పష్టంగా ప్రశ్నించాలి. మంత్రులు కూడా సూటిగా సమాధానం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

ప్రశ్న నెం.218(1)

సర్వశ్రీ చల్లా ధర్మారెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, లావుడ్య రాములు, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(ఎ) తెలంగాణ ఏర్పాటయినప్పటి నుండి రాష్ట్రంలోని వివిధ నదులపై మంజూరు చేసిన వంతెనల సంఖ్య ఎంత?

(బి) ఇప్పటి వరకు పూర్తయిన వంతెనల సంఖ్య ఎంత;

(సి) సదరు ఉద్దేశం నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల పరిమాణం ఎంత;

డి) ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి):– (ఎ) మొత్తం 26 భారీ వంతెనలను మంజూరు చేయడమయింది.

(బి) ఈ తేదీ నాటికి 16 వంతెనలను పూర్తి చేయడమైంది.

(సి) వంతెనల కోసం రూ. 586.34 కోట్లను ఖర్చు చేయడమైంది.

(డి) పూర్తి అయిన వంతెనలు, వంతెనల కోసం చేసిన వ్యయాన్ని అనుబంధం– I రూపంలో సభాసమక్షంలో వుంచడమయింది.

ప్రశ్న నెం. 218 యొక్క అనుబంధం - I

వరుస సంఖ్య	సర్కిల్	అంచనా మొత్తం (ఎ/ఎస్ రూ.కోట్లలో	పని పేరు	మొత్తం వ్యయం (రూ.కోట్లలో)	పని స్థితి
1.	ఆదిలాబాదు	108.1	ఆదిలాబాదు జిల్లా లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామం వద్ద గోదావరి నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం	60.34	పని పూర్తయింది
2.	ఆదిలాబాదు	56	ఆదిలాబాదు జిల్లాలో అప్రోచ్‌లతో బాబాసాగర్ గూడెం రోడ్డు పై 27/0 కి.మీ. వద్ద ప్రాణహిత నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం.	43.10	పని పూర్తయింది
3.	నిజామాబాదు	25	నిజామాబాదు జిల్లాలోని అన్నాసాగర్-పిట్లం రోడ్డుపై మంజీరా నదిపై 3/8 కి.మీ.నుండి 4/4 కి.మీ. వద్ద హెచ్ఎల్‌బి నిర్మాణం	5.58	పని పురోగతిలో ఉంది
4.	నిజామాబాదు	38.9	నిజామాబాదు జిల్లాలోని వెంకంపల్లి రోడ్డు ద్వారా (పిఆర్ రోడ్డు) ధర్మారెడ్డి నుండి ముద్గాపూర్ రోడ్డుపై మంజీరా నదిపైన హెచ్ఎల్‌బి నిర్మాణం (7 కి.మీ. ల అప్రోచ్ రోడ్డుతో పాటు)	12.86	పని పురోగతిలో వుంది.
5.	నిజామాబాదు	46.3	నిజామాబాదు జిల్లా బిచ్కూర్ వద్ద మంజీరా నదిపై హైలెవల్ వంతెన నిర్మాణం	39.21	పని పూర్తయింది
6.	కరీంనగర్	51.6	కరీంనగర్ జిల్లాలోని మంథని - ఓదెడ్ రోడ్డు పై 19/6 కి.మీ. వద్ద మానేరు నదిపైన హైలెవల్ వంతెన నిర్మాణం.	20.29	పని పురోగతిలో వుంది.
7	కరీంనగర్	70	కరీంనగర్ జిల్లాలో మేడిపల్లి - బోర్నపల్లి రోడ్డుపై 30/8 కి.మీ. వద్ద గోదావరి నదిపై హెచ్ఎల్‌బి నిర్మాణం.	53.18	పని పూర్తయింది
8	కరీంనగర్	183	కరీంనగర్ జిల్లాలోని 0/0 కి.మీ. నుండి 2/0 వరకు (హైదరాబాద్ - కరీంనగర్-రామగుండం రోడ్డు యొక్క 163/0 కి.మీ. వద్ద) కమాన్ నుండి హౌసింగ్ బోర్డు కాలనీ రోడ్డుకు మెరుగుదలలతో పాటు హైదరాబాదు - కరీంనగర్ - రామగుండం రోడ్డు, రాయపట్నం - కోదాడ రోడ్డును అనుసంధానిస్తూ సదాశివపల్లి వద్ద మానేరు నదిపై హైలెవల్ కేబుల్ స్టేయిడ్ వంతెన నిర్మాణం.	76.86	పని పురోగతిలో వుంది.
9	కరీంనగర్	50	కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ నుండి కామారెడ్డి రోడ్డు పై 24/4 కి.మీ. వద్ద బోయినపల్లి మండలం, వజాబ్‌పల్లి వద్ద మాలవాగు పై రెండు వరుసల రెండవ హెచ్ఎల్‌బి నిర్మాణం.	37.50	పని పురోగతిలో వుంది.
10	కరీంనగర్	50	కరీంనగర్ జిల్లాలోని ఖమ్మంపల్లి - భూపాలపల్లి రోడ్డుపై 3/8 కి.మీ. వద్ద మానేరు నదిపై వంతెన భాగాన్ని నిర్మించడం.	21.71	పని పూర్తయింది
11	వరంగల్	12.19	వరంగల్ జిల్లాలోని పర్వతగిరి బైపాస్ నుండి కల్లెడ రోడ్డును కిమీ 1/9-10 మరియు కల్లెడ-కొత్తూరు రోడ్డు కి.మీ. 0/6-8ను అనుసంధానిస్తూ ఆకేరవు పై హైలెవల్ వంతెన నిర్మాణం.	9.48	పని పూర్తయింది
13	రూరల్ సర్కిల్	16.8	రంగారెడ్డి జిల్లా (సిఆర్ఎన్)లోని మహబూబ్‌నగర్-చించోలి యొక్క 73/6 కిమీ-74/0 కి.మీ. వద్ద కాగ్నా నదిపై హై లెవల్ వంతెన (హెచ్ఎల్‌బి) నిర్మాణం.	9.11	పని పూర్తయింది
14	రూరల్ సర్కిల్	13.4	వికారాబాద్ జిల్లాలోని జహీరాబాద్ - కరణ్‌కోట రోడ్డు పై జీవంగి గ్రామం యొక్క కి.మీ. 5/8 వద్ద కాగ్నా నదిపై హై లెవల్ వంతెన నిర్మాణం.	8.58	పని పూర్తయింది
15.	ఖమ్మం	15.5	ఖమ్మం జిల్లాలోని రాయపట్నం - ఇల్లూరు రోడ్డు యొక్క కి.మీ. 3/2-4 మరియు దెందులూరు-చిలుకూరు రోడ్డు యొక్క 2/2-4ను అనుసంధానిస్తూ వైరా నదిపై హెచ్ఎల్‌బి నిర్మాణం.	6.29	పని పురోగతిలో వుంది.
16	ఖమ్మం	14.1	ఖమ్మం జిల్లాలోని ధర్మారం గ్రామం మీదుగా వెళ్లే పాతరపాడు క్రాస్ రోడ్డు - రావిచెట్టు తండా గ్రామం వద్ద ఆకేరు నదిపై హైలెవల్ వంతెన కమ్ చెక్ డ్యాం నిర్మాణం.	8.75	పని పూర్తయింది

17	ఖమ్మం	9.6	ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం - ములకలపల్లి రోడ్డు పై ఆకేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణం	5.04	పని పూర్తయింది
18	ఖమ్మం	13.4	ఖమ్మం జిల్లాలోని మద్దివారంగూడెం, పొలిశెట్టిగూడెం, మంగలగూడెం మీదుగా వెళ్లే జెడ్‌పి రోడ్డు నుండి పాపట్‌పల్లి వద్ద మున్నేరు నదిపై హైలెవల్ వంతెన కం చెక్‌డ్యాం నిర్మాణం	8.75	పని పురోగతిలో వుంది.
19	ఖమ్మం	28	ఖమ్మం జిల్లాలోని సూరేడుపల్లి - కిష్టాపురం రోడ్డు మీద పాలేరు వాగుపై హైలెవల్ వంతెన కమ్ చెక్‌డాం నిర్మాణం	19.09	పని పూర్తయింది
20	ఖమ్మం	15	ఖమ్మం జిల్లాలోని ఆజ్మీర తండా - రాకాసి తండా రోడ్డు మీద ఆకేరు నదిపై హైలెవల్ వంతెన-కం-చెక్‌డ్యాం నిర్మాణం	5.51	పని పురోగతిలో వుంది.
21	ఖమ్మం	12.8	ఖమ్మం జిల్లాలోని కామాంచికల్లు - తీర్థాల రోడ్డు యొక్క 1/0-2 కి.మీ.లో మున్నేరు నదిపై హై లెవల్ వంతెన-కం-చెక్‌డ్యాం నిర్మాణం.	7.99	పని పూర్తయింది
21	నల్గొండ	18	నల్గొండ జిల్లాలోని మానయకుంటి - గురజాల రోడ్‌పై మూసీనదిపైన హెచ్‌ఎల్‌బి నిర్మాణం.	6.82	పని పురోగతిలో ఉంది
22	నల్గొండ	50	నల్గొండ జిల్లాలోని మట్టపల్లి వద్ద కృష్ణానదిపై హైలెవల్ వంతెన నిర్మాణం	36.15	పని పూర్తయింది
23	మహబూబ్‌నగర్	35	మహబూబ్‌నగర్ జిల్లా (సిఆర్‌ఎన్)లోని ఆలంపూర్ వద్ద తుంగభద్ర నదిపై వంతెన నిర్మాణం	33.12	పని పూర్తయింది
24	ఎన్‌హెచ్ సర్కిల్ హైదరాబాద్	23.17	తెలంగాణ రాష్ట్రంలో ఇపిసి విధానంలో పేవ్‌డ్ షోల్డర్ / నాలుగు లైన్లకు ప్రస్తుతమున్న 15.970 కి.మీ. (డిజైన్ 0.0) నుండి ప్రస్తుతమున్న 78.70 కిమీ వరకు (డిజైన్ 62.92 కి.మీ.) ఎన్‌హెచ్ 765-డి యొక్క హైదరాబాదు బాహ్య వలయ రహదారి - మెదక్ విభాగం యొక్క పునరావాసం, స్థాయిని పెంచడం	10.39	పని పురోగతిలో వుంది.
25	ఎన్‌హెచ్ సర్కిల్ కరీంనగర్	25.1	ఇపిసి విధానంపై ఎన్‌హెచ్‌డిపి- IV క్రింద తెలంగాణ రాష్ట్రంలోని ఎన్‌హెచ్ 365 (నకిరేకల్ నుండి తానంచెర్ల) యొక్క 0/0 కి.మీ. నుండి 72/6 కి.మీ. వరకు పేవ్‌డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల నిమిత్తం పునరావాసం, స్థాయిని పెంచడం మూసీనదిపై వంతెన.	24.19	పని పూర్తయిం
26	ఎన్‌హెచ్ సర్కిల్ కరీంనగర్	2.76	ఇపిసి విధానంపై ఎన్‌హెచ్‌డిపి-IV క్రింద తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌హెచ్ 365 (నకిరేకల్ నుండి తానంచెర్ల విభాగం) యొక్క 0/0 కి.మీ.నుండి 72/6 వరకు పేవ్‌డ్ షోల్డర్లతో రెండు వరుసల నిమిత్తం పునరావాసం, స్థాయిని పెంచడం, పాలేరు నదిపై వంతెన.	2.71	పని పూర్తయింది

శ్రీ చల్లా ధర్మారెడ్డి అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయంలో మొదటి అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతంపై వివక్ష చూపిస్తూ, ఎక్కడా కూడా ఎలాంటి అభివృద్ధి జరగలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుగా గ్రామ స్థాయి నుంచి మండలాలకు, మండలాల నుంచి జిల్లాలకు ప్రతి గ్రామానికి కనెక్టివిటి ఉండే విధంగా రోడ్లు, వంతెనలు మంజూరు చేసి పనులు చేయించడం జరిగింది. అలాగే ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు నదులపై బ్రిడ్జిలను నిర్మించడం జరిగింది. లంబాడి తండాలకు కూడా రోడ్లు, వంతెనలు కనెక్టివిటి ఉండే విధంగా నిర్మించడం జరిగింది. పాత వంతెనల స్థానంలో కొత్త వాటిని మంజూరు చేసి నిర్మించడం జరిగింది.

బ్రిడ్జిలను నిర్మించేటప్పుడు అవకాశం ఉన్న చోట చెక్ డ్యామ్‌లను కూడా నిర్మిస్తే బాగుంటుందనేది నా సూచన. ఆర్ అండ్ బి పరిధిలో 511, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 631 వంతెనలు చేపట్టడం జరిగింది. మంత్రిగారి సమాధానంలో 11 వంతెనలు నదులపై నిర్మిస్తున్నట్లు చెప్పడం జరిగింది. గోదావరి నది మీద 3, మంజీరా నది మీద 3, మానేరు మీద 4, కృష్ణా నది మీద 1, వరంగల్ కన్నెపల్లి దగ్గర నిర్మాణంలో ఉన్న వంతెన ఏ దశలో ఉంది, ఎప్పటి వరకు పూర్తవుతుందో తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు వంతెనల నిర్మాణం కోసం 24.95 కోట్ల రూపాయల అనుమతులు ఇవ్వడం జరిగింది. ఆర్ అండ్ బి పరిధిలో 411వంతెనలు పూర్తి అయినట్లుగా సమాచారం ఉంది. మిగతా వంతెనల నిర్మాణం ఎప్పటివరకు పూర్తి అవుతాయి. అవి ఏ దశలో ఉన్నాయో చెప్పవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. నదులపై 11వంతెనల కోసం 720 కోట్ల రూపాయలు గత బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. 184 ప్రాంతాల్లో బ్రిడ్జి కమ్ చెక్‌డ్యామ్‌లు ప్రతిపాదించారు. అవి కూడా ఎన్ని పూర్తి అయ్యాయి. మిగిలిన వంతెనల నిర్మాణం ఏ దశలో ఉన్నాయో తెలపాలని తమరి ద్వారా కోరుతున్నాను. వాటికి అయ్యే ఖర్చు పూర్తి వివరాలు తెలుపగలరని తమరి ద్వారా కోరుతున్నాను. కొత్త వంతెనల ప్రతిపాదనలు ఏమైన ఉంటే తెలుపగలరని కోరుతున్నాను. మా నియోజకవర్గం పరకాల మండలం అటు ఈటల రాజేందర్ గారి నియోజకవర్గం కమలాపూర్ మండలం వద్ద చిన్నవాగు, పెద్దవాగు ఉంటుంది. మంత్రివర్యులు చెక్‌డ్యామ్ కట్టించారు. చెక్‌డ్యామ్ నుండి రైతులు అవతలివైపు వెళ్లి వ్యవసాయం చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ ఒక వంతెన వీలైనంత త్వరగా మంజూరు చేయవల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. అలాగే పరకాల మండలం నుంచి భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలానికి కనపర్తి వాగు దగ్గర ఒక వంతెన నిర్మించాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక చెక్‌డ్యామ్‌లు మంజూరు చేయడం జరిగింది. చెక్‌డ్యామ్‌ల మీద వంతెనలు లేకపోవడం వలన రైతుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ప్రతి చెక్‌డ్యామ్ మీద వంతెనలు మంజూరు చేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

10.10 ఉ. **శ్రీ లావుడ్యా రాములు:-** అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. నా వైరా నియోజకవర్గం ట్రైబల్ నియోజకవర్గం. అటు ఆంధ్రా జిల్లాలకు కావచ్చు, ఇటు వేరే రాష్ట్రాలకు కావచ్చు, వైరా కేంద్ర స్థానంలో ఉంది. వైరా బ్రిడ్జీని ఎప్పుడు కట్టారో డేటు కూడా తెలియదు కానీ ఇప్పుడది చాలా శిథిలావస్థలో ఉంది. అప్పుడప్పుడు యాక్సిడెంట్లు కూడా జరుగుతున్నాయి. వైరా నదిపై కట్టిన ఈ బ్రిడ్జీని మంత్రివర్యులు పరిగణనలోకి తీసుకొని వెంటనే దానికి మరమ్మత్తులు కానీ, కొత్త ప్రతిపాదనలు కానీ చేయాలని కోరుతున్నాను. అలాగే "స్నానాల లక్ష్మీపురం" అనే ప్రతిష్టాత్మకమైన దేవాలయం అక్కడ ఉంది. దానికి సంబంధించిన బ్రిడ్జీకి కూడా ప్రతిపాదనలు పెట్టారు కానీ కార్యరూపం దాల్చలేదు. అలాగే వైరా రిజర్వాయర్ గుండా రైతులు పొలాలకు వెళతారు. దానికి ఎప్పుడో ఉమ్మడి రాష్ట్రంలో చేసిన మరమ్మత్తులే తప్ప తర్వాత ఏమీ చేయలేదు. వైరా రిజర్వాయరు నుంచి సుమారు 11 మండలాలకు మిషన్ "భగీరథ" క్రింద నీటి సరఫరా జరుగుతోంది. అలాగే దాని క్రింద 30 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ రిజర్వాయరుకు సంబంధించి కాలువలు, చిన్న చిన్న వంతెనలు కూడా ఉన్నాయి. వీటికి గతంలో ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ గారు 2017-18 లో రూ. 40 కోట్లు కేటాయించారు. కానీ విడుదల చేయలేదు.

మిస్టర్ స్పీకర్:- రాములు గారూ, నేను ముందే రిక్వెస్ట్ చేశాను. సూటిగా ప్రశ్న అడగండి, మంత్రిగారు దానికి జవాబు చెబుతారు.

శ్రీ లావుడ్యా రాములు:- నేరుగా మంత్రిగారిని రిక్వెస్ట్ చేయడమేమంటే, వైరా బ్రిడ్జీని కనీసం రిపేర్ చేస్తే రాకపోకలకు అనువుగా ఉంటుందని చెబుతూ, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ దుర్గం చిన్నయ్య:- అధ్యక్షా, ధన్యవాదాలు. నా బెల్లంపల్లి నియోజకవర్గంలో వేములపల్లి మండలం ఉంది. వేములపల్లిలో సుమారుగా 30, 35 గ్రామాలను కలిపే బ్రిడ్జీ ఒకటి ఉంది. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారిని అడిగితే దానికి రూ.8 కోట్లు మంజూరు చేసి ఖర్చు చేయడం జరిగింది. అయితే దానికి అటూ ఇటూ అప్రోచ్ రోడ్డు లేదు. ఆ అప్రోచ్ రోడ్డుకు రూ.20 కోట్లు మంజూరు చేశారు. అయితే అక్కడ కొంత ఫారెస్టు ఏరియా ఉన్నందున పనులు జరగలేదు. ఆ డబ్బులు మిగిలిపోయాయి. కావున ఆ డబ్బును అప్రోచ్ రోడ్డుకి ఖర్చు చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆత్రం సక్కు:- అధ్యక్షా, ఆసీఫాబాదు మండలంలో గుండివాగుపై బ్రిడ్జీ 2006 నుంచి నిర్మాణ దశలోనే ఉంది. ఇప్పటికీ పూర్తి కాలేదు. అదే విధంగా నారూరు మండలం, ఉమ్మిరి వాగుపై బ్రిడ్జీ నిర్మాణం 2000 సంవత్సరంలో ప్రారంభమైనా ఇప్పటికీ పూర్తి కాలేదు. రెండు మండలాలను కలిపే ఈ రెండు బ్రిడ్జీలను పూర్తి చేయాలని కోరుతున్నాను. నారూరు మండలం, ఉమ్మిరి వాగుపై చేపట్టిన బ్రిడ్జీ మహారాష్ట్ర లోని గ్రామాలను కలిపే బ్రిడ్జీ. దయచేసి ఈ రెండు బ్రిడ్జీల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎం. సంజయ్:- అధ్యక్షా, జగిత్యాల నియోజక వర్గంలో బోర్నపల్లి బ్రిడ్జీని ఆనాటి పార్లమెంటు సభ్యులు కల్వకుంట్ల కవిత గారి కోరిక మేరకు గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.70కోట్లు మంజూరు చేశారు. అది ఇప్పటికీ పూర్తి కాలేదు. ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాల మధ్య జగిత్యాలలో ఉంది. మధ్యలో కొంత ఫారెస్టు ల్యాండు వివాదంలో ఉంది. దాన్ని పరిష్కరించి వంతెన నిర్మాణం పూర్తి చేయించాలి. చాలా నెమ్మదిగా పనులు జరుగుతున్నాయి. దాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

డా.వి.ఎం. అబ్రహం:- అధ్యక్షా, ధన్యవాదాలు. తుంగభద్ర నది మీద ర్యాలంపాడు బ్రిడ్జీ చాలా కాలం నుంచి పెండింగులో ఉంది. దానికి సంబంధించిన అప్రోచ్ రోడ్డు పూర్తి కాలేదు. ఐదో శక్తి పీఠమైన జోగులాంబ దేవాలయం ఉన్న అలంపూర్ నుంచి శ్రీశైలం పోవడానికి ఇది షార్టెస్ట్ రూట్. టూరిజం డెవలప్ కావడానికి ఆస్కారం ఉంది. అలాగే ఇది ఇంటర్‌స్టేట్ రోడ్డు కూడా. కేవలం ఐదు శాతం అప్రోచ్ రోడ్డు పెండింగు ఉంది. అది పూర్తి చేస్తే అటు పర్యాటకులకు, ఇటు తీర్థయాత్రలు చేసే వారికి అనుకూలంగా ఉంటుంది. అదే విధంగా ఇంటర్ స్టేట్ కనెక్షన్‌కు అవకాశం ఏర్పడుతుంది. దయచేసి ఈ అంశంపై గౌరవ మంత్రిగారు దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, మంచి రోడ్లు ప్రగతికి చిహ్నమనే విషయం మనందరికీ తెలుసు. ఏ ప్రాంతంలోనైతే మంచి రోడ్డు వ్యవస్థ, రోడ్డు నెట్‌వర్క్ ఉంటుందో, ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దాంతోబాటు నాగరికత కూడా వస్తుందని మనందరికీ తెలుసు. అందుకే మన గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ఆరు సంవత్సరాల కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో మన రాష్ట్రంలో రోడ్డు నెట్‌వర్క్ ఇంప్రూవ్ చేయడానికి పూనుకున్నారు. దాంట్లో భాగంగా మన ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని స్టేట్ రోడ్స్ విషయం తీసుకుంటే, గ్రామాలకు సింగిల్ రోడ్లు కావచ్చు, గ్రామాల నుంచి మండల్ హెడ్‌క్వార్టర్స్‌కు డబుల్ లేన్ రోడ్లు కావచ్చు, మండల్ హెడ్‌క్వార్టర్స్ నుంచి డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌కు ఫోర్ లేన్ రోడ్లు కావచ్చు, వీటన్నింటి కోసం రూ.11257కోట్లు మంజూరు చేసుకొని మొత్తం 7554 కిలోమీటర్లలో ఇప్పటికే 5453 కిలోమీటర్ల లెంగ్త్ వర్క్ కంప్లీట్ అయింది. దీనికి దాదాపు రూ.7463కోట్లు ఆల్‌రెడీ ఖర్చు చేయడం జరిగింది. రోడ్ రెన్యూవల్స్‌కు రూ.3146 కోట్లు మంజూరు చేసుకొని, ఇప్పటికే రూ.1868కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అంటే మొత్తానికి ఈ ఆరు సంవత్సరాల కాలంలో రాష్ట్రరోడ్ల మీద, రోడ్డు నెట్‌వర్క్ బాగు చేసుకోవడం కోసం దాదాపు రూ.9331 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

సెంట్రల్ రోడ్ ఫండ్స్ విషయానికి వస్తే, 2387 కిలోమీటర్లు టేకప్ చేసి దానికి రూ.2436కోట్లు మంజూరు చేసుకున్నాం. దీంట్లో రూ.1410 కోట్లు ఖర్చు చేసి 1551 కిలోమీటర్లు పూర్తి చేయడం జరిగింది. అంటే ఆరు

సంవత్సరాల కాలంలో రోడ్ నెట్ వర్క్ కోసం మొత్తం రూ.16800 కోట్లు మంజూరు చేసుకున్నాం. దీంట్లో ఇప్పటికే రూ.10,800 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున రోడ్ నెట్‌వర్క్ ఇంప్రూవ్‌మెంటు కోసం పనులు జరుగుతున్నాయి.

ఇంతకు ముందెన్నడూ జరగని విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ఆలోచన చేశారు. వేల కిలోమీటర్ల రోడ్లను టేకప్ చేశాం. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం కానీ ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎక్కడైతే లో లెవెల్ బ్రిడ్జెస్, పాత బ్రిడ్జెస్ ఉన్నాయో అక్కడ వర్షాకాలంలో మన దగ్గర వాగులు, వంకలు, వర్రెలు, నదులు పొంగిపొరలి ప్రవహించడం మూలంగా అటూ ఇటూ వంద కిలోమీటర్ల దూరం వరకు మధ్యలో గ్రామాలు, పట్టణాలు డిస్‌కనెక్ట్ అవుతున్నాయి. వెహికిల్ మూవ్‌మెంటు జరగడం లేదు. సరైన బ్రిడ్జెస్ లేకపోవడం వల్ల ఎంత లెంగ్త్ రోడ్లు టేకప్ చేసినా లాభం లేకుండా పోతోంది. అందుకే ఎక్కడా జరగని విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ఆలోచన చేసి, ఎక్కడైతే బ్రిడ్జెస్ లేక రోడ్లు డీలింక్ అవుతున్నాయో అక్కడ పెద్ద ఎత్తున బ్రిడ్జెస్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం చేశారు. దాన్ని ఒక పాలసీగా తీసుకున్నారు. గౌరవ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఎవ్వరూ రెప్రజెంట్ చేయకపోయినా, మంచి బ్రిడ్జెస్ లేకపోవడం వల్ల రోడ్లు డీలింక్ అవుతున్నాయో, ఎక్కడెక్కడైతే ఈ సమస్య ఉన్నదో అక్కడ కొత్త బ్రిడ్జెస్ కట్టాలని వారు నిర్ణయం తీసుకుని, రాష్ట్రవ్యాప్తంగా రూ.2797కోట్లతో 414 బ్రిడ్జెస్‌ను చేపట్టడం జరిగింది. మునుపెన్నడూ ఇటువంటి ఆలోచన జరగలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మన రాష్ట్రంలో ప్రవహించే మంజీరా, గోదావరి, ప్రాణహిత, మానేరు, మున్నేరు, ఆకేరు, అటు కృష్ణా బేసిన్ మీద కృష్ణా, మూసీ, తుంగభద్ర, పాలేరు వంటి నదులపై భారీ వంతెనల నిర్మాణం చేపట్టడం జరిగింది. మొత్తం 26 భారీ వంతెనల నిర్మాణం చేపట్టడం జరిగింది. రూ.984 కోట్లు ఖర్చు చేసుకున్నాం. ఇందులో ఇప్పటికే 16 భారీ వంతెనలు పూర్తయ్యాయి. ఏయే జిల్లాలలో అవి పూర్తి అయ్యాయో నేను అనుబంధ రూపంలో సభ్యుల ముందుంచాను. పూర్తయిన ఈ భారీ వంతెనలకు రూ.586 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. మన రాష్ట్రం రాకముందు అప్పటి ప్రభుత్వాలు గోదావరిపై భారీ వంతెనలు మంజూరు చేశాయి. మంచిర్యాల దగ్గర రాయపట్నంలో రూ.61కోట్లతో, ఏటూరినాగారం దగ్గర రూ.341కోట్లతో, భద్రాచలం దగ్గర రూ.99కోట్లతో గత ప్రభుత్వాలు మంజూరు చేశాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత, గౌరవ కేసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత గత ప్రభుత్వాలు మంజూరు చేసిన ఈ వంతెనలకు సంబంధించిన 90 శాతం పనులను పూర్తి చేయడం జరిగింది.

10.20 ఉ. అయితే ఈ మేజర్ నదులపైననే కాకుండా అనేక వాగులు, వంకలు, వర్రెలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నందున వాటికి కూడా రోడ్ నెట్‌వర్క్‌ను డిస్ట్రబ్ చేస్తున్నందున ఈ 26 బ్రిడ్జీలకు అదనంగా 388 బ్రిడ్జీలను వాగులు, వంకలు, వర్రెల మీద కూడా నిర్మాణాలు చేపట్టడం జరుగుతున్నది. మొత్తం 414 బ్రిడ్జీలలో ఇప్పటికే 257 బ్రిడ్జీలు పూర్తయ్యాయి. 157 బ్రిడ్జీల నిర్మాణాలు మాత్రం వివిధ దశలలో ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. ఇప్పటికీ ఈ బ్రిడ్జీలపైన రూ.1700 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అట్లాగే గౌరవ సభ్యులు ధర్మారెడ్డి గారు చెక్‌డ్యాంల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ ఆలోచన ఇప్పటికే చేశారు. దాదాపు ఈ 414 బ్రిడ్జీలలో ఎక్కడెక్కడైతే వయబిలిటీ ఉంటుందో, ఎక్కడైతే అవకాశముంటుందో ఆ ప్రాంతాలను గుర్తించి 184 బ్రిడ్జీలకు ఇన్‌బిల్ట్ చెక్‌డ్యాంలు కూడా నిర్మాణాలు చేపట్టడం జరుగుతున్నది. 184 చోట్ల మొదలు పెట్టిన చెక్‌డ్యాంలలో 130 చెక్‌డ్యాంలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ విధంగా బ్రిడ్జీల మీద మునుపెన్నడూ జరగని విధంగా మంచి పరిణామాలు ఇప్పుడు జరుగుతున్నాయి. అట్లాగే ధర్మారెడ్డి గారు కర్నెపల్లి బ్రిడ్జీ గురించి కూడా అడిగారు. తప్పనిసరిగా వారు అడిగిన విషయాన్ని తొందరలోనే పరిశీలించడం జరుగుతుంది. అలాగే కనపర్తి వాగుపై కూడా బ్రిడ్జీ కావాలని అడిగారు. ఇది కూడా పరిశీలించడం జరుగుతుంది.

సభ్యులు ఎల్.రాములూ నాయక్‌గారు మాట్లాడుతూ వైరా బ్రిడ్జి పాతదైనందున కొత్త బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనికి సంబంధించిన టెండర్లు చివరి దశలో ఉన్నాయి. ఆర్‌డిఎఫ్ స్కీము కింద అది కూడా చేపట్టబోతున్నామని వారికి మనవి చేస్తున్నాను.

సభ్యులు దుర్గం చిన్నయ్య గారు వేములపల్లి మండలంలో బ్రిడ్జీ నిర్మాణం పూర్తయినప్పటికీ దాని అప్రోచ్ రోడ్డు కావాలని అడిగారు. తప్పనిసరిగా అది కూడా తొందరలోనే పూర్తి చేయడం జరుగుతుంది. సభ్యులు ఆత్రం సక్కుగారు మాట్లాడుతూ వారి నియోజకవర్గంలో రెండు బ్రిడ్జీలను పూర్తి చేయాలని అడిగారు. ఇది కూడా పరిశీలించబడుతుంది. సభ్యులు డా.సంజయ్‌గారు మాట్లాడుతూ డోర్నపల్లి బ్రిడ్జీ చాలా పెద్ద బ్రిడ్జి అయినప్పటికీ నిర్మాణం పూర్తయింది కానీ ఫారెస్ట్ ఇష్యూ మూలంగా అప్రోచ్ రోడ్లకు ఇబ్బంది ఉన్నది. దీనిని కూడా తొందరలోనే సార్టవుట్ చేస్తాము. అవసరమనుకుంటే వారిని కూడా పిలిచి ఫారెస్ట్ అధికారులు, సి.ఇ గారి దగ్గర ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి పనులు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము. సభ్యులు అబ్రహం గారు తుంగభద్ర నదిపై బ్రిడ్జీ నిర్మాణం పూర్తయినప్పటికీ అప్రోచ్ రోడ్ల ఇబ్బంది ఉన్నదని అన్నారు. ఇది కూడా తొందరలోనే పూర్తి చేయబడుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:– అధ్యక్షా, నా నియోజకవర్గంలోని అనేక బ్రిడ్జీల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. గౌరవ సభాపతి గారి అనుమతితో ప్రధానంగా మానేరు నదిపై నిర్మాణం చేస్తున్న మంథని-ముత్తారం మండలం ఖమ్మంపల్లి బ్రిడ్జీ నిర్మాణం అసంపూర్ణంగా ఉన్నది. అదే విధంగా భూపాలపల్లి జిల్లా మా ప్రాంతానికి సంబంధించి మానేరు నదిపై నిర్మాణం చేస్తున్న బ్రిడ్జీ కూడా అసంపూర్ణంగా ఉన్నది. వీటితోబాటు మారుమూల ప్రాంతానికి సంబంధించిన మాదేపూర్ మండలం పలిమెల్ల మండలాలకు సంబంధించి, పెద్దంపేట వాగుకు సంబంధించి అంబట్‌పల్లి-పెద్దంపేట పెద్దవాగుపై బ్రిడ్జీ నిర్మాణం పూర్తి చేయాలి. అదే విధంగా పలిమెల్ల మండలానికి సంబంధించి సర్వాయిపల్లి వాగుపై నిర్మాణం చేపడుతున్న బ్రిడ్జీ కూడా అసంపూర్ణంగా ఉన్నది. మంథని పట్టణానికి సంబంధించి టౌన్ ఎంట్రెన్స్‌లోనే బ్రిడ్జీ నిర్మాణ కార్యక్రమాలు మొదలు పెట్టడం జరిగింది. ఈ బ్రిడ్జీకి సంబంధించి రెండు, మూడు మార్లు మేము అధికారులతో రెవ్యూ చేస్తున్నప్పుడు వారు చెప్పిందేమంటే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించనందున పనులు పూర్తి చేయలేదని వారు స్పష్టంగా చెప్పారు. కాబట్టి ఈ బిల్లుల విషయంలో ప్రత్యేక చొరవ చూపించి మా మారుమూల ప్రాంతానికి న్యాయం చేయాలని మీద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారు వారి నియోజకవర్గానికి సంబంధించిన మానేరు నదిపై నిర్మాణం చేపడుతున్న రెండు బ్రిడ్జీలు, పెద్దంపేటలోని పెద్దవాగుపై బ్రిడ్జీ అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. తప్పనిసరిగా వాటిని పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాము. అలాగే మంథని టౌన్ దగ్గర ఉన్న బ్రిడ్జీకి సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు రావడం లేదని చెప్పారు. కొద్ది రోజుల క్రితం బిల్లుల చెల్లింపుల ఇబ్బంది ఉన్న మాట వాస్తవం కానీ ఇప్పుడు చాలావరకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాము. ఇప్పటివరకు రూ.2,200 కోట్లు చెల్లించాల్సి ఉంటే రూ.1700 కోట్లు చెల్లింపులు జరిగి కేవలం యాభై, అరవై కోట్ల రూపాయల చెల్లింపులు మాత్రమే పెండింగులో ఉన్నాయి. నేను చెక్‌చేసి ఒకవేళ సదరు కాంట్రాక్టరుకు సంబంధించిన బిల్లు పెండింగులో ఉంటే వారికి వెంటనే బిల్లులు చెల్లించి పని పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం . 222(2)

సర్వశ్రీ / శ్రీమతి గాదరి కిషోర్ కుమార్, బానోత్ హరిప్రియ, జాజుల సురేందర్, ఎమ్మెల్యేలు:– గౌరవనీయులైన వెనుకబడిన కులాల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి ప్రారంభమయిన ప్రభుత్వ నైవాసిక పాఠశాలల సంఖ్య ఎంత;

(ఆ) కేటగిరి వారీ వివరాలు ఏమిటి ;

(ఇ) ఈ పాఠశాలల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థుల సంఖ్య ఎంత;

(ఈ) ఏడాదికి ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

(ఉ) ఆ వివరాలేమిటి ?

షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రిగారు (శ్రీ కొప్పుల ఈశ్వర్):– (అ) గత ఐదు సంవత్సరాల నుండి 602 పాఠశాలలు ప్రారంభమయ్యాయి.

(ఆ) ఎస్‌సిడి శాఖ: బాలురు – 48 + బాలికలు – 56 = మొత్తం –	104
టి డబ్ల్యూ శాఖ: బాలురు – 17 + బాలికలు – 35 = మొత్తం –	52
ఎం డబ్ల్యూ శాఖ: బాలురు – 107 + బాలికలు – 97 = మొత్తం –	204
బిసి డబ్ల్యూ శాఖ : బాలురు – 120 + బాలికలు – 122 = మొత్తం–	242
పాఠశాల విద్యా శాఖ : ఏమి లేదు	
మొత్తం	602

(ఇ) మొత్తం 2,78,610 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందారు.

(ఈ) ఏడాదికి ఒక్కో విద్యార్థిపై ఖర్చు చేసిన నిధుల సగటు పరిమాణం రూ. 50,686లు.

(ఉ) ఏడాదికి ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(ఊ)	ఎస్‌సిడి శాఖ	: 55,132
	టి డబ్ల్యూ శాఖ	: 54,156
	ఎం డబ్ల్యూ శాఖ	: 46,912
	బిసి డబ్ల్యూ శాఖ	: 44,965
	పాఠశాల విద్యా శాఖ	: 52,265
	మొత్తం	2,53,430

10.30 ఉ. **శ్రీ గాదరి కిషోర్ కుమార్:–** అధ్యక్షా, ప్రధానంగా నూతనంగా ఏర్పాటు చేసినటువంటి భవనాల్లో మౌలిక వసతుల కొరత ఏర్పడుతున్నది. కొత్తగా వచ్చినటువంటి ఎన్ని పాఠశాలల నూతన భవనాలకు మంజూరు చేశారు? మిగిలిన వాటిని ఎప్పుడు మంజూరు చేసే అవకాశం ఉంది? అలాగే రాష్ట్రంలో ఏర్పాటవుతున్న అన్ని నూతన ఆశ్రమ పాఠశాలల భవనాలన్నింటినీ ఒకటే నమూనాతో నిర్మించే చర్యలు ఏమైనా ప్రభుత్వం తీసుకుంటుందా అని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులు అడుగుతున్నాను.

గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున ఈ సొసైటీలల్లో ఇప్పటికే రిక్రూట్‌మెంట్ జరిగినప్పటికీ, ఇంకా ఖాళీలు చాలా కనబడుతున్నాయి. వాటిని రెగ్యులర్ ఎంప్లాయిస్‌తో గానీ, కాంట్రాక్ట్ రూపంలో గానీ, అవుట్ సోర్సింగ్ రూపంలో గానీ నింపుకునే అవకాశం ఉంటే గనుక విద్యార్థులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి, రిక్రూట్‌మెంట్ అంశాన్ని కూడా పరిశీలించాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

విద్యార్థులకు వెచ్చించే ఖర్చు కూడా ఒక దగ్గర రూ.55వేలని, ఒక దగ్గర రూ.46వేలని చెప్పడం జరిగింది. ఆ వేరియేషన్ దేనికి వస్తుందని అడుగుతున్నాను. అన్ని రకాల సొసైటీల్లో ఒకటే తరగతి చదువుతున్నప్పుడు, ఒకే రకమైన విధానం అమలు అవుతున్నప్పుడు ఒక సొసైటీలో ఎక్కువ ఖర్చు, ఒక సొసైటీలో తక్కువ ఖర్చు వెచ్చిస్తున్న పరిస్థితి కనబడుతోంది. కాబట్టి, ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా వెచ్చిస్తున్న కారణాలేమిటో తెలపాలని కోరుతున్నాను. ఎందుకంటే, విద్యార్థులకు అందిస్తున్నటువంటి స్కూల్ యూనిఫామ్ గానీ, కూరగాయల్లో గానీ, ఇతరత్రా వాటిల్లో గానీ కొంతమంది ఏకఛత్రాదిపత్యంగా వ్యవహరిస్తున్నట్లు మాకు ఫిర్యాదులు వస్తున్నాయి. అటువంటివి ఏమైనా ప్రభుత్వం దృష్టికి వస్తే వాటిపై ప్రభుత్వం దృష్టిసారించిందా అనేది తెలపాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొన్ని విషయాల్లో రాష్ట్రవ్యాప్తంగా సెంట్రలైజ్డ్‌గా టెండర్స్ పిలిచి జిల్లాలకి పంపించారు. కానీ, అందులో కొందరు జవాబుదారీతనంగా ఉండడం లేదు. అలా కాకుండా లోకల్‌గా ఉండేవారికి ఇస్తే ఏదైనా ఇబ్బంది వస్తే వారు వెంటనే స్పందించి రెక్టిఫై చేసే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో స్టేట్ నుండి వచ్చిన వారు చేయాలంటే సాధ్యపడదు. ఉదాహరణకు నల్గొండ జిల్లాలోని మైనారిటీ పాఠశాలల్లో రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నప్పటికీ, కాంట్రాక్ట్ ఉద్యోగికి అక్కడ ప్రిన్సిపల్‌గా ఇంఛార్జ్ ఇవ్వడం జరిగింది. అలా కాంట్రాక్ట్ ఉద్యోగికి ఇంఛార్జ్ ఇవ్వడం

వల్ల భవిష్యత్తులో ఏదైనా ఆడిటింగ్ జరిగితే అటువంటి వారు బాధ్యత ఎలా తీసుకుంటారని అడుగుతున్నాను. ఇటువంటి అంశాలు ప్రభుత్వం గమనించాలని మీద్వారా కోరుతున్నాను.

అలాగే జిల్లాల్లో జరిగే ఏ శిక్షణా తరగతులనైనా కలెక్టర్‌గారు నిర్వహించి నిజంగా ఎవరు అర్హత కలిగిఉన్నారో వారికే శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అలాకాకుండా సెంట్రలైజ్డ్ చేసి పై అధికారులు పంపించిన లిస్ట్ ప్రకారమే శిక్షణ ఇప్పించాలి.

శ్రీమతి బానోత్ హరిప్రియ:- అధ్యక్షా, గత ఐదు సంవత్సరాల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు కలలు కన్న ఎన్నో సాంఘిక సంక్షేమ, మైనారిటీ, బిసి గురుకులాలను ప్రారంభించుకోవడం జరిగింది. One of the best university అయినటువంటి Harward University కేస్ స్టడీ చేయడానికి మన రాష్ట్రంలోని గురుకులాన్ని ఎన్నుకున్నారంటే, మన గురుకులాలకు ఉన్న ఘనతను చాటిచెబుతున్నాయి. మన గురుకులాల్లో చదివే విద్యార్థులు ఢిల్లీ ఐఐటి, మెడిసిన్‌లో అద్భుతమైన ర్యాంకులు సాధిస్తున్నారు. బేబీ శ్రేష్ట అనే విద్యార్థిని భారతదేశంలో మొదటి ర్యాంకు సాధించి Indian Maritine Universityలో ఎన్నికైనందుకు గౌరవ సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు ఆ విద్యార్థినిని సత్కరించడం జరిగింది. అది మన గురుకులాలకే గర్వకారణమని తెలియజేస్తున్నాను.

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 326 ఎస్టీ గురుకులాలు ఉన్నాయి. ఇందులో 156 గురుకులాలు ఏజెన్సీ ప్రాంతంలో, మరో 176 గురుకులాలు మైదాన ప్రాంతాల్లో ఉన్నాయి. మూడవ తరగతి నుండి 10వ తరగతి వరకు దాదాపు 87,933మంది విద్యార్థులు ఇందులో విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో మారుమూల గ్రామాల తల్లితండ్రులు కూడా వారి పిల్లల్ని ఇంగ్లీష్ మాధ్యమంలో చదివించాలని కలలు కంటున్నారు. కానీ, మన గురుకులాలన్నీ తెలుగు మాధ్యమంలోనే నిర్వహిస్తున్నారు. కాబట్టి, ఈ గురుకులాలన్నింటిలో ఇంగ్లీష్ మాధ్యమంలో నిర్వహించే అవకాశం ఏమైనా ఉందా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

236 గిరిజన వసతి గృహాలున్నాయి. విద్యార్థులు ఇందులో సాయంత్రం మాత్రమే వసతి పొందుతూ, తెల్లవారి వివిధ పాఠశాలల్లో చదువుకోడానికి వెళ్తుంటారు. కాబట్టి, ఈ వసతి గృహాలను రెసిడెన్షియల్ గృహాలుగా మార్చే అవకాశం ఏమైనా ఉందా అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే నా నియోజకవర్గంలో కూడా భవన సముదాయాలు, వాటిలో మౌలిక వసతులు లేక చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఒక్కోచోట పాఠశాలకు అనుమతులు వచ్చినప్పటికీ, ఆ ప్రాంతాల్లో భవనాలు లేవని వాటిని ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. కాబట్టి, దయచేసి ఎక్కడైతే పాఠశాలల అనుమతి వస్తుందో అదే ప్రాంతాల్లో భవనాలు ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లోని పిల్లలు అదే ప్రాంతాల్లో విద్యనభ్యసించడానికి అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జాజుల సురేందర్:- అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ/ఎస్టీ, మైనారిటీ, బిసి గురుకులాలు ప్రారంభించినప్పటికీ, చాలా చోట్ల వాటిని అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. ఈ అద్దె భవనాల యజమానులు అద్దెలు తీసుకుంటున్నారు గానీ, ఆ భవనాలకు తగిన సౌకర్యాలు కల్పించడం లేదు. కాబట్టి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలు ఏవైతే అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారో వాటిపై గౌరవ మంత్రివర్యులు ఒకసారి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి వాటిని ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఉదాహరణకు కామారెడ్డి జిల్లాలో చాలా ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాలు ఖాళీగా ఉన్నాయి. వాటిలోకి మారుస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. మా ప్రాంతంలోని గాంధారీ మరియు లింగంపేట్ గ్రామాల్లో ఎస్టీ బాలికలు చాలామంది ఉన్నారు. కానీ, ఆ ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలలు లేవు. దాంతో వారందరు కూడా బాన్సువాడకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుంది. దయచేసి గాంధారి గానీ, లింగంపేట్ ప్రాంతాల్లో ఏదైనా ఒకచోట ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మైనారిటీ బాలికలకు కూడా ఎల్లారెడ్డిలో ఒక హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN, NAMPALLY CONSTITUENCY):

بہت بہت شکریہ اسپیکر صاحب! آج کا یہ جو اہم سوال ہے، یہ اقامتی اسکولس کے بارے میں ہے۔ پچھلے پانچ سالوں میں حکومت تلنگانہ نے جملہ 602 اقامتی اسکولس قائم کئے ہیں جن میں ایس سیز، ایس ٹیز، بی سیز اور اقلیتوں کے اقامتی اسکولس شامل ہیں۔ اقلیتوں کے جملہ 204 اقامتی اسکولس ہیں جن میں 46,912 طلبہ تعلیم حاصل کر رہے ہیں۔ یہ بہت اچھی بات ہے۔ مگر جو اہم مسئلہ درپیش ہے وہ یہ ہے جیسا کہ میرا حلقہ اسمبلی نامپلی ہے، جبکہ نامپلی سے متعلق اسکولس فاصلہ کی بنیاد پر دوسرے حلقوں میں کھولے جا رہے ہیں۔ ان اسکولس کا معیار اچھا ہے، لیکن ان میں نہ صرف مزید بہتری لانے کی ضرورت ہے بلکہ ان کی تعداد میں اضافہ کی بھی ضرورت ہے۔ آنے والے تعلیمی سال کے داخلے ابھی تک نہیں ہوئے ہیں۔ طلبہ سے داخلہ فارمس وصول کئے جانے چاہئیں۔ طلبہ کو کھیلنے کے لئے وہاں کوئی پلے گراؤنڈ نہیں ہے۔ آج آؤٹ ڈور اسپورٹس ضروری ہو گئے ہیں جن کے لئے طلبہ کو قریبی پلے گراؤنڈس میں لے جانا پڑتا ہے۔ اس پر بھی توجہ دئے جانے کی ضرورت ہے۔ جس وقت اقامتی اسکولس کا آغاز کیا گیا تھا تو کچھ عملہ کو جیسے ٹیچرس، وارڈنس وغیرہ کو آؤٹ سورسنگ کی بنیاد پر لیا گیا تھا، اور ان کو ایک امید تھی کہ ان کو مستقل کیا جائے گا۔ لیکن جیسے ہی باقاعدہ اسٹاف کا آنا شروع ہوا، آؤٹ سورسنگ اسٹاف کو آہستہ آہستہ دور کر دیا گیا۔ اقلیتی اقامتی اسکولس کے جو بھی ذمہ دار ہیں، وہ ان کو اچھے طریقہ سے چلا رہے ہیں۔ کچھ مشورہ یا شکایت ہو تو اس پر عمل بھی کرتے ہیں۔ طلبہ کی تعداد کے حساب سے ان اسکولس میں اضافہ کی ضرورت ہے۔ آج معاشی سست روی کی وجہ سے لوگ اپنے بچوں کو خانگی اسکولس میں تعلیم نہیں دلوا سک رہے ہیں۔ ان حالات میں میں آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ آنے والے دنوں میں آپ ان اسکولس میں اضافہ کیجئے۔ ہر حلقہ اسمبلی میں دو اسکولس لڑکوں کے لئے اور دو اسکولس لڑکیوں کی لئے قائم کیجئے۔ بہت بہت شکریہ۔

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్:- అధ్యక్షా, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎస్టీ మరియు బిసి గురుకుల పాఠశాలల ఏర్పాటుకు అనుమతివ్వడం జరిగింది. ఆ రెండింటినీ మా గ్రామమైన చెమన్‌పల్లిలో ఏర్పాటు చేయడం జరిగింది. సిరికొండ మండలంలో పెద్ద అద్దె భవనాల్లోనైనా ఏర్పాటు చేద్దామంటే, అక్కడ కూడా పెద్ద భవనాలు లేవు. ప్రస్తుతం ఎస్టీ బాలుర గురుకుల పాఠశాలని ఆర్మూర్‌కి తరలించడం జరిగింది. అలాగే బిసి బాలికల గురుకుల పాఠశాల మాత్రం చెమన్‌పల్లిలో నడుస్తుంది.

10.40 ఉ. అక్కడ హైస్కూల్ ఆవరణలో మాకు కేటాయించబడిన ఎమ్మెల్యే నిధులతో రూ.28 లక్షలు ఖర్చుపెట్టి పనులు చేయించడం జరిగింది. కాని ప్రతి ఏటా పిల్లల సంఖ్య పెరుగుతున్నందు వల్ల అక్కడ వసతి సరిపోవడం లేదు. చాలా ఇబ్బంది అవుతున్నది. కాబట్టి ఎస్సీ, ఎస్టీ బాలురు మరియు బిసి బాలికల కొరకు పాఠశాల నిర్మాణం గురించి ల్యాండ్ కూడా కేటాయించడం జరిగింది. అక్కడ భవన నిర్మాణం జరగవలసి ఉంది. అదే విధంగా మరొక బిసి బాలికల హాస్టల్ నిర్మాణం కొరకు అవసరమైన స్థలాన్ని నేను ఏర్పాటు చేయిస్తాను. కాబట్టి, ఈ రెండు చోట్ల కొత్త భవనాల కొరకు అనుమతులు మంజూరు చేయిస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను.

శ్రీ బాల్క సుమన్:- అధ్యక్షా, ఇది చాలా మంచి అంశం. నేను కూడా రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకున్నవాడినే. నేడు తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల విషయంలో చాలా అద్భుతమైన ఫలితాలు నేడు మనం కళ్లారా చూస్తున్నాము. ముఖ్యమంత్రిగారి దయ మరియు వారి ఆశీర్వాదం వల్లనే ఇది సాధ్యపడిందని మనవి చేస్తున్నాను. బడుగు, బలహీన వర్గాలు మరియు దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల మీద వారికి ఉన్న ప్రేమను తెలియజేస్తున్నది. అట్టడుగు వర్గాల వారి పిల్లలకు ప్రైవేటు కాన్వెంటు స్కూళ్లలో ఏ విధమైన విద్యను బోధిస్తారో, వారు కూడా అదే స్థాయి ఉన్నత విద్యను పొందుతున్నారు. అదే విధంగా ప్రైవేటు హాస్టల్‌లో ఎంత నాణ్యతతో కూడిన భోజనం పెడతారో, నేడు అదే రకమైన మంచి పౌష్టికాహారాన్ని మన రాష్ట్రంలోని పేద పిల్లలు తింటున్నారు. వాళ్లకు అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కూడా మన రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతున్నది. ఆరు సంవత్సరాలుగా మనం ఈ రకమైన మంచి ఫలితాలను చూడగలుగుతున్నామంటే అది మన ముఖ్యమంత్రిగారి ఆలోచన మాత్రమే అని తెలియజేసుకుంటున్నాను. ఇదొక అద్భుతమైన ప్రయత్నం.

తమరి ద్వారా నేను గౌరవ మంత్రిగారిని అడిగేది ఏమిటంటే జిల్లాలలో కొన్ని ఫిర్యాదులు ఉన్నాయి. జవాబుదారీతనం పెరగాలి, పారదర్శకత కూడా పెరగాలి. నాన్-టీచింగ్ రిక్రూట్‌మెంటు గాని, అదే విధంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకం గాని ఏ ప్రాతిపదికన జరుగుతున్నది, అసలు ఏం జరుగుతున్నది అనేది చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా నిత్యావసర వస్తువులు, దుస్తులు, బూట్లు, పుస్తకాల కొనుగోలు వంటి వాటికి సంబంధించి టెండర్లు పిలుస్తున్నారా లేదా నామినేషన్ విధానంలో కొంటున్నారా లేక పై అధికారుల నుండి వచ్చే ఆదేశాల ప్రకారం చేస్తున్నారా లేక జిల్లాస్థాయి, నియోజక వర్గ స్థాయిలో వెలువడే ఆదేశాల ప్రకారం చేస్తున్నారా అనేది తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా గురుకుల విద్యాలయాలకు సంబంధించి స్థానిక శాసన సభ్యుడిని కూడా ఇన్‌వాల్వ్ చేయాలని కోరుతున్నాను. గతంలో కూడా చాలామంది శాసన సభ్యులు తమరిని ఈ విషయంలో కోరడం జరిగింది. ఈ రోజు చెన్నూరు నియోజక వర్గానికి నేను వెళితే చాలామంది పిల్లలు నన్ను గుర్తుపట్టరు. ఎందుకంటే ఎక్కడెక్కడి నుండో పిల్లలు అక్కడికి వచ్చి చదువుకుంటారు. సంతోషకరమైన విషయమే అయినప్పటికీ, ఆయా నియోజకవర్గ గురుకుల పాఠశాలల్లో జరిగే కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యేలను కూడా భాగస్వాములను చెయ్యాలని కోరుతున్నాను. పిల్లలకు ఉండే ఇబ్బందుల విషయంలోగాని, స్థానిక సమస్యల పరిష్కారం విషయంలోగాని మా వంతు సహాయసహకారాలు అందించడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపల గురుకుల పాఠశాలలు ఎక్కడెక్కడైతే ఉన్నాయో, అక్కడ స్థానిక శాసన సభ్యులతో ఒక సమీక్షా సమావేశాన్ని సంబంధిత అధికారులతో మంత్రిగారు నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలామంది చాలా విషయాలు ప్రస్తావించారు. ఈ సందర్భంగా కొన్ని విషయాలను సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. వాస్తవంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఇప్పుడున్నటువంటి గురుకుల పాఠశాలలు, నైవాసిక పాఠశాలలు ఏవైతే ఉన్నాయో, అవి చాలా దయనీయమైనటువంటి పరిస్థితుల్లో కొనసాగిన విషయం మనకు తెలుసు. అలాగే ఆరు సంవత్సరాల క్రితం విద్యా వ్యవస్థ ఎంత దయనీయమైన స్థితిలో ఉండేదో మనకు తెలుసు. అందుకనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, విద్యా వ్యవస్థపైన ఒక ప్రత్యేకమైన దృష్టిని సారించి, విద్యావ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దడం కొరకు ముఖ్యమంత్రిగారు ప్రణాళికలను రూపొందించారు. పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలన్నదే వారి సంకల్పం. ఎస్సీలు, ఎస్టీలు, బిసిలు, మైనారిటీలు కావచ్చు, పేద వర్గాల వారందరికీ ఒక మంచి విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించారు. వీటి యొక్క నిర్వహణను చూసినట్లయితే ఎవరైనా సరే ఆశ్చర్యపడే పరిస్థితులు మనకు తెలంగాణ రాష్ట్రంలో కనబడుతున్నాయి. ఎందుకంటే ఒకప్పుడు లక్షలు వెచ్చించి, ఉన్నత వర్గానికి చెందిన ధనిక విద్యార్థులు మాత్రమే పొందగలిగిన మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ నేడు మన ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో పిల్లలు పొందగలుగుతున్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మన గురుకుల పాఠశాలలను తీర్చి దిద్దడం జరిగింది. వాటిని సవాలు చేస్తూ, వాటికంటే మరింత గొప్పగా మన గురుకుల పాఠశాలలు నడుస్తున్నాయి. ఇది తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ తెలిసిన విషయమే. ఇందులో ఎటువంటి సందేహం అవసరం లేదు. ఈ రోజు దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూస్తున్నది. మన గురుకుల పాఠశాలలను ఆదర్శంగా తీసుకుని, ఇదే పద్ధతిలో వారు కూడా వారివారి రాష్ట్రాలలో అమలు చేయాలని కేంద్రప్రభుత్వం కూడా ఆలోచిస్తున్నది.

ఈ సందర్భంగా కొన్ని వాస్తవాలు తమరి ద్వారా సభ్యుల దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. గతంలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా మొత్తం 298 రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్వహింపబడినాయి. కాని ఈ రోజు మన ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా 104 గురుకుల పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. పాతవి 134 ఉన్నాయి. అదే విధంగా గిరిజన సంక్షేమ శాఖకి సంబంధించి 52 కొత్తవి, పాతవి 94 ఉన్నాయి. మైనారిటి సంక్షేమ పాఠశాలలు ఏకంగా ఒకేసారి 204 పాఠశాలలను ప్రారంభించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది మరియు మన గౌరవ ముఖ్యమంత్రిగారిదని తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా వెనుకబడిన తరగతులకు సంబంధించి 242 కొత్తవి, 19 పాఠశాలలు పాతవి నడుస్తున్నాయి. అదే విధంగా

పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఇప్పటికి 35 పాఠశాలలు కొనసాగుతున్నాయి. మొత్తంగా 602 రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ జరుగుతున్నది.

అదే విధంగా శాఖలవారీగా విద్యార్థుల సంఖ్యను చూసినట్లయితే, సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలు 268 నిర్వహింపబడుతుండగా, అందులో ఒక లక్షా తొమ్మిది వందల ఎనభై ఐదు మంది విద్యార్థులు అడ్మిషన్ పొంది, మంచి విద్యను అభ్యసిస్తున్నారు. గిరిజన సంక్షేమశాఖ పాఠశాలలు 168 ఉండగా, వాటిల్లో 62,886 మంది పిల్లలు అడ్మిషన్ పొందారు. మైనారిటి సంక్షేమశాఖ పాఠశాలలు 204 ఉండగా, వాటిలో 86,490 మంది పిల్లలు విద్యను పొందుతున్నారు. అదే విధంగా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు 281 నిర్వహింపబడుతుండగా, అందులో 87,320 మంది పిల్లలు విద్యను పొందుతున్నారు. అంతేకాకుండా 35 పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో 23 వేలమంది విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారు. మొత్తంగా చూసినట్లయితే 967 గురుకుల పాఠశాలల్లో, 4,06,283 మంది విద్యార్థులు మంచి విద్యను పొందుతున్నారు. శాఖలవారీగా చూసినప్పుడు, చాలామంది సభ్యులు కూడా ప్రశ్నించడం జరిగింది. ఈ నియామకాలు ఎలా జరుగుతున్నాయి, సిబ్బంది సరిపోను ఉన్నదా, లేదా అనే విషయాలలో చాలామంది అనుమానాలు కూడా వ్యక్తం చేయడం జరిగింది. ఇందులో ఎవరికీ, ఎటువంటి అనుమానం అవసరం లేదు. ఎందుకంటే ఇది ఒక గొప్ప సంకల్పంతో తీసుకున్న నిర్ణయం కాబట్టి ఇందులో ఎటువంటి లోపం ఉండకూడదనే ఉద్దేశంతోనే అన్ని జాగ్రత్తలు తీసుకుని, ఈ గురుకుల పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. అవి చాలా గొప్పగా నడవడానికి కారణం కూడా అదేనని మనవి చేసుకుంటున్నాను.

సిబ్బందిని నియమించుకునే విషయంలో కూడా వారికే అనుమతిచ్చి, ఆ క్రమంలో మొత్తం 10,711 మంది టీచింగ్ మరియు నాన్-టీచింగ్‌కు సంబంధించిన ఉద్యోగులు పనిచేస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో కూడా 3,358 మంది పనిచేస్తున్నారు. మైనారిటి సంక్షేమ శాఖ పాఠశాలలకు సంబంధించి 5340 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పనిచేస్తున్న విషయం మిత్రులు గమనించాలని కోరుతున్నాను. అదే విధంగా బిసి సంక్షేమశాఖకు చెందిన రెసిడెన్షియల్ పాఠశాలల్లో కూడా 5340 మంది టీచింగ్ మరియు నాన్‌టీచింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు.

10.50 ఉ. విద్యాశాఖకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల్లో 1261 మంది వారి వారి విధులను నిర్వహిస్తున్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణలో ఎటువంటి లోపం ఉండకూడదనే ఉద్దేశంతో సిబ్బంది నియామకాలు జరపడంతోబాటు, విద్యార్థులకు ఏ రకమైన లోటుపాట్లు లేకుండా వారిని తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో ఐదు సంవత్సరాల నుండి అన్ని సంక్షేమ పాఠశాలలను ఒకే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ విషయంలో కొందరు సభ్యులు వారి అనుమానాలు వ్యక్తపరచడం జరిగింది. పాఠశాలల నిర్వహణ విధానంలో ఎటువంటి సందేహాలు లేవు. సిబ్బంది యొక్క జీతభత్యాల వ్యత్యాసం, సిబ్బందికి సొంత భవనాలు ఉండడం, సిబ్బంది చెల్లించే అద్దెల విషయాల్లో కొంత తేడా వచ్చింది తప్ప ఒక్కొక్క దగ్గర ఒక్కొక్క తీరు లేదు. రాష్ట్రంలో ఉన్న సొసైటీలన్నింటిలో ఒకే విధమైన విధానాన్ని అమలు చేయడం జరిగింది.

అదే విధంగా, గత ఐదు సంవత్సరాల్లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు రూ.3358కోట్లు, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలకు రూ.340కోట్లు, మైనారిటీ గురుకుల పాఠశాలలకు రూ.1260కోట్లు, బి.సి. గురుకుల పాఠశాలలకు రూ.912కోట్లు మొత్తంగా రూ.5719కోట్లు ఒక్కొక్క సొసైటీకి ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది. అందులో ఎటువంటి సందేహం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో తీసుకున్న సంచలనాత్మక నిర్ణయాల ద్వారా దేశంలోనే ఎక్కడా లేనటువంటి విధంగా కొన్ని ప్రత్యేకతలను మన రాష్ట్రంలో చూడడానికి అవకాశం కలిగింది. సోషల్ వెల్ఫేర్ విధానంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసినప్పటికీ, ఏ రాష్ట్ర ప్రభుత్వం

అమలు చేయనటువంటి సైనిక్ పాఠశాలలను మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే అమలు చేయడం జరుగుతుంది. సమైఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైనిక్ పాఠశాల అంటే కేవలం కోరుకొండ సైనిక్ పాఠశాల మాత్రమే ఉండేది. కానీ, మన రాష్ట్రంలో సైనిక్ పాఠశాలల నిర్వహణ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద విద్యార్థులు చక్కని విద్యను అందుకునే అవకాశం మన రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరిగింది.

రుక్మాపూర్‌లో నిర్వహిస్తున్న పాఠశాలను నేను ప్రత్యక్షంగా సందర్శించడం జరిగింది. అక్కడ చదువుకుంటున్న విద్యార్థుల ఆత్మస్థైర్యాన్ని చూసినప్పుడు అసలు ఈ పిల్లలు మన రాష్ట్రంలోని గ్రామాల నుండి వచ్చిన పిల్లలేనా అని నాకు ఆశ్చర్యం కలిగించింది. అక్కడి విద్యార్థులకు వారి మీద వారికి నమ్మకం ఏర్పడే విధంగా చదువుతోబాటు నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు సంబంధించిన పూర్తి శిక్షణను ఇవ్వడం జరుగుతోంది.

యాదాద్రి జిల్లా ఘట్‌కేసర్‌లో విద్యార్థినులకు సంబంధించిన డిగ్రీ కళాశాలను నేను నాలుగైదు గంటల సమయం కేటాయించి సందర్శించడం జరిగింది. ఇక్కడ కొట్టొచ్చేవిధంగా కనపడే విషయం ఏమంటే, గ్రామాల్లోని ఎస్.ఎస్.సి. పాఠశాల విద్యను పూర్తి చేసిన విద్యార్థినులు, కష్టపడి ఇంటర్మీడియట్ చదువు పూర్తి చేసుకున్న తరువాత పై చదువులు చదువుకునే అవకాశం గతంలో వారికి లేకపోయింది. తప్పని పరిస్థితుల్లో వారు చదువు మానేసి ఇళ్లకు వెళ్లిపోయి వారి తల్లిదండ్రులు చెప్పిన విధంగా పెళ్లి చేసుకుని వారి జీవితాలను అక్కడికే ముగిసిపోయే విధంగా ఉండే పరిస్థితులు ఉండేవి. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గతంలో డిగ్రీ స్థాయిలో ఒక్క కళాశాల కూడా లేని పరిస్థితి నుండి 30 మహిళా కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుంది. ఈ కళాశాలల ద్వారా మహిళల భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు కల్పించడం జరిగింది.

గిరిజన సంక్షేమ విద్యార్థులకు సంబంధించి 15 కళాశాలలను మహిళలకు, 7 కళాశాలలను పురుషులకు, బీసీలకు సంబంధించి ఒక మహిళా కళాశాలను, మొత్తంగా 22 డిగ్రీ కళాశాలలను ప్రారంభించడం జరిగింది. మైనారిటి వెల్ఫేర్‌కి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధతో 2016 సంవత్సరంలో TMREIS ద్వారా 204 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏకమొత్తంలో ఒకేసారి ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించి, విద్యార్థుల వార్షిక క్యాలెండర్ అమలు చేయడంతోబాటు కంప్యూటర్ విద్య, రోబోటిక్ ల్యాబ్‌లు మరియు డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తూ, ఆయా రంగాల్లో విద్యార్థులకు చక్కటి అవకాశాన్ని కల్పించడం జరుగుతోంది.

ప్రతి సంవత్సరం ఇంటర్ సొసైటి లీడ్ గేమ్ షో నిర్వహించడం, సమ్మర్ సామురాయ్ కార్యక్రమంలో అనేక రకాల ప్రోత్సాహకాలను వారికి అందించడం జరుగుతోంది. హార్స్ రైడింగ్ మరియు ఫిల్మ్ డైరెక్షన్, పెయింటింగ్, ఫైన్ ఆర్ట్స్ విద్యల్లో విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ కనపరిచే విధంగా మన రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్వహించడం జరుగుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఒక ఉన్నత కుటుంబంలోని విద్యార్థికి కూడా ఇంత మంచి మెనూ అమలు చేస్తారని నేను అనుకోవడంలేదు. అంత గొప్పగా ఆహారానికి సంబంధించిన మెనూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలు చేయడం జరుగుతోంది. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రతి నెల మాంసాహారం, గుడ్లు, బట్టలు, బూట్లు ఈ విధంగా సకల సౌకర్యాలను కల్పిస్తూ, రాష్ట్రంలోని లక్షలాది పిల్లలను తీర్చిదిద్దే కార్యక్రమాన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతోంది.

డైట్ ఛార్జీల విషయాన్ని కూడా వివరంగా ప్రస్తావిద్దామంటే, తమరు కాల పరిమితిని కేటాయించడం వలన వివరించలేకపోతున్నాను. డైట్ మరియు కాస్మొటిక్స్ ఛార్జీలను విద్యార్థులకు ఎంత గొప్పగా చెల్లించడం జరుగుతుందనే వివరాలకు వెళ్లలేకపోతున్నాను. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎంతగా జాగ్రత్త తీసుకోవడం జరుగుతుందో తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రతి పాఠశాలలో హెల్త్ కేర్ సెంటర్లు

ఉన్నప్పటికీ, హైదరాబాదు నగరంలో ఒక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థికీ హెల్త్ ప్రొఫైల్ మెయింటెయిన్ చేయడం జరుగుతోంది. ఆహారం అందించడంలోగాని, కాస్మోటిక్స్ అందించడంలోగాని ఎక్కడా ఎటువంటి లోపం జరగడంలేదనేది నేను రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించినప్పుడు గమనించడం జరిగింది. విద్యార్థులు ఎంతో సంతోషంగా, ధైర్యంగా ఉన్నారంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం, గౌరవ కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కావడం, గతంలో విద్య పట్ల జరిగిన నిర్లక్ష్యాన్ని గుర్తించిన వ్యక్తిగా విద్య విషయంలో చర్యలు తీసుకోవడం ద్వారా ఇంత మంచి మార్పు జరిగిందని చెప్పడానికి ఏమాత్రం సందేహించడం లేదు.

11.00 ఉ. చివరగా రెండు మూడు విషయాలు తప్పకుండా చెప్పాల్సిన అవసరం ఉన్నది. గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు అసాధారణమైన ప్రతిభను కనపరుస్తున్న అనేక సంఘటనలు మనకు కనపడుతున్నాయి. వారి ఉత్తీర్ణత శాతం చాలా బ్రహ్మాండంగా ఉన్నది. ప్రతి సంవత్సరం ఎస్ఎస్‌సిలో, ఇంటర్మీడియట్‌లో, డిగ్రీలో మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించుకోవడం జరుగుతున్నది. ఆ విధంగానే కృషి, ప్రయత్నం జరుగుతున్నది. బి.సి. విద్యార్థులకు సంబంధించి డిగ్రీ స్థాయిలో ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో 93శాతంగా అంటే అవుట్ స్టాండింగ్ గ్రేడ్‌తో ముందుకుపోతున్నారు. గత 5 సంవత్సరాలుగా 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు బిసి విద్యార్థులు మొదటిస్థానంలో ఉంటున్నారు. క్రీడా రంగంలో మరియు ఇతర విషయాలలో చాలా గొప్పగా వారు ముందుకు పోవడం జరుగుతున్నది. ఇటీవల బిసిసిఐ అండర్ 19లో దాదాపు ముగ్గురు బిసి బాలికలు సెలెక్ట్ కావడం జరిగింది. ఇంత గొప్పగా ముందుకు వెళ్లినప్పటికి గౌరవ సభ్యులు కొన్ని ప్రశ్నలు అడగడం జరిగింది. ప్రధానంగా ఒక ప్రశ్నను అందరూ అడిగారు. పర్మినెంట్ బిల్డింగ్స్ గురించి అడగడం జరిగింది. వీటి గురించి ఒక క్లారిటీ మనకు ఉండాల్సిన అవసరం ఉన్నది. రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించుకోవడమే ఒక గొప్ప విషయం. విద్యార్థులు పర్మినెంట్ బిల్డింగులలో చదువుతున్నారా, తాత్కాలిక బిల్డింగులలో చదువుతున్నారా అనేది సమస్య కాదు, బిల్డింగు రెంట్ ప్రభుత్వమే చెల్లిస్తున్నది. హైదరాబాదు నగరంలో అందుబాటులో ఉన్న ఏ రెసిడెన్షియల్ పాఠశాల బిల్డింగుకు వెళ్లి చూడండి, బిల్డింగులు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయి. నేనే ఆశ్చర్యపోయాను. సభ్యులు గోవర్థన్‌రెడ్డిగారు మరియు ఇతర సభ్యులు చెప్పినట్లు జిల్లా స్థాయిలో బ్రహ్మాండంగా బిల్డింగులు ఉన్నాయి. మండల స్థాయి బిల్డింగుల విషయంలో కొద్దిగా ఇబ్బంది ఉన్నది. వాటిని తాత్కాలికంగా పక్కకు తరలించడం జరుగుతున్నది. ఆ బిల్డింగులు పర్మినెంట్ కాదనే విషయాన్ని సభ్యులందరూ అర్థం చేసుకోవాలి. నిర్వహణ ఒక గాడిలో పడింది. బ్రహ్మాండంగా పిల్లలకు చదువు వస్తున్నది. ఎన్నో రంగాలలో ముందంజలో ఉన్నారు. వీలైనంత త్వరలో పర్మినెంట్ భవనాలు కూడా ఏర్పాటు చేస్తాము. పరిస్థితిని కూడా చూసుకోవాలి, ఆర్థిక మాంద్యం ఉన్న విషయం మీకందరికి తెలును. ఈ సంవత్సరం కూడా వాటిని టేకప్ చేసే పరిస్థితి లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టి వీటిపైన ప్రత్యేకంగా ఉన్నది. తప్పకుండా ఈ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కారం చేసుకుంటామని గౌరవ సభ్యులకు మరొక్కసారి తెలియజేస్తూ, అవకాశం ఇచ్చిన అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– గౌరవ సభ్యులకు నేను ముందుగానే రిక్వెస్ట్ చేశాను. సమాధానం క్లుప్తంగా ఉంటే అన్ని ప్రశ్నలకు సమాధానం దొరుకుతుంది. ఇప్పటివరకు రెండు ప్రశ్నలు మాత్రమే పూర్తి చేసుకున్నాము. దయచేసి గౌరవ సభ్యులు సూటిగా ప్రశ్నలు వేయండి, మంత్రులు సూటిగా సమాధానాలు చెప్పండి.

LAQ.197 (3)

Sri Akbaruddin Owaisi, Sri Mumtaz Ahmed Khan, Sri Mohd Moazam Khan, Sri Jaffar Hussain, Sri Syed Ahmed Pasha Quadri, Sri Ahmed Bin Abdullah Balala, Sri Kausar Mohiuddin, MLAs.

Will the Minister for Municipal Administration & Urban Development be pleased to state:

(a) Whether it is a fact that the Government has assured that the Old City MGBS - Falaknuma Corridor be taken up soon:

(b) If so, the details thereof:

(c) The present status of Phase-I, Corridor-II JBS to Falaknuma, Stage-6 in the Old City: and

(d) The number of Temples, Mutts, Mosques, Dargahs, Chillas, Churches and Heritage Buildings in the proposed route of Metro Rail and action taken by the Government to protect them?

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT (SRI TARAKA RAMA RAO):- (a) Yes Sir.

(b&c) A stretch of 5 km of Corridor-II from MGBS to Falaknuma in Old city is to be taken up for execution. The rest of the Phase-I project has been completed.

(d) 93 religious and sensitive structures exist in this 5 km Metro route in the Old City and out of which about 18 were to be affected by road widening and Metro alignment. However, through engineering solutions all these structures are proposed to be saved.

MR.SPEAKER:- Now, hereafter I will allow only single supplementary.

جناب سید احمد پاشاہ قادری (JANAB SYED AHMED PASHA QUADRI, YAKUTPURA CONSTITUENCY):

جناب اسپیکر صاحب! یہ شہر حیدرآباد اور پرانے شہر کا ایک اہم مسئلہ ہے۔ پرانے شہر میں میٹرو ریل کے کام کے آغاز کے لئے ایم آئی ایم ابتداء سے نمائندگی کرتی آرہی ہے۔ ہر شخص بے چین اور منتظر ہے کہ کب اس کام کا آغاز ہوگا اور کب لوگ اس سے استفادہ کریں گے۔ حیدرآباد کے رکن پارلیمنٹ اسد الدین اویسی صاحب اس سلسلہ میں مسلسل نمائندگی کررہے ہیں۔ ابھی حال ہی میں گورنر کے خطبہ پر قائد مقننہ اکبر الدین اویسی صاحب نے توجہ دلائی اور سی ایم صاحب نے تیقن دیا کہ جلد سے جلد اس کام کا آغاز ہوگا۔ جملہ 93 جائیدادیں جو حساس اور مذہبی ہیں، وہ اس کی زد میں آرہی تھیں جن میں سے 18 متاثر ہورہی ہیں۔ حکومت نے اپنے جواب میں ان کا بھی تحفظ کرنے کا تیقن دیا ہے۔ یقیناً مذہبی مقامات کا تحفظ کرتے ہوئے اس کام کا آغاز کیا جانا چاہئے۔ اس سلسلہ میں اس سے پہلے بھی کئی بار سوالات کئے گئے اور ان کے جوابات دئے گئے، اور کام شروع ہونے کے بارے میں اطلاع دی گئی۔ میں منسٹر صاحب سے ایک ہی گزارش کروں گا کہ اب اتنا عرصہ گزر گیا، ہر کوئی منتظر و بے چین ہے، برائے مہربانی کونسے مہینے میں اور کب اس کام کا آغاز ہوگا، اس کا تعین کیا جائے تو بہتر ہوگا۔ عوام میں خوشی اور مسرت کی ایک لہر دوڑے گی۔ ایم آئی ایم ہمیشہ میٹرو ریل کے بارے میں نمائندگی کرتی رہی۔ یقیناً ہر مذہبی مقام کا تحفظ کرنا حکومت کی ذمہ داری ہے۔ منسٹر صاحب نے اپنے جواب میں کہا کہ 18 جائیدادیں ہیں جن کا تحفظ فنی بنیادوں پر کیا جارہا ہے۔ یقیناً اس پر عمل آوری ضروری ہے۔ لیکن کام کے آغاز کے بارے میں تیقن دینے کے ساتھ ساتھ وقت، دن یا مہینہ کا تعین کیا جائے تو بہتر ہوگا۔ حکومت کا جواب سن کر لوگوں کو خوشی ہوگی۔ منسٹر صاحب اس معاملہ میں عجلت کرتے ہوئے کام کا جلد سے جلد آغاز کروائیں تو بہتر ہوگا۔ اس سلسلہ میں مقامی ایم ایل ایز کی ایک میٹنگ بلائی جائے تو کام کی تفصیلات کو طے کیا جاسکتا ہے۔ لیکن اس سے پہلے میری خواہش ہے کہ آپ اس کا تعین کریں کہ کام کب شروع ہوگا۔ اس کا تیقن دیں تو بہت اچھا ہوگا۔

جناب کے۔ تارکا راما راؤ (JANAB K.TARAKA RAMA RAO): اسپیکر صاحب! میں پاشاہ قادری صاحب سے کہنا چاہوں گا کہ جیسا کہ ابھی آپ نے کہا اور سی ایم صاحب آپ کو چار دن پہلے گورنر کے خطبہ پر جواب دے رہے تھے تو انہوں نے کھلے عام سب کے سامنے کہا کہ جلد سے جلد اس کام کا آغاز کیا جائے گا۔ جو 93 سے زیادہ مذہبی مقامات تھے، ان کا ایک engineering solution لایا گیا تو آپ کی اور آپ کے سارے ایم ایل ایز کی مدد سے میں امید کرتا ہوں کہ ہم زمینات حاصل کرنے کی جلد سے جلد شروعات کریں گے۔ ہمیں آپ کی مدد بھی چاہئے کیونکہ جہاں کہیں بھی کوئی sensitive situation آجائے تو اگر ایک میٹنگ بلا کر وہیں پر مقامی طور پر co-ordinate کرکے آپ اور ہم مل کر ساتھ کام کریں گے تو ضرور جلد سے جلد کام کا آغاز ہوگا۔ سی ایم صاحب نے کہا کہ جنگی خطوط پر اس کام کو شروع کرنے کی کوشش کریں گے۔ شکریہ۔

ప్రశ్న నెం . 215 (4)

సర్వశ్రీ / శ్రీమతి యం. పద్మాదేవేందర్ రెడ్డి, అజ్మీర రేఖ, సుంకె రవిశంకర్ ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో కళ్యాణలక్ష్మి పథకం కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత;

(ఆ) ఈ పథకం ద్వారా ఇప్పటివరకు లబ్ధి పొందిన కుటుంబాల సంఖ్య ఎంత;

(ఇ) జిల్లా వారీగా, సంవత్సరం వారీ వివరాలేమిటి?

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు (శ్రీ గంగుల కమలాకర్):– (అ) 2014-15 నుండి 2019-20 సంవత్సరం వరకు బి.సి.ల, ఇ.బి.సిలు, ఎస్.సిలు, ఎస్.టిల కోసం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 4572.97 కోట్లను ఖర్చు చేసింది. శాఖల వారీగా వివరాలను ఈ క్రింద తెలియజేయడమయింది.

వరుస సంఖ్య	శాఖ	మొత్తం కోట్లలో
1.	బి.సి. సంక్షేమ శాఖ	1900.84 కోట్లు
2.	మైనారిటీల సంక్షేమ శాఖ	1021.09 కోట్లు
3.	గిరిజన సంక్షేమ శాఖ	614.56 కోట్లు
4.	యస్.సి.డి. శాఖ	1036.48 కోట్లు
	మొత్తం	4572.97 కోట్లు

(ఆ) 2014-15 నుండి 2019-20 సంవత్సరం వరకు బి.సి.ల, ఇ.బి.సిలు, ఎస్.సిలు, ఎస్.టిల కోసం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద ప్రభుత్వం ఇప్పటివరకు 6,15,573 కుటుంబాలు లబ్ధి పొందాయి. శాఖల వారి వివరాలను ఈ క్రింది తెలియజేయడమయింది.

వరుస సంఖ్య	శాఖ	లబ్ధి పొందిన కుటుంబాల సంఖ్య
1.	బి.సి. సంక్షేమ శాఖ	2,41,491
2.	మైనారిటీల సంక్షేమ శాఖ	1,44,273
3.	గిరిజన సంక్షేమ శాఖ	85,512
4.	యస్.సి.డి. శాఖ	1,44,297
	మొత్తం	6,15,573

(ఇ) 2014-15 నుండి 2019-20 సంవత్సరం వరకు బి.సి.ల, ఇ.బి.సిలు, ఎస్.సిలు, ఎస్.టిల కోసం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద జిల్లా వారీ, సంవత్సరం వారీ వివరాలను సభా సమక్షంలో క్రింది ఉంచడమయింది.

కళ్యాణలక్ష్మి పథకం మరియు షాదీ ముబారక్ పథకం క్రింద లబ్ధి పొందిన కుటుంబాల వివరాలు

వరుస సంఖ్య	జిల్లా పేరు	2014-15	2015-16	2016-17	2017-18	2018-19	2019-20
1	ఆదిలాబాదు	725	5856	4925	4776	5042	4124
2	భద్రాద్రి కొత్తగూడెం	113	877	1732	3627	4091	4202
3	హైదరాబాదు	1275	10293	10329	11693	18813	15766
4	జగిత్యాల	215	872	1918	3698	6211	5947
5	జనగాం	137	679	960	2269	1986	2292
6	జయశంకర్ భూపాలపల్లి	70	803	692	1861	1923	1621
7	జోగులాంబ గద్వాల్	22	1126	953	2221	2321	2589
8	కామారెడ్డి	180	772	1622	3983	5304	4892
9	కరీంనగర్	699	2947	3364	3628	4363	5098
10	ఖమ్మం	505	5906	4438	5732	6349	5626
11	కొమరం భీం ఆసిఫాబాద్	62	438	1262	2286	3133	2722
12	మహబూబాబాద్	101	617	2116	3922	4678	4568
13	మహబూబ్‌నగర్	407	4506	5106	2403	3961	4257
14	మంచిర్యాల	236	1069	746	4002	3778	3136
15	మెదక్	660	4002	3103	3048	3600	3523
16	మేడ్చల్-మల్కాజిగిరి	90	645	2234	4964	7614	6554
17	ములుగు	122	981	658	1214	1279	1222
18	నాగర్‌కర్నూల్	87	1264	1778	2636	3339	3368
19	నల్గొండ	664	5498	5059	5890	7674	6453
20	నారాయణపేట్	83	1631	1492	1846	2898	2151
21	నిర్మల్	142	588	1631	3026	4721	2606
22	నిజామాబాద్	1032	4013	4920	7602	8745	8194
23	పెద్దపల్లి	245	726	1260	2706	3615	3597
24	రాజన్న సిరిసిల్ల	180	728	1070	2416	3081	3023
25	రంగారెడ్డి	995	6824	6493	6460	6629	8111
26	సంగారెడ్డి	168	1108	3411	5506	7213	6181
27	సిద్దిపేట	381	1442	2798	4510	5625	6014
28	సూర్యాపేట్	176	1373	2127	4145	5225	3798
29	వికారాబాద్	109	1118	2297	3860	4591	5531
30	వనపర్తి	57	630	1008	2006	2703	2704
31	వరంగల్ గ్రామీణ	403	4230	3406	3014	3670	2797
32	వరంగల్ పట్టణ	206	904	1621	3673	4273	3643
33	యాదాద్రి భువనగిరి	170	669	1734	2959	3818	3406
	మొత్తం	10646	75617	86245	127969	163940	145772

11.10 ఉ. **శ్రీమతి అజ్మీరా రేఖ:–** అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు ప్రభుత్వానికి ధన్యవాదాలు. గతంలో మా తండాలలో ఆడబిడ్డ పుడితే అమ్ముకునే పరిస్థితి ఉండేది. కాని ఈనాడు అదే ఆడబిడ్డ పుడితే లక్ష్మిగా భావిస్తున్నారు. అందుకు కారణం ఈనాడు ప్రభుత్వం తీసుకువచ్చిన కళ్యాణలక్ష్మి పథకం. అయితే ఈ పథకాన్ని లబ్దిదారులకు ఇవ్వడంలో కొంత ఆలస్యం జరుగుతోంది.

కాబట్టి పెళ్లి రోజే ఆ అమౌంట్ ఇచ్చినట్లయితే బాగుంటుంది. ఇది చాలా మంచి పథకం. ఈనాడు గిరిజనుల దైవం అయిన సేవాలాల్ మహారాజుని వారు ఎలా అయితే కొలుస్తారో, అదే విధంగా ప్రతి ఆడబిడ్డ గౌరవ ముఖ్యమంత్రి గారిని ఆ విధంగా కొలుస్తున్నారు. ఈనాడు వారు చాలా సంతోషంగా ఉన్నారు. అలాగే ప్రభుత్వం జిల్లా వారీగా కాకుండా ప్రతి నియోజకవర్గానికి ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారో దానికి సంబంధించిన లిస్టు ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్ :– గౌరవ సభ్యురాలు రేఖానాయక్ గారు కోరినట్లు జిల్లా వారీగా లిస్టు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అలాగే పెళ్లి రోజే ఆ అమౌంట్ ఇచ్చేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇది చాలా పెద్ద పథకం. గత మూడు సంవత్సరాల నుండి దానిని స్ట్రీమ్‌లైన్ చేయడం జరుగుతోంది. ఈసారి కళ్యాణలక్ష్మి పథకానికి బడ్జెట్‌లో ఎక్కువగా నిధులు కేటాయించడం జరిగింది. గతంలో ఇచ్చే విధంగా కాకుండా కొంచెం ముందే ఆ అమౌంట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.224(5)

సర్వశ్రీ కె.పి. వివేకానంద్, మాగంటి గోపీనాథ్, బేతి సుభాష్‌రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు:– గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతమైన ప్రాజెక్టు అనే విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, మెట్రో రైలులో ప్రతిరోజు సగటున ఎంతమంది ప్రయాణిస్తున్నారు;

(ఇ) హైదరాబాద్ మెట్రో రైలును విస్తరించే ప్రతిపాదన ఏదైన ప్రభుత్వం వద్ద ఉన్నదా;

(ఈ) విమానాశ్రయం పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

(గౌరవ మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):– (అ) అవునండీ.

(ఆ) ప్రతిరోజు మెట్రో రైలులో దాదాపు 4 లక్షల మంది ప్రయాణికుల రాకపోకలు జరుగుతున్నాయి.

(ఇ) అవునండీ.

(ఈ) విమానాశ్రయ మెట్రో ఎక్స్‌ప్రెస్ మెట్రో కారిడార్ కోసం సవివరమైన ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) పరిశీలనలో ఉంది. దీని అమలు షెడ్యూలుకు సంబంధించి త్వరలో నిర్ణయం తీసుకోవడమవుతుంది.

శ్రీ కె.పి. వివేకానంద్:– ధన్యవాదాలు అధ్యక్షా. హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతం కావడానికి తగిన చర్యలు తీసుకున్న మంత్రిగారిని అభినందిస్తున్నాను. ప్రతి రోజు సుమారు 4 లక్షల మంది మెట్రోలో ప్రయాణిస్తున్నారు. అయితే ప్రయాణికుల నుండి చిన్న డిమాండు ఉంది. ఇతర రాష్ట్రాలలోని మెట్రోల మాదిరిగా మన దగ్గర కూడా నెల వారీగా మెట్రో పాసులు ఇచ్చినట్లయితే ప్రయాణికులకు సమయం కలిసి వస్తుందని వారు రిక్వెస్ట్ చేస్తున్నారు.

రెండవది – ప్రతిరోజు రాత్రి 10 గంటల వరకు మెట్రో నడుస్తోంది. కాబట్టి రాత్రి సమయంలో కొద్దిగా సమయం పొడిగించాలని వారు కోరుతున్నారు. మూడవది – మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత? ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం అంతా మేమే చేశామని చెప్పుకుంటోంది. ఆ విషయం ప్రజలు తెలుసుకోవలసిన అవసరముంది. నాల్గవది – జెఎన్‌టియు నుండి హైటెక్ సిటీ వరకు హైదరాబాద్ నగరంలో చాలా హెవీ ట్రాఫిక్ ఉన్న స్ట్రెచ్ అది. ఎందుకంటే మా నియోజవర్గంలోని నిజాంపేట్, బాచ్‌పల్లి ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారు. అక్కడ అంతా స్టాగ్‌నెంట్ పాయింట్ అవుతోంది. కాబట్టి అక్కడ స్ట్రెచ్‌ను పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

ఐదవది – కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుచిత్రా జంక్షన్ దగ్గర చాలా హెవీ ట్రాఫిక్ పాయింట్ అయింది. ఆ ప్రాంతంలో మెట్రో రావడం కష్టంగా ఉంది కాబట్టి కనీసం ఎంఎంటిఎస్ మెట్రోకి అనుసంధానం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. సుచిత్ర జంక్షన్, బొల్లారం, మల్కాజ్‌గిరి

ప్రాంతాల నుంచి కూడా ఎంఎంటిఎస్ మెట్రోను పొడిగించినట్లయితే ట్రాఫిక్‌ని కొద్దిగా డైల్యూట్ చేయడానికి అవకాశం ఉంటుంది. అలాగే మెట్రో స్టేషన్లో సైకిల్ మరియు వెహికిల్ స్టాండ్స్ ఏర్పాటు చేశారు. చాలా మంచి ఫలితాలను ఇస్తున్నాయి. మా మిత్రుడు అక్బర్ అనే వ్యక్తి హబ్సిగూడ నుంచి హైటెక్ సిటీ వరకు ప్రతిరోజు ప్రయాణిస్తాడు. చాలా సందర్భాలలో తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. అదే విధంగా అన్ని మెట్రో స్టేషన్లలో వెహికిల్ స్టాండ్స్ ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లయితే రోజు ప్రయాణించే ఉద్యోగులు అక్కడ పార్క్ చేసుకుని వారి ఆఫీసులకు వెళ్లి ఉద్యోగాలు చేసుకుంటారు.

శ్రీ కె. తారక రామారావు:– గౌరవ సభ్యులు వివేకానంద్ గారు కొన్ని అంశాలను ప్రస్తావించారు. ప్రభుత్వం ప్రజా రవాణ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నది. ఈ సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రిగారి ఆశీర్వాదంతో Hyderabad Urban Agglomerationకి పెద్ద ఎత్తున బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. అందులో ప్రజా రవాణాకు పెద్ద పాత్ర ఉండబోతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారు ఐదు ప్రశ్నలు అడిగారు. మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఆల్‌రెడీ ఎల్ అండ్ టి వారికి సూచించాము. భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే అతి పెద్ద మెట్రో రైలు ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్‌లో మనం హైదరాబాద్‌లో చూస్తున్నాము. ప్రయాణికులకు నెల వారీగా మెట్రో పాసులు ఇవ్వాలని ఎల్ అండ్ టి వారికి చెప్పాము. తప్పకుండా దానిని కూడా పరిశీలిస్తాం.

ప్రతిరోజు మెట్రో రైలు రాత్రి 10 గంటల వరకే నడిచే విధంగా కాకుండా ఇంకొంచెం సమయాన్ని పొడిగించాలని చెప్పారు. తప్పకుండా దానిని కూడా పరిశీలిస్తాము. ఎందుకంటే ప్రజలు కోరుకున్నప్పుడు అది చేయడంలో తప్పు లేదు. కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత ఉందని వారు అడిగారు. ఇందులో 10 శాతం Viability Gap Funding మాత్రమే కేంద్రప్రభుత్వం నుంచి వచ్చింది. మొత్తంగా రూ.1,450 కోట్లు రావలసి ఉంటే, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.1,200 కోట్లు అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మొత్తం ప్రాజెక్టు ఖర్చు మొదట రూ.14,000 కోట్ల పైచిలుకు ఉంటే, అందులో 10 శాతం మాత్రం కేంద్రం నుంచి రావాలి. అందులో ఇంకా రూ.250 కోట్లు మన రాష్ట్రానికి రావలసి ఉంది.

అలాగే జెఎన్‌టియు నుండి హైటెక్ సిటీ మార్గం గురించి వారు అడిగారు. అక్కడ వేరే పద్ధతి ఒకటి పరిశీలన చేస్తున్నాం. ప్రభుత్వం trams or elevated Bus Rapid Transit System (BRTS) చేయాలనే ఆలోచనతో ఉన్నది. అలాగే లాస్ట్‌మైల్ కనెక్టివిటి గురించి కూడా గౌరవ సభ్యులు అడిగారు. లాస్ట్‌మైల్ కనెక్టివిటిలో భాగంగా అటు ఆర్‌టిసితో అనుసంధానం చేసుకుంటున్నాం, లాస్ట్ మైల్ ఫీడర్స్ కూడా ఏర్పాటు చేశాం. సైకిల్ మరియు బైక్ స్టేషన్స్ కూడా చాలా చోట్ల ఏర్పాటు చేశాం. వాటితోపాటు ఒక 20 వేల టూవీలర్స్, 400 కార్ల పార్కింగ్ కోసం ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. 20 మల్టీ లెవల్ పార్కింగ్‌లు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. దానికోసం తొందరలోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

పశ్న నెం.219(6)

సర్వశ్రీ ఆరూరి రమేష్, ముఠా గోపాల్,బాపూరావు రాథోడ్, ఎం.ఎల్.ఏ.లు:– గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ప్రభుత్వం చేపల పెంపకాన్ని భారీ ఎత్తున చేపడుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, సరఫరా చేసిన చేప పిల్లల పరిమాణం ఎంత? ఇప్పటి వరకు రాబట్టిన ఉత్పత్తి పరిమాణం ఎంత;

(ఇ) వాటి వివరాలు ఏమిటి?

(గౌరవ పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్):– (అ) అవునండీ.

(ఆ) రాష్ట్రంలో 2019-20 సంవత్సరంలో 15715 నీటి స్థావరాలలో ఉచితంగా 64.10 కోట్ల చేప పిల్లలను, 70 నీటి స్థావరాలలో 3.42 కోట్ల మంచి నీటి రొయ్య పిల్లలను నిలువ

చేయడమయింది. 2019-20 సంవత్సరానికి 2020 జనవరి వరకు 2.43 లక్షల టన్నుల చేపలు, రొయ్యల ఉత్పత్తి అయిందని నివేదించడమయింది.

(ఇ) నీటి స్థావరాల సంఖ్య 2019-20 సంవత్సరంలో చేప పిల్లల నిలువ జిల్లావారీ వివరాల పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది. 2019-20 సంవత్సరంలో చేప పిల్లల సరఫరా నిమిత్తం అయిన మొత్తం వ్యయం రూ.53.01 కోట్లు.

శ్రీ ఆరూరి రమేష్:- ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రంలో కుల వృత్తులను కాపాడాలి, గ్రామాలలో సంపదను పెంచాలి, ఆర్థిక పరిపుష్టి జరగాలని నమ్మిన వ్యక్తి మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు. సమైక్య రాష్ట్రంలో పొట్ట చేత పట్టుకుని వలస వెళ్లిన అనేక కులవృత్తుల కోసం ముఖ్యమంత్రి గారు చాలా కార్యక్రమాలు చేశారు. దాంట్లో చేప పిల్లల పంపిణీ అనే కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమం. నా నియోజకవర్గంలో ఆ చేప పిల్లలను మత్స్యకారులకు పంపిణీ చేసినప్పుడు, వారు సంతోషంతో జీవనాన్ని సాగించిన పరిస్థితులను నేను కళ్లారా చూశాను. తమరి ద్వారా రెండు విషయాలను అడగదలచుకున్నాను. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా గాని, మిషన్ కాకతీయ ద్వారా గాని చెరువులను బాగు చేసుకున్నాం.

గౌరవ ముఖ్యమంత్రి గారు 3 సంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి, చెరువులు, కుంటలను నింపే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అయితే ఇప్పటి వరకు చెరువుల్లో వదిలిపెట్టిన చేప పిల్లలు ఎన్ని? అలాగే లబ్ధిదారులకు పంపిణీ చేసినవి ఎన్ని? దానివల్ల వృద్ధి రేటు ఎంత? ఆ సంపదతో మత్స్యకారులు ఏ విధంగా జీవనం సాగిస్తున్నారు? తమరి ద్వారా మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను. అదే విధంగా చేప పిల్లల పెంపకం మరియు చెరువులపై హక్కులు కల్పించడంతోపాటు వాళ్లు అమ్ముకోవడానికి ఫోర్‌వీలర్లు, తరాజులు, బాట్లు ఇవ్వడంతోపాటు మోడల్ మార్కెట్లు ఏర్పాటు చేసినట్లు నేను వార్తా పత్రికల్లో చూశాను. ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన వెహికిల్స్ ఎన్ని? ఇంకా అదనంగా ఏమైనా ఇస్తున్నారా? అలాగే మోడల్ మార్కెట్ల నిర్మాణాన్ని చేపడుతున్నారా తెలియజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

11.20 ఉ. నా నియోజకవర్గం అయినవోలు మండలం కొండపల్లి గ్రామంలో నేను చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి వెళ్లినప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన పరిమాణంలో చేప పిల్లలు లేవు, వాటిని కాంట్రాక్టర్ ద్వారా కాకుండా సొసైటీలకు నిధులు కేటాయిస్తే మేమే తగిన పరిమాణంలో చేప పిల్లలను కొనుగోలు చేసుకుంటామని వారు నా దృష్టికి తీసుకురావడం జరిగింది. అలాంటి అవకాశం ఏమైనా ఉందా అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. సమైఖ్య రాష్ట్రంలో చేపలు అంటే సీమాంధ్ర అని అనుకునేవారు. కానీ ఈ రోజు రొయ్యల పెంపకం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేశామనే విషయాన్ని వార్తాపత్రికల్లో చూశాము. ఇప్పటి వరకు ఎన్ని రాష్ట్రాలకు ఎగుమతి చేశారు. రొయ్యలు, చేపల పెంపకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మత్స్యకార్మిక సోదరుల ఆర్థిక విధానం ఏ విధంగా ఉంది. ఇప్పటివరకు వాటి టర్నోవర్ ఎంతో తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆరూరి రమేష్‌గారు వారు కొన్ని అంశాలను సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కుల వృత్తుల వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఈ బ్రహ్మాండమైన చేప పిల్లల పంపణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జనాభాలో దాదాపు 30లక్షల వరకు ఉన్న ఈ కుటుంబాలకు, ప్రధానంగా గంగపుత్రులు, ముదిరాజులు మీ ప్రాంతంలో గోండులు అనే వారు కానివ్వండి వారి సంపద పెంచి ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు రూపొందించిన కార్యక్రమం ఇది. దానికి అనుగుణంగానే 2016-17వ సంవత్సరంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎక్కడైతే

కుంటలు, రిజర్వాయర్లు మరియు నీళ్లు ఉన్నచోట చేపలను పెంచాలని అనేక సందర్భాల్లో సభలో ప్రస్తావించారు. గౌరవ సభ్యులు రమేష్‌గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2016-17వ సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి 1.99లక్షల టన్నులు. 2017-18వ సంవత్సరంలో 2.7లక్షల టన్నులు. 2018-19వ సంవత్సరంలో 2.94 లక్షల టన్నుల ఉత్పత్తిని పెంచుకోవడం జరిగింది. దీనితోపాటు మత్స్యకార్మికునికి సగటున దాదాపు 70వేల రూపాయల వరకు ఆదాయం చేకూర్చే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. అలాగే సొసైటీలను బలోపేతం చేయడం. వీటి మీద ఆధారపడ్డ కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహకారం అందించాము. తమరి ఆధ్వర్యంలో వేరే రాష్ట్రాల్లో కూడా పర్యటనలు చేసి కేజ్ కల్చర్, పెన్ కల్చర్ స్కీమ్‌లను తీసుకురావడం జరిగింది. ఈ మధ్యకాలంలో జరిగిన అభివృద్ధిలో 750కోట్ల రూపాయలతో వారికి అనేక వస్తువులను ప్రభుత్వం అందజేయడం జరిగింది. ద్విచక్రవాహనాలు, ఫోర్ వీలర్స్, వలలు, లైఫ్ జాకెట్స్ వాటన్నింటి వివరాలను సభా ముందు ఉంచడం జరిగింది.

చేప పిల్లల నాణ్యత విషయంలో, పరిమాణం విషయంలో, కౌంటింగ్ విషయంలో ఎక్కడా రాజీ జరగదు. చేప పిల్లలు చెరువులలో వేసేటప్పుడు సిసి కెమెరాలు, ఫోటోగ్రఫీ, అధికారులు, సొసైటీ సభ్యుల సమక్షంలో నిర్వహించుకోడం జరుగుతుంది. దీనితోపాటు 536 కమ్యూనిటీ హాల్స్ మంజూరు చేసుకోవడం జరిగింది. అందులో 356 నిర్మించడం జరిగింది. అదేవిధంగా మోడల్ మార్కెట్స్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ఇస్తున్నాము. భవిష్యత్తులో చేపలను ఎక్స్‌పోర్ట్ చేసే కార్యక్రమాన్ని కూడా ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రొయ్యపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం గానీ, ఇతర రాష్ట్రాలు గానీ ప్రభుత్వం ద్వారా ఎవరు చేపట్టలేదు. మొట్టమొటిసారిగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 1.10లక్షల పిల్లలతో ప్రారంభించుకుని ఈ రోజు 5కోట్ల వరకు వెళ్లడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారి లక్ష్యం, ఆశయం ఈ కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ గొప్ప కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. గడచిన నాలుగు సంవత్సరాల నుంచి వారు ఎంతో ఆర్థికంగా బలపడ్డారని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న సంఖ్య. 227(7)

సర్వ శ్రీ షకీల్ అమీర్ మహమ్మద్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, స్టీఫెన్‌సన్ ఎల్విస్, ఎం.ఎల్.ఏ.లు:- గౌరవనీయులైన షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో మంజూరయిన మైనారిటీ నైవాసిక పాఠశాలల సంఖ్య ఎంత;

(బి) సదరు పాఠశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థుల సంఖ్య ఎంత;

(సి) ఇప్పటివరకు సదరు పాఠశాలల్లో నియమితులైన బోధన, బోధనేతర సిబ్బంది సంఖ్య ఎంత;

(డి) సదరు ప్రయోజనం కోసం ఖర్చుచేస్తున్నట్టి నిధుల పరిమాణం ఎంత;

(ఇ) ఆ వివరాలు ఏమిటి?

షెడ్యూల్డ్ కూలాల అభివృద్ధి శాఖ మంత్రిగారు మంత్రి (శ్రీ కొప్పుల ఈశ్వర్):- (ఎ) 2016-17 విద్యా సంవత్సరంలో 71 మైనారిటీ నైవాసిక పాఠశాలలను, 2017-18 విద్యా సంవత్సరంలో 133 మైనారిటీ నైవాసిక పాఠశాలలను మంజూరు చేయడమైంది.

(బి) ప్రస్తుత విద్యా సంవత్సరం అంటే 2019-2020 వరకు టీఎంఆర్ సంస్థలలో ప్రవేశం పొందిన మొత్తం విద్యార్థుల సంఖ్య 86,490 మంది.

(సి) ఇప్పటివరకు 4331 బోధన, 686 బోధనేతర సిబ్బందిని నియమించడమయింది.

(డి) ఇప్పటివరకు రూ.1260.24 కోట్లను ఖర్చు చేయడమయింది.

(ఇ) వివరాలను అనుబంధం రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసనసభ ప్రశ్నెం. 227 కి అనుబంధం

సదరు ఉద్దేశ్యానికి ఖర్చుచేస్తున్న నిధుల పరిమాణం:

సంవత్సరం	ఖర్చుచేసిన నిధుల పరిమాణం (రూ. కోట్లలో)
2016-17	205.00
2017-18	318.75
2018-19	330.75
2019-20	405.74
మొత్తం	1260.24 కోట్లు

11.30 ఉ.

جناب شکیل عامر محمد (JANAB SHAKIL AAMIR MOHAMMED): اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ۔ آج ریاست تلنگانہ میں ہمارے سی ایم محترم جناب کے سی آر صاحب جو اقلیتی دوست ہیں، بنیادی پیمانہ پر مسلمانوں کی پسماندگی دور کرنے کی کوشش کر رہے ہیں۔ مسلمان چھوٹے موٹے کام کر کے اپنی زندگی گزر رہے ہیں، کیونکہ وہ بہت ہی غریب طبقہ سے تعلق رکھنے والے ہیں۔ مسلمان قوم کی پسماندگی اگر مکمل طریقہ سے دور کرنا ہے تو ان کو معیاری تعلیم دینا ضروری ہے۔ انگریزی میڈیم میں غریب ماں باپ اپنے بچوں کو تعلیم دیں، آج کے حالات میں یہ ان کے لئے بہت ہی مشکل اور ناممکن تھا۔ ایسے حالات میں بنیادی طور پر اگر ان کو اچھی سے اچھی تعلیم دی جائے تو آگے چل کر ان کی پسماندگی اور غریبی بہت حد تک دور ہو سکتی ہے، یہ سوچ کر آج ہر سال الحمد للہ پانچ سو کروڑ روپے Telangana Minorities Residential Educational Institutions Society کے ذریعہ اقلیتی طلبہ کی تعلیم کے لئے خرچ کئے جا رہے ہیں۔ اس کے لئے میں سی ایم صاحب کا بہت بہت شکریہ ادا کرتا ہوں۔ میرے حلقہ بودھن میں تین اقامتی اسکولس ہیں، تینوں مقامات پر 22,22 کروڑ روپئے سے عمارتوں کی تعمیر کی جا رہی ہے، تقریباً 70-80 فیصد تعمیر مکمل ہو چکی ہے۔ میں اس کے لئے شکریہ ادا کرتا ہوں۔ اس کے علاوہ میں ایک دو باتیں کہنا ضروری سمجھتا ہوں۔ مجھے ایک منٹ کا وقت دیجئے۔

In the history of Government institutions, six students of Telangana Minorities Residential Educational Institutions Society (TMREIS) have participated in the International Space Development Conference at Los Angeles in California, USA organized by NASA Ames Research Centre in association with National San Jose State University.

آج تک زندگی میں کسی سرکاری ادارہ کے طلبہ نے ناسا کے کسی ایسے عظیم الشان پروگرام میں شرکت نہیں کی۔ میں اس کے لئے بھی شکریہ ادا کرتا ہوں۔ اس کے علاوہ اقلیتی اقامتی اسکولس کے طلبہ کو innovative skills دئے جا رہے ہیں۔ کاماریڈی جیسے دور دراز علاقوں میں بھی آج innovative skills کے ذریعہ وہاں کے طلبہ کے ذریعہ fuel free bike بنائی گئی ہے۔ اس کے علاوہ IIT, JEE اور National Robotic Competition میں حصہ لینا، ماؤنٹ کلمنجارو پر چڑھنا جو ایک sports skill ہے، ان تمام چیزوں کو یہ اقلیتی اقامتی ادارے لے کر چل رہے ہیں۔ میں منسٹر صاحب سے پہلے تو یہ پوچھنا چاہتا ہوں کہ ہماری ریاست میں جملہ اقامتی اسکولس کتنے قائم کئے گئے ہیں؟ اس کے علاوہ اس سال سے ان کو upgrade کر کے انٹرمیڈیٹ تک بھی بڑھایا گیا ہے۔ میں ایک اور بات یہ پوچھنا چاہتا ہوں کہ ایسے کتنے اسکولس ہیں جہاں پر انٹرمیڈیٹ تعلیم کی سہولت دی گئی ہے؟ یہ اقامتی اسکولس ہمارے ہندوستان کے لئے ایک مثال بن کر ابھر رہے ہیں۔ اس میں ایک خوشی کی بات یہ ہے کہ اقلیتی اقامتی اسکولس میں بھی گنگا جمنی تہذیب پر عمل کیا جا رہا ہے کیونکہ یہاں پر اقلیتی طلبہ کے علاوہ ایس سی، ایس ٹی اور بی سی طلبہ بھی تعلیم حاصل کر رہے ہیں۔ میں اس کے لئے بھی شکریہ ادا کرتا ہوں۔ میں منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ پہلی مرتبہ اقلیتی اقامتی اسکولس کے طلبہ دسویں جماعت کا امتحان دینے جا رہے ہیں۔ میری آپ سے گزارش ہے کہ ان کو جو جو سہولت چاہئے، وہ مہیا کرواتے ہوئے سو فیصد نتیجہ کی کامیابی کے لئے کوشش کی جائے۔ میں خاص طور پر گنگا جمنی تہذیب پر عمل کرنے کے لئے ہمارے سی ایم صاحب کا تلنگانہ کے تمام مسلمانوں کی جانب سے سلام کرتا ہوں۔ جو بنیادی تعلیم ہمارے طلبہ کو دی جا رہی ہے، ہندوستان کا کوئی بھی سی ایم اس طرح کی کارکردگی نہیں کر سکا۔ ہمارے اسکولس کی عمارتیں جو تعمیر ہو چکی ہیں، اس کے لئے بھی میں شکریہ ادا کرتا ہوں۔ سی ایم صاحب کی ہدایت پر ہمارے سکریٹری شفیع اللہ صاحب، ایڈوائزر اے کے خان صاحب اور تمام عہدیدار بہتر طور پر ان اسکولس کو اچھے طریقہ سے چلا رہے ہیں۔ میں ان تمام کا تہہ دل سے شکریہ ادا کرتا ہوں۔ یہ موقع دئے جانے پر میں خاص طور سے اسپیکر صاحب کا شکریہ ادا کرتا ہوں۔

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు షకీల్ అమీర్ మహ్మద్ గారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతున్నాను. ఈ రాష్ట్ర జనాభాలో 14 శాతంగా ఉన్న

మైనారిటీలు గత ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేయబడ్డారు. అటువంటి వాళ్లు తెలంగాణాలో గొప్పగా బతకడానికి ధైర్యం ఇచ్చే విధంగా మన ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాలతో ఈరోజు మైనారిటీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులు చాలా గొప్పగా చదువుకుని ఎదగడానికి అవకాశం కల్పించినటువంటి ప్రభుత్వంగా మనం చెప్పుకోవచ్చు.

Telangana Minorities Residential Educational Institutions Society (TMREIS) అనే సంస్థను 2016లో ఏర్పాటు చేసి 204 మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఒకేసారి ప్రారంభించిన విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలి. అదే విధంగా 12 గురుకుల జూనియర్ కళాశాలలను ఒకేసారి స్థాపించడం, అదే విధంగా మైనారిటీ బాలుర కొరకు 107, బాలికల కొరకు 97 రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించడం జరిగింది. రాబోయే విద్యా సంవత్సరం నుంచి కొత్తగా 71 పాఠశాలలను జూనియర్ కళాశాలల స్థాయికి పెంచడం జరుగుతోంది. అదే విధంగా పాత 12 స్కూల్స్‌ను వీటికి కలిపి అన్నింటినీ జూనియర్ కళాశాల స్థాయికి పెంచడం జరుగుతోంది. ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుతున్న మొత్తం విద్యార్థుల సంఖ్య 86490. 2016-19 వరకు బాలికల అడ్మిషన్స్ కూడా చాలా పెరగడం జరిగింది. ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభమైనప్పుడు వాటిల్లో చేరడానికి కొంచెం వెనకా ముందు ఆలోచించిన పరిస్థితి ఉన్నప్పటికీ, మనం ఈ ఐదు సంవత్సరాలలో సాధించిన విషయం ఏమంటే, గర్ల్స్ అడ్మిషన్స్‌లో 40 నుంచి 46 శాతం వరకు పెరుగుదల మనం చూస్తున్నాం. ఇదొక మంచి పరిణామంగా మనం భావించవచ్చు. 2019-20 ఆర్థిక సంవత్సరానికి ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ఖర్చు చేసిన డబ్బు రూ.405.74 కోట్లు. ఈ స్కూల్స్‌లో టీచింగ్, నాన్ టీచింగ్ కలిపి మొత్తం శాంక్షన్డ్ స్టాఫ్ 7570 మంది కాగా, ఇందులో 6597 మంది రెగ్యులర్ పోస్టుల్లో ఉన్నారు. ఇంకా 991 మందిని నియమించవలసివుంది. మొత్తం 204 పాఠశాలల్లో 180 ప్రభుత్వ కొత్త భవనాలలో విద్యా నిర్వహణ జరుగుతోంది. 54 భవనాలు మంజూరు కాగా అందులో 19 భవనాలు దాదాపు పూర్తయ్యే స్థాయికి చేరాయి, మరి కొద్ది కాలంలో పూర్తి అవుతాయి. 41 భవనాలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి. విద్యార్థులకు సంబంధించిన సౌకర్యాల గురించి ఇంతకు ముందే చెప్పాను. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతోంది. మన రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ప్రభుత్వ విద్యా వ్యవస్థ చరిత్రలో మొట్టమొదటిసారిగా నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా అమెరికాలో నిర్వహించిన ఇంటర్నేషనల్ స్పేస్ కాన్ఫరెన్సులో పాల్గొనడం మనకు గర్వకారణంగా భావించవచ్చు. మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థులు తమ ప్రతిభను కనబరుస్తూ, ఐఐటి-జెఇఇ మెయిన్స్, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలు రాసి సెలెక్ట్ అవుతున్నారు. ఈ స్కూల్స్ చాలా గొప్పగా నడుస్తున్నాయి. నాకు తెలిసినంత వరకు భారతదేశంలో మొట్టమొదటిసారిగా మైనారిటీలైన ముస్లింలు, క్రిస్టియన్ల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వపరంగా రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించిన రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమేనని చెప్పుకోవచ్చు. ఈ రాష్ట్రంలో నిర్వహించబడుతున్నటువంటి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ సిస్టంను ఇప్పటికే అస్సాం, వెస్ట్ బెంగాల్, బీహార్ మరియు ఇతర రాష్ట్రాలు వారి వారి రాష్ట్రాలలో అడాప్ట్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ఒకటి, రెండు విషయాలను ప్రభుత్వం తప్పకుండా పరిశీలించి తగు పరిష్కారం త్వరలోనే చేపడుతుందని తమరి ద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER:- All the remaining questions are postponed. Now, Question Hour is over.

All the papers included in today's agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID:

1. " A copy of the Gazette Notification No.05/TSLSA/2019, dated 26th August, 2019 of the Telangana State Legal Services Authority, as required under Section 30 (2) of the Legal Services Authorities Act,1987 (Central Act 39 of 1987) ".

వాయిదా ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్:- శ్రీ భట్టి విక్రమార్క మల్లు మరియు ఇతరులు రైతుల వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధరను ప్రభుత్వం కల్పించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైంది.

11.40 ఉ. **MR.SPEAKER:-** Now, I will take up Zero Hour.

జీరో అవర్

శ్రీ దానం నాగేందర్:- అధ్యక్షా, ఈ మధ్య కాలంలో భారతదేశ వ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఒక ప్యానిక్ సమస్య అయిన CAA, NPR, NRCల గురించి మొన్న మన గౌరవ ముఖ్యమంత్రి గారు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగంలో మాట్లాడుతూ త్వరలోనే ఇదే శాసనసభలో ఒక రెజల్యూషన్ మూవ్ చేస్తామని చెప్పారు. హైదరాబాదు నగరానికి సంబంధించి వివిధ మైనారిటీ సంఘాలు అంటే ఇందులో సిక్కులు, ఇసాయిలు, ముస్లిం మైనారిటీలు మరియు ఇతరులు ఒక రెప్రజెంటేషన్ రూపంలో 30వేల సంతకాలను సేకరించి ఇచ్చారు. సదరు రెప్రజెంటేషన్‌ను తమరికి పంపిస్తున్నాను. త్వరలోనే ఈ శాసనసభ ద్వారా భారతదేశ వ్యాప్తంగా ఉన్న సమస్య గురించి ఇతర రాష్ట్రాలకు మరీ ప్రత్యేకంగా గతంలో ఇతర రాష్ట్రాలకంటే మన రాష్ట్రం అన్ని రంగాలలో ముందుండి CAA గురించి గౌరవ ముఖ్యమంత్రి గారి తరపున పార్లమెంటులో వ్యతిరేకించడం జరిగింది. ఈ విషయంలో అవసరమనుకుంటే ఒక సీనియర్ న్యాయవాదిని నియమించి సుప్రీంకోర్టుకు కూడా వెళ్లాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఇదొక మంచి సంకేతం. ఎందుకంటే మనది సెక్యులర్ రాష్ట్రం కాబట్టి ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి హిందూ, ముస్లిం ఇత్తేహాదికి అల్లం బర్ధార్ అనే పేరున్నందున మన ముఖ్యమంత్రి గారికి ఇంకా గౌరవం పెంచే విధంగా చూసేందుకు తమరి ద్వారా ఈ రెప్రజెంటేషన్‌ను పంపిస్తున్నాను. త్వరలోనే దీనిని ఈ సభలో ప్రవేశపెట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు దానం నాగేందర్ గారు చెప్పిన అంశాన్ని పరిశీలించబడుతుంది.

(JANAB JAFFAR HUSSAIN, NAMPALLY CONSTITUENCY) جناب جعفر حسین:

محترم اسپیکر صاحب! آپ نے مجھے جو موقع دیا ہے، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ میں وزیر بلدی نظم و نسق کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ میرے حلقہ اسمبلی میں ٹولی چوکی سے ریتی باؤلی، ناظم نگر اور لنگر حوض تک کے لئے ایک کاریڈار منظور ہوا ہے۔ ایجنسی بھی الاٹ ہو چکی ہے اور معاہدہ بھی ہو چکا ہے، مگر اس کا کام رک گیا ہے۔ ہم جب بھی اس سلسلہ میں متعلقہ انجینئر سے معلوم کرتے ہیں تو وہ کہتے ہیں کہ میٹرو ریل وہاں سے جائے گی یا نہیں، ایک بار ہم میٹرو ریل والوں سے مستقبل کا پروگرام پوچھ لیں گے۔ صاحب! آپ نے سب کچھ معلوم کرنے اور ان کے clearance کے بعد ہی منظور کیا ہے۔ آج آپ دیکھئے کہ شام کے اوقات میں بھی ٹولی چوکی سے جو ٹریفک چلتی ہے وہ وہاں پر جام ہو جاتی ہے۔ نہ صرف وہاں پر دو کاریڈار ہے بلکہ ٹولی چوکی کے پاس ایک فلائی اوور بھی ہے۔ اس کام کو فوری طور پر کیا جانا بہت ضروری ہے۔ میں منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ اگر یہ کام کیا جائے تو اس سے چاروں طرف جانے کے لئے ایک بہت اچھا access ہو جائے گا۔ بہت بہت شکریہ۔

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు జాఫర్ హుస్సేన్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. పరిశీలిస్తాము.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, ఇది లా అండ్ ఆర్డర్‌కి సంబంధించిన సమస్య. మా భూపాలపల్లి జిల్లాకు సంబంధించి నా నియోజకవర్గంలోని మహా ముత్తారం సింగంపల్లి గ్రామంలోని ఒక పేద యువ కుటుంబానికి సంబంధించిన అంశం. నిన్న సింగంపల్లి గ్రామం నుంచి కల్లూరి దుర్గేష్, శ్రీమతి పద్మగారి పది నెలల పాపను ప్రభుత్వ అధికారులమని నమ్మించి ఆ ఇంట్లో ఉన్న ముసలావిడ నుంచి మేము రెండు పడక గదుల ఇండ్లు ఇప్పిస్తున్నాము, కాబట్టి వారి కొడుకు, కోడలు అక్కడ వెయిట్ చేస్తున్నారని ఆ పది నెలల పాపను కిడ్నాప్ చేశారు. ఆ దుండగుడి ఆచూకీని ఇప్పటివరకు అంటే 24 గంటలు గడిచినప్పటికీ చర్యలు చేపట్టనందున మేం గౌరవ హోంశాఖా మంత్రిగారిని కోరేదేమంటే వెనువెంటనే ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఆ పేద కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీధర్‌బాబు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తగు చర్యల నిమిత్తం సంబంధిత శాఖా మంత్రి గారికి పంపించడం జరుగుతుంది.

جناب ٹی۔ راجا سنگھ (JANAB T. RAJA SINGH, GOSHAMAHAL CONSTITUENCY):

اسپیکر صاحب! میرا یہ مسئلہ بی سی منسٹر صاحب سے متعلق ہے۔ میرے حلقہ اسمبلی میں یادو اہیر سماج کے لوگ بہت بڑی تعداد میں رہتے ہیں جن میں بہت سارے غریب لوگ بھی ہیں۔ میں نے کئی بار اس مسئلہ کو اسمبلی میں اٹھایا۔ 2018ء سے پہلے سی ایم صاحب نے بی سی قائدین کی ایک میٹنگ بلائی تھی۔ اس وقت بھی میں نے سی ایم صاحب کے علم میں یہ بات لائی تھی تو سی ایم صاحب نے بہت ہی اچھے الفاظ میں کہا تھا کہ یادو اہیر سماج کو میں جانتا ہوں جن کے نام سے گولی گوڑہ ہے۔ بہت ہی جلد ان کو بی سی میں شامل کیا جائے گا اور ان تمام لوگوں کو کسی قسم کی کوئی پریشانی نہ ہو۔ اس طریقہ سے ہم ان کا تعاون کریں گے۔ سی ایم صاحب کا یہ وعدہ تھا۔ تو میں ہمارے بی سی منسٹر صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ اس سماج کو بی سی میں شامل کرنے کے لئے اقدامات کئے جائیں۔ یہ میں گزارش کرنا چاہتا ہوں۔

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు రాజాసింగ్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. అవి పరిశీలనలో ఉన్నట్లుగా నాకు కూడా సమాచారం ఉన్నది. ఏది ఏమైనా తగు చర్యల నిమిత్తం సంబంధిత శాఖా మంత్రి గారికి పంపించడం జరుగుతుంది.

శ్రీ కోరుకంటి చందర్:- అధ్యక్షా, దేశంలో ఎక్కడా విద్యుత్తు ఉత్పత్తి కాకముందు రామగుండంలో విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభమై ఆనాడు భాగ్యనగరానికి విద్యుత్తును అందించిన రామగుండం నియోజకవర్గంలో గతంలో 1990 సంవత్సరంలో 'ఏ' పవర్ హౌస్‌ను మూసివేయగా ఈ మధ్యకాలంలో 'బి' పవర్ హౌస్ కూడా పూర్తిగా మూసివేయడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వాళ్లు ప్రత్యేకంగా దానిని సర్వే చేయడానికి వచ్చినప్పుడు ప్రత్యక్షంగా మా పరిశ్రమల శాఖా మంత్రిగారు మరియు మేమందరం కలిసి మళ్లీ రామగుండానికి ప్రత్యేకమైన వెలుగులు రావాలని పెద్దఎత్తున పాదయాత్ర చేశాము. దాని కోసం కేటీఆర్ గారిని కలిసిన సందర్భంలో వారు ప్రత్యక్షమైన చొరవ తీసుకొని 7 సంవత్సరాలు పొడిగించడానికి వారితో మాట్లాడి, గౌరవ ఎంపీ గారు నేను వెళ్లి పొడిగించినందుకు కేటీఆర్ గారికి ఈ సందర్భంగా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ, 'ఏ' పవర్‌హౌస్ గత 30 సంవత్సరాల క్రితమే మూసివేయబడింది. అక్కడ బిపిఎల్ పవర్ ప్లాంటును ఏర్పాటు చేస్తామని 18వేల ఎకరాల భూసేకరణ చేయగా 1200 మంది భూ నిర్వాసితులు రోడ్డుమీద పడ్డారు. అందువల్ల అక్కడ కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నది. ఎందుకంటే అక్కడ నీళ్లు, కరెంటు వంటి అన్ని రకాల వసౌలిక సదుపాయాలున్నాయి. మా దగ్గర అంతర్గామి స్పిన్నింగ్ మిల్లులో 500 ఎకరాల భూమి ఉన్నది. కాబట్టి తప్పనిసరిగా కేటీఆర్ గారు దానిని ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించి నిరుద్యోగులైన మా ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ గారు రామగుండం ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ మరియు పరిశ్రమల ఏర్పాటు గురించి ప్రస్తావించారు. సదరు అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పనిసరిగా పరిశీలిస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, గిరిజనులు పోడు భూములకు సంబంధించి గానీ అవాక్యూ ప్రాపర్టీల గురించి గానీ ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గురించి నేను తిరుమల్‌రెడ్డి సాగర్, త్రిపురారం మండలాలలో చాలాసార్లు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. ఈ గిరిజనులు కనీసం రైతుబీమా, ఇతర బ్యాంకు సౌకర్యాల వంటివి పొందలేకపోతున్నారు. దయచేసి ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు నోముల నర్సింహయ్య గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ షకీల్ ఆమీర్ మహమ్మద్:- అధ్యక్షా, మా బోధన్ నియోజకవర్గంలో సెనగల పంట ఉత్పత్తి చాలా పెద్దఎత్తున

ఉన్నది. మన ప్రభుత్వం ఈ సెనగలకు మంచి ధర కల్పిస్తూ సుమారు రూ.4,850లకు క్వింటాలు చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. కానీ ఒక ముఖ్యమైన అంశమేమంటే 5 గుంటలు ఒక ఎకరానికి పరిమితం చేశారు. అలాగే అయిదెకరాలు ఒక రైతుకు అనే కటాఫ్ పెట్టినందుకు రైతులకు చాలా ఇబ్బందిగా ఉన్నది. దయచేసి గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి గారికి నా విజ్ఞప్తి ఏమిటంటే 5 గుంటలు, ఒక ఎకరం అనే దానిని మినిమం 8 గుంటలు, ఒక ఎకరం చేయాలని విజ్ఞప్తి చేయడమే కాకుండా ఒక రైతుకు 5 ఎకరాల కటాఫ్‌ను ఎత్తివేసి ఫ్లెక్సిబుల్‌గా సెనగలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు షకీల్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

11.50 ఉ. **శ్రీ చెన్నమనేని రమేష్**:- అధ్యక్షా, పెద్ద, పెద్ద నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ క్రమంలో అక్కడ ముంపుకు గురైనటువంటి గ్రామాల ప్రజలకు ఆయా ప్రాజెక్టుల్లో ఉత్పత్తి అయ్యేటువంటి చేపల సంపదపైన హక్కులు ఇవ్వాలనే అంశంపై ప్రభుత్వం ఇదివరకే ఒక నిర్ణయం తీసుకున్నది. ఉదాహరణకు రాజన్న-సిరిసిల్ల జిల్లా పరిధిలోని మిడ్‌మానేరు జలాశయం క్రింద 15 ముంపు గ్రామాలు ఉన్నాయి. అదేవిధంగా కోనరావుపేట మండలంలోని మలకపేట రిజర్వాయర్‌కు సంబంధించిన ముంపు గ్రామాలున్నాయి. ఈ రెండు జలాశయాలు దాదాపు ఒకటి 25టిఎంసిలు, మరొకటి 3టిఎంసిల నీటి కెపాసిటిని కలిగి ఉన్నాయి. ఈ జలాశయాల్లోని చేపల పెంపకం హక్కులను అక్కడ ముంపుకు గురైనటువంటి ప్రజలకు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. ఇప్పుడు ఆ రెండు జలాశయాల్లో నీరు రావడంతో చుట్టుప్రక్కల ఉన్నటువంటి గ్రామాల్లో వ్యవసాయ కార్యక్రమాలు జోరుగా ఊపందుకున్నాయి. దాంతోపాటుగా ఆ జలాశయాల్లో చేప పిల్లల పెంపకం కూడా ప్రారంభమైంది.

కాబట్టి, సంబంధిత జలాశయాల క్రింద ముంపుకు గురైనటువంటి గ్రామాల ప్రజలందరినీ ఒక సొసైటీగా చేసి వారికి చేపల సంపదపైన హక్కులు కల్పించే విధంగా ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకొని అక్కడి ప్రజల ఉపాధి కల్పనకు కృషి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు తెలియజేసిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి వర్యులకు వెంటనే తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ జి. జైపాల్ యాదవ్:- అధ్యక్షా, మా ప్రాంతంలో మొదటి విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సుమారు 3,60,000 కుటుంబాలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా లాటరి పద్ధతిలో సుమారు 50 శాతం మందికి పంపిణీ చేయగా, మిగతా 50 శాతం మంది మిగిలిపోవడం జరిగింది. మొదటిసారి పంపిణీ చేసిన గొర్రెపిల్లల ద్వారా సుమారు 70 లక్షల గొర్రెపిల్లల ఉత్పత్తి అయ్యాయి. వాటివల్ల సుమారు రూ.3,200 కోట్ల ఆదాయం వచ్చింది. కాబట్టి ఇప్పుడు మిగతా యాభై శాతం మంది లబ్ధిదారులు రెండవ విడత గొర్రెల పంపిణీ కొరకు ఎదురు చూస్తున్నారు. కాబట్టి, రెండవ విడత గొర్రెల పంపిణీని వెంటనే చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రెండవ విడత పంపిణీకి కావలసిన నిధులు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇస్తే, దానికి సంబంధించిన నిధులు NCDC (National Co-operative Development Corporation) ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది. దయచేసి ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు దృష్టిలో పెట్టుకొని రెండవ విడతగా మిగిలిపోయినటువంటి మిగతా 3,60,000 కుటుంబాలకు గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, ఈ భారతదేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయనటువంటిది మన ముఖ్యమంత్రి గారు ఆ వర్గానికి చేయడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన

అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సదరు అంశాన్ని సంబంధిత మంత్రివర్యులకు తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ కె. రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, నా నియోజక వర్గంలోని ఉదయ సముద్రం ప్రాజెక్టు 2004లో ప్రారంభించబడింది. ఈ ప్రాజెక్టు పనులు 90 శాతం ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు ద్వారా మునుగోడు నియోజకవర్గంలోని 50 వేల ఎకరాలకు, నకిరేకల్ నియోజకవర్గంలోని 50 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. రిజర్వాయర్ పనులు పూర్తయ్యాయి, టన్నెల్ పనులు పూర్తి కావాల్సి ఉంది. కెనాల్స్‌కి సంబంధించి కూడా కొంత ల్యాండ్ అక్విజిషన్ చేయాల్సి ఉంది. టన్నెల్ లైనింగ్ పనులు కూడా దాదాపు ఏడు నుండి ఎనిమిది కిలోమీటర్ల వరకు పూర్తయింది. కేవలం రెండున్నర నుండి మూడు కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల కాంట్రాక్టర్ పారిపోయాడు. కాబట్టి, దయచేసి ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని ఈ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ శానంపూడి సైదిరెడ్డి:- అధ్యక్షా, మొట్టమొదటిసారి నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్నటువంటి ఈ సభలోకి నేను రావడం నేను చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నాను. ముందుగా పులిచింతల ప్రాజెక్టు గురించి మాట్లాడాలని అనుకుంటున్నాను. నా నియోజకవర్గంలోని దాదాపు 13 గ్రామాలు పులిచింతల ప్రాజెక్టు క్రింద ముంపునకు గురయ్యాయి, అందులో నా స్వంత గ్రామం కూడా ఒకటి. లేబర్ పేమెంట్స్ విషయంలో గానీ, ఇళ్లకు అందించిన పేమెంట్స్ గానీ ఆంధ్ర ప్రాంతం కంటే కూడా ప్రస్తుత మన రాష్ట్ర భూభాగంలో ఉన్నటువంటి ప్రాంతాలకు తక్కువ పేమెంట్స్ చేయడం జరిగింది. ఇలా గత ప్రభుత్వాల వివక్షవల్ల మేము చాలా రకాల వివక్షలకు గురవ్వడం జరిగింది. ఈ మధ్య కాలంలో పులిచింతల ప్రాజెక్టులో 45టిఎంసిల నీటిని నిల్వ చేయగా, అదనంగా దాదాపు 100 ఎకరాలు ముంపుకు గురి కావడం జరిగింది. అలాగే అప్పుడు ఐదు వేల ఇళ్లకు దాదాపు ఒక్కో ఇంటికి అరవై ఐదు వేల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ, అవి కూడా ఇంతవరకు అందలేదు. పులిచింతల ప్రాజెక్టుకు సంబంధించి ఇలాంటి సమస్యలు ఇంకా చాలా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పులిచింతల ప్రాజెక్టు నిర్వాసితుల కొరకు సంబంధిత మంత్రివర్యులు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారికి నివేదించబడుతుంది.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN, KARWAN CONSTITUENCY):

اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ پچھلے کئی سالوں سے میرے حلقہ کاروان میں فوجیوں کی زیادتیوں کی وجہ سے عوام کو تکالیف کا سامنا کرنا پڑ رہا ہے۔ میں نے اس ایوان میں کئی مرتبہ اس مسئلہ کو اٹھایا اور حکومت کے اعلیٰ عہدیداروں کے علم میں یہ بات لائی۔ سابقہ فوجی ملازمین فوج میں خدمات انجام دینے کے بعد ریٹائرڈ ہوئے ہیں۔ ان کے ملٹری کوارٹرس کو باقاعدہ بنانے کے لئے کئی مرتبہ نمائندگی کی گئی۔ لنگر حوض کے علاقہ میں ایک مسلم قبرستان ہے۔ 2007ء میں ہمارے حیدرآباد کے ایم پی جناب بیرسٹر اسد الدین اویسی صاحب نے ڈیفنس کے اعلیٰ عہدیداروں اور ریاستی حکومت کے عہدیداروں سے بات کرکے مسلم قبرستان کے لئے پانچ ایکڑ زمین مہیا کی تھی۔ لیکن ایک مہینہ پہلے فوج کے سپاہیوں نے وہاں پر آکر اور دوبارہ سروے کروا کر دو ایکڑ زمین پر قبضہ کرلیا جس میں مسلمانوں کی قبریں بھی ہیں۔ اس مقام پر وہ تعمیراتی سرگرمیاں انجام دے رہے ہیں۔ یہ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہ رہا ہوں۔

اسی طرح سات گنبد کے سامنے قلی قطب شاہ نگر کے نام سے ایک مسلم علاقہ ہے۔ بستی والوں کے لئے وہ آنے جانے کا راستہ ہے۔ اس راستہ کو بند کردیا گیا۔ اس کے لئے بھی میں نے حکومت اور موجودہ کلکٹر میڈم سے بھی نمائندگی کی۔ اس کے علاوہ کئی علاقہ جات جیسے حکیم پیٹ، گولکنڈہ، رام دیو گوڑہ، ابراہیم باغ وغیرہ جو آرمی کے علاقے ہیں، وہاں پر اگر لوگ کچھ تعمیراتی کام کرنا چاہتے ہیں تو ان کو کافی تکالیف کا سامنا کرنا پڑ رہا ہے۔ میں نے آپ کے ذریعہ کئی مرتبہ اس جانب حکومت کو توجہ دلائی ہے۔ میں پھر ایک بار حکومت کو یہ بتانا چاہ رہا ہوں۔

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు తెలియజేసిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యల నిమిత్తం సంబంధిత మంత్రివర్యులకు పంపించడం జరుగుతుంది.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి:- అధ్యక్షా, నా నియోజకవర్గంలో చేర్యాల మరియు జనగామ రెండు మున్సిపాలిటీలు ఉన్నాయి. జనగామ మున్సిపాలిటీకి TUFIDC - Telangana Urban Finance Infrastructure Development Corporation Limited ద్వారా నిధులు ఇవ్వడం జరిగింది. చేర్యాల ఒకప్పుడు నియోజకవర్గం హెడ్‌క్వార్టర్‌గా ఉండేది. తదుపరి ఇరవై, ముప్పై సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీ అయింది. తదనంతరం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత మళ్లీ మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. కానీ ఈ చేర్యాల మున్సిపాలిటీకి ఫండ్స్ ఏమీ రాలేదు. కాబట్టి, దయచేసి ఈ చేర్యాల మున్సిపాలిటీకి తగినన్ని నిధులు కేటాయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు మున్సిపాలిటీ నిధుల కొరకు అడిగారు. తప్పకుండా పరిశీలిస్తాము.

12.00 మ. **శ్రీ సోలిపేట రామలింగారెడ్డి:-** అధ్యక్షా, మా దుబ్బాక ప్రాంతం నూటికి నూరు శాతం వ్యవసాయ ఆధారిత ప్రాంతం. ఇక్కడ చాలామంది మహిళలు బీడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. అయితే నేడు బీడీ పరిశ్రమ సంక్షోభంలో ఉంది. అందువల్ల ఉపాధి అవకాశాలు కూడా దొరకడం లేదు. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గౌరవనీయులైన పరిశ్రమల శాఖ మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే మా ప్రాంతంలో ప్రజలకు ఉపాధి కల్పించడానికి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పే ప్రయత్నం చేస్తే ఈ ప్రాంతంలో ఉండే వేలాదిమంది మహిళలకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి కాబట్టి, మంత్రిగారు ఈ విషయాన్ని సానుకూలంగాపరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ సి. మల్లారెడ్డి:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకుంటాము.

డా. ఎమ్. ఆనంద్:- మా వికారాబాద్ నియోజకవర్గం హైదరాబాద్‌కి చాలా దగ్గరలో ఉంటుంది. అయినప్పటికీ మా ప్రాంతం చాలా వెనుకబడి ఉంది. దేవాదాయ శాఖ మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే మన ముఖ్యమంత్రిగారు భద్రాద్రి దేవాలయాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. చాలా సంతోషం. అదే విధంగా మా వికారాబాద్‌లో అనంతగిరిలో అనంత పద్మనాభ స్వామి దేవాలయం ఉంది. వారాంతపు సెలవుల్లో చాలామంది పర్యాటకులు అక్కడికి వస్తూ ఉంటారు. కాబట్టి ఈ అనంతగిరి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి:- గౌరవ శాసన సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలిస్తాము.

శ్రీ జి. విఠల్‌రెడ్డి:- రెండు నెలల క్రితం మా భైంసాలో అల్లర్లు జరగడం వల్ల ఇరుగ్గాలకు భారీగా నష్టం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు తక్షణ చర్యలు తీసుకుని, పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే ఈ అల్లర్లలో నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇప్పించాలని, అదే విధంగా వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను కూడా మంజూరు చేయించాలని కోరుతున్నాను. ఈ విషయంలో త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుంది.

ANNOUNCEMENT

MR. SPEAKER:- I am to announce to the House that Cut Motions to the Demands for Grants for the Budget 2020-21 will be received upto 2 PM tomorrow i.e. the 12th March, 2020.

సంతాప ప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్:- ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ సూర్యదేవర వెంకటలక్ష్మీ నరసింహారావుగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ సూర్యదేవర వెంకటలక్ష్మీనరసింహారావుగారు 1985 నుండి 1989 వరకు బాన్సువాడ శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు వరంగల్ రీజియన్ ఆర్టీసి ఛైర్మన్‌గా పనిచేశారు. స్వర్గీయ నందమూరి తారకరామారావుగారికి అత్యంత సన్నిహితుడిగా మంచిపేరు తెచ్చుకున్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి ఎంతో కృషిచేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2019 సెప్టెంబర్ 25వ తేదీన మరణించారు. వీరి వయసు 87 సంవత్సరాలు.

వరంగల్ జిల్లాలోని శాయంపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు శ్రీ మాదాటి నర్సింహారెడ్డిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ మాదాటి నర్సింహారెడ్డి గారు 1985 నుండి 1989 వరకు మరియు 1989 నుండి 1994 వరకు శాయంపేట శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 1962లో సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన వీరు 1970లో పరకాల సమితి అధ్యక్షుడిగా, 1981లో జిల్లా పరిషత్తు అధ్యక్షుడిగా పనిచేశారు. స్వర్గీయ శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి మరియు శ్రీ కోట్ల విజయభాస్కర్‌రెడ్డిగార్ల మంత్రివర్గంలో పురపాలక శాఖ మంత్రిగా పనిచేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2019 అక్టోబర్ 10వ తేదీన మరణించారు. వీరి వయసు 88 సంవత్సరాలు.

నల్గొండ జిల్లాలోని చలకుర్తి శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ గుండెబోయిన రామ్మూర్తి యాదవ్‌గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ గుండెబోయిన రామ్మూర్తియాదవ్‌గారు 1994 నుండి 1999 వరకు చలకుర్తి శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2019 అక్టోబర్ 12వ తేదీన మరణించారు. వీరి వయసు 72 సంవత్సరాలు.

నల్గొండ జిల్లాలోని రామన్నపేట శాసన సభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ గుర్రం యాదగిరి రెడ్డిగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ గుర్రం యాదగిరిరెడ్డి గారు 1985 నుండి 1989 వరకు, 1989 నుండి 1994 వరకు మరియు 1994 నుండి 1999 వరుసగా రామన్నపేట శాసనసభ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు చిన్నవయసులోనే సాయుధ పోరాటం వైపు ఆకర్షితులయ్యారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2019 నవంబర్ 22వ తేదీన మరణించారు. వీరి వయసు 88 సంవత్సరాలు.

కరీంనగర్ జిల్లాలోని మేడారం శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ మాలం మల్లేశం గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

(Then the House observed two minutes silence Nemcon)

MR. SPEAKER:- Now, tea-break for 15 minutes.

(Then the House was adjourned at 12.11 PM for 15 minutes)

12.30 మ. (The House re-assembled at 12.33 PM)
(Hon'ble Speaker in the Chair)

MR. SPEAKER:- Please resume your seats. Now, General Discussion on the Annual Financial Statement (Budget) for the year 2020-21.

I request Sri Akbaruddin Owaisi garu to please initiate the General Discussion on the Budget.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANGUTTA):- Hon'ble Speaker Sir,

I take this opportunity to speak on the Telangana State Budget presented by the Hon'ble Finance Minister Saab Sri T. Harish Rao on Sunday, the 8th March, 2020.

Sir, in the present Economic Slow-down and the falling GDP of the country and the challenges, which the Nation is facing, particularly when we see the industrial sector, the Industrial Growth is coming to a grinding halt. I would also see the rupee value is falling and many industries are closing down. In this challenging situation and scenario, the State of Telangana is not only facing these challenges bravely, but I would say that this Budget is a very realistic Budget presented by the Hon'ble Finance Minister Saab. At the same time, I have a few doubts and few concerns of my own, which I am sure, the Hon'ble Finance Minister Saab will clear them while giving reply to the discussion.

Hon'ble Speaker Sir, it is pretty clear that the actual Central devolutions and Grants of the State, particularly for Telangana have been much below what the State has been anticipating in the last six years. All the States including our own State have been hoping for a better Central devolutions of Funds and Grants in 5 years' period from 2020-21 to 2024-25 from the 15th Finance Commission. Our expectations have not been up to what we had expected. Sir, while seeking to table its Final Report later in 2020, the 15th Finance Commission gave its Interim Report for the Financial Year 2020-21 reducing the quantum of vertical devolutions – Central Taxes devolutions from 42 to 41 per cent. The 15th Finance Commission also reduced the quantum of horizontal devolutions (Central Grants-in-aid by changing the criteria and weightage for such devolution. Consequently, the 15th Finance Commission reduced inter-se share of Telangana State from 2.44 per cent to 2.13 percent during the 2020-21 Financial Year. As a result, the Central Transfers on account of devolutions and Grants are getting reduced substantially for Telangana State in the coming Financial Year. However, the 15th Finance Commission's Interim Report recommended for special grants for the States including Telangana to make sure for the shortfall due to decline in the quantum of tax devolutions and revenue deficit Grants compared to previous year.

Hon'ble Speaker Sir, when I go through the Union Budget, the Union Budget has given us a raw deal. I would say, the reason is that the Union Budget for 2020-21 presented by the Hon'ble Finance Minister Mrs. Nirmala Sitaraman on 29th February has been a big disappointment for the Telangana State as the Hon'ble Chief Minister Sri K. Chandrasekhar Rao has stated in his reaction. Sir, we firmly support the Hon'ble Chief Minister's assertion that the Central Government has shown discrimination against our State by imposing severe cuts on Central Funds to be released to the State. We express our disappointment that there is not even a whisper by 15th Finance Commission in its Interim Report on our State's request for special allocations to Telangana for Mission Bhagiratha and Mission Kakatiya as well as for Capital and Maintenance Grants for Kaleswaram Project by granting National Project Status.

Sir, the Telangana Budget in Brief, Volume VI shows that the State's share of Central Taxes anticipated has come down from Rs.18,561.00 crores in the year 2018-19 to Rs.16,727.00 crores in the year 2020-21 showing a decrease of Rs.2,284.00 crores. However, the Central Grants-in-Aid is expected to go up from Rs.8,178.00 crores in 2018-19 to Rs.10,525.00 crores in 2020-21, showing an increase of Rs.2347.00 crores. The State's share of Central Taxes and Grants is set to raise marginally from Rs.26,739.00 crores in 2018-19 to Rs.27,252.00 crores in 2020-21 showing an increase of only Rs.513.00 crores, though the State has been anticipating much more higher quantum of Central Funds.

12.40 మ. Hon'ble Speaker Sir, I would also like to brief on the economic slowdown impact on Telangana State. The overall economic slowdown gripping the Indian economy is an open fact now and this has begun to impact Telangana State very adversely as acknowledged by the Government in both the Governor's Address as well as in the Finance Minister Saab's Budget speech.

The growth of State's own revenues has come down substantially to only 6.3% during

the current financial year till February end and this is causing a shortfall in estimated budgetary expenditure during 2019-2020.

Similarly, the Gross State Domestic Product (GSDP) estimated at Rs. 9,69,904/- Crores in 2019-2020, indicating a growth of 12.6 % compared to 14.3 % in 2018-19, as a result of economic slowdown in the country. Sir, I would say that it is an achievement for the State of Telangana. In spite of the economic slowdown we are able to reach these figures. It is a consolation that the decline in GSDP Growth Rate is much lower than the free fall in National GDP in the current year and this has enabled Telangana to withstand the shocks of the economic slowdown across the country.

The Finance Minister Saab has expressed confidence that the Telangana State would not only overcome the difficult economic situation but will also keep up the growth momentum to continue the developmental projects and welfare schemes in the State. Harish Rao Saab has also pointed out that the shortfall in central funds will be overcome with the State's own revenues.

Speaker Sir, another point is about the bus fares and power tariff hike. The Chief Minister Saab has also indicated that apart from the hike in bus fares affected after the recent RTC strike, the power tariffs will also be hiked and other State tax rates may also be increased. Sir, the bus fare hike became inevitable after the RTC staff strike plunged its public utility into a financial mess and KCR Saab has announced a major revival package for RTC and proposed an assistance of Rs.1,000/- Crores in the next financial year.

Thanks to the initiative taken by the Chief Minister Saab. The power sector has made rapid strides in the State and from perennial power cuts in 2014, the State is power surplus now with the massive step up in installed power generation capacity and per capita electricity consumption in the country.

For the last five years there have been no power tariff hikes in the State for all the categories of the consumers as the State had provided higher outlays for subsidy to the power utilities for free power supply to farmers and subsidized power tariffs for the domestic consumers.

I would request KCR Saab to ensure that the domestic consumers are not subjected to any substantial hike in the power tariffs from the next financial year and the proposed increase is commensurate with the paying capacity of the commercial and industrial consumers.

Now, I would like to go on massive resource mobilization. Hon'ble Speaker Sir, the detailed estimates of revenue and receipts contained in Volume-2 shows the massive additional resource mobilization being contemplated in the State.

State's own tax and non-tax revenues are estimated to go up from Rs.74,681/- Crores in 2018-19 to Rs.1,15,900/- Crores in the year 2020-2021 duly showing a massive increase of Rs.41,219/- Crores. Much of the additional revenues will come from the stamps and registrations, non agricultural land assessment, professional tax, state excise, VAT on liquor & petroleum products and motor vehicle taxes. So, we hear that the market values of lands and properties are going to be revised substantially along with the registration fees and stamps duty that would fetch revenues of Rs. 10,000/- Crores in the year 2020-21.

Sir, I would like to caution the Government that treating real estate sector as a golden goose may turn out to be counter productive because this sector is witnessing a slump everywhere in the country and it is booming only in Telangana.

అదే విధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్రంలో అత్యధికంగా వరిని పండించడం జరిగింది. రేపు రాబోయే రెండవ పంటలో కూడా చాలా అధిక మొత్తంలో దిగుబడులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి, ఇప్పటికే ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇదొక మంచి శుభపరిణామం. రాబోయే రోజులలో అధిక మొత్తంలో రాబోయే వ్యవసాయ ఉత్పత్తులను క్లియర్ చేయడానికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను కూడా నెలకొల్పుతామని చెప్పడం జరిగింది. అందుకొరకు ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. మన ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా ఎగుమతి చేయవలసిన అవసరం ఉంది. భవిష్యత్తులో మరిన్ని పంటలు వచ్చే అవకాశం ఉంది. నీటి లభ్యత ఎప్పుడైతే బాగా ఉంటుందో, అప్పుడు పంటల దిగుబడి అధికంగా ఉంటుంది. అందుకని ప్రభుత్వం రైతులకు అండగా నిలబడి, వారిని ముందుకు తీసుకుపోవాలని కోరుతున్నాను.

1.50 మ. వ్యవసాయ రంగానికి అందించే విద్యుత్తు విషయంలో ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రం విడిపోతుందన్నప్పుడు, తెలంగాణ రాష్ట్రం విడిపోతే మీ రాష్ట్రపరిస్థితి ఏమిటి, మీ బోర్లు ఏ విధంగా నడుస్తాయి, మీ వ్యవసాయం ఏ విధంగా ఉంటుంది, అసలు విడిపోవద్దని ఆనాటి సీమాంధ్రప్రదేశ్‌లో ఉన్న నాయకులంతా మాట్లాడారు. రాష్ట్రం విడిపోయిన తరువాత కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులకు అన్యాయం జరగదని మేము ఆనాడు చెప్పాము. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంత విద్యుత్తు ఖర్చు అయ్యేదో, అంతకంటే ఎక్కువ విద్యుత్తు నేటి తెలంగాణ రాష్ట్రంలో ఖర్చు అవుతున్నప్పటికీ, ఒక్క గంట కాదు, ఒక్క నిమిషం కూడా విద్యుత్తు అంతరాయం లేకుండా 24 గంటల విద్యుత్తును అందించే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు చర్యలు చేపట్టారు. గతంలో కొన్ని పరిశ్రమలకు మాత్రమే 24 గంటల విద్యుత్తును అందించేవారు. కానీ, ఈనాడు గృహావసరాలకు, వ్యవసాయ బావుల వద్ద, పరిశ్రమల వద్ద

కూడా 24 గంటల విద్యుత్తును అందించడం జరుగుతుందనేది గొప్ప మార్పుగా మనం చెప్పుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ఆరు సంవత్సరాల కాలంలోనే ఎన్నో అద్భుతాలను సృష్టించి వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్తు తదితర రంగాల్లో గొప్ప పురోగతిని సాధించామని చెప్పడానికి గర్విస్తున్నాను.

నీటిపారుదల రంగానికి రూ.11 వేల కోట్లు, రైతుబంధు పథకానికి రూ.14వేల కోట్లు, రైతుల రుణాల మాఫీకి రూ.6,500కోట్లు, విద్యుత్తు రంగానికి రూ.10,500కోట్లు ఈ విధంగా ప్రతి రంగానికి నిధులు కేటాయించడనేది మంచి ఆలోచనగా నేను భావిస్తున్నాను. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికైన సర్పంచ్‌లు ఏ విధంగా ఉండేవారంటే, దసరా లేక సద్దుల పండుగ వచ్చినప్పుడు మాత్రమే పాడైపోయిన బల్బులు మార్పించి కొత్త బల్బులు అమర్చడం, పండుగ వచ్చినప్పుడు మాత్రమే పరిసరాలను శుభ్రం చేయించడం చేసేవారు. కానీ, ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజల జీవన స్థితిగతుల్లో మార్పు రావాలి. పల్లెల్లో జీవిస్తున్న ప్రజలు విశ్వాసంతో నివసించాలనే సంకల్పంతో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. సర్పంచ్‌లు ఎన్నికైన తరువాత పల్లె ప్రగతి కార్యక్రమాన్ని అప్పగించి ప్రతి నెల నిధులు అందించడం, అందించిన నిధులను సక్రమంగా ఖర్చు చేసే విధంగా నియంత్రణ కార్యక్రమాలు చేపట్టడం వంటివి జరుగుతున్నాయి.

గతంలో నీళ్లకు సంబంధించి చాలా ఇబ్బందులు ఉండేవి. కానీ, రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ఉండడం వలన ఎక్కడా మంచినీటికి బిందెలు పట్టుకుని ఇబ్బందులు పడే పరిస్థితులు లేవు. గ్రామాల్లో పారిశుధ్యం జరుగుతోంది. గ్రామ పంచాయతీ సిబ్బందికి గౌరవప్రదంగా రూ.8500 వేతనాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది. గ్రామాల స్థితిగతులు మారుతున్నాయి. గ్రామాల్లో నివసించే వారందరూ ఒక నమ్మకంతో, ఆత్మ విశ్వాసంతో బ్రతికే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నది. గ్రామాల అభివృద్ధిలో భాగంగా గ్రామాల్లో ఉండే సిసి. రోడ్లకు రూ.600కోట్లు, గ్రామాల అభివృద్ధికి రూ.14వేలకోట్లు 2020-21 బడ్జెట్‌లో కేటాయించడం వలన రాబోయే కాలంలో గ్రామాల స్థితిగతులు మారతాయని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలియజేస్తున్నాను. మొన్ననే మున్సిపల్ ఎన్నికలు జరిగిన తరువాత కౌన్సిలర్లందరూ రెండు నెలలు విశ్రమిద్దామని అనుకున్నారు. కానీ, ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి స్ఫూర్తితో ముఖ్యమంత్రిగారు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గారు, అందరూ ఆలోచించి పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగింది.

నా నియోజకవర్గమైన భూపాలపల్లి మున్సిపాలిటీ ఏరియాలో పేరుకుపోయిన చెత్త అంతా పది రోజుల వ్యవధిలోనే శుభ్రం చేయడం, కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, ఛైర్మన్లు అందరూ గ్రామ మున్సిపాలిటీలో ఉన్న పారిశుధ్యం మరియు మిగిలిన పనుల గురించి రాబోయే ఆరు నెలల్లో ఏం చేయాలి, రాబోయే సంవత్సరంలో ఏం చేయాలి, రాబోయే ఐదు సంవత్సరాల్లో ఏ రకంగా మున్సిపాలిటీలను సుందరీకరణ చేయాలనే విషయంలో ఒక ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను తయారు చేసుకుని ఆ రకంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖకు కూడా పెద్ద మొత్తంలో నిధులను కేటాయించడం జరిగింది. గతంలో శాఖ మాత్రమే ఉండేది ఆ శాఖకు నిధులు మాత్రం ఉండేవి కాదు. మున్సిపాలిటీల ద్వారా వచ్చిన చాలీ చాలని నిధులతో అభివృద్ధి జరిగితే జరిగినట్టు, లేకపోతే లేనట్టుగా ఉండేది. కానీ, ఈరోజు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ద్వారా చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు పెట్టడం ద్వారా పట్టణాల స్థితిగతులు కూడా మారబోతున్నాయి.

దినాదినాభివృద్ధి చెందుతున్న నగరాల జాబితాలో వరంగల్ జిల్లా మొదటి వరుసలో ఉన్నదని నేను వరంగల్ జిల్లా వాసిగా గర్వంగా చెబుతున్నాను. వరంగల్ జిల్లాను మరింత వేగవంతంగా అభివృద్ధి చేయడానికి ఈ మధ్య కాలంలో ఐ.టి. మంత్రిగారు వరంగల్ జిల్లాకు వచ్చి, ఐ.టి.సెక్టార్‌ను అభివృద్ధి చేయాలి, తద్వారా వరంగల్ జిల్లా అభివృద్ధి చెందుతుందని భావించి టెక్ మహీంద్రా వంటి పెద్ద పెద్ద ఐ.టి. కంపెనీలకు వరంగల్ జిల్లాకు పరిచయం చేయడం జరిగింది. దీని ద్వారా వరంగల్ జిల్లాలో నివసించే నిరుద్యోగ

యువత ఉద్యోగావకాశాలు పొందడానికి ఈ కంపెనీలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేస్తున్నాను.

ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎంత వరకు అమలు అయ్యాయని చాలా మంది విమర్శకులు మాట్లాడుతుంటారు. హామీల అమలు విషయంలో 57 సంవత్సరాలకు పెన్షన్ ఇస్తామని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఏ ప్రభుత్వమైన ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ముందుకు వస్తుంది. కానీ, మున్సిపల్, పంచాయతీరాజ్, సర్పంచ్, కో–ఆపరేటివ్ తదితర ఎన్నికలన్నీ ముగిసిన తరువాత కూడా ప్రభుత్వానికి ఉండే పట్టుదలతో 57 సంవత్సరాలు నిండిన పేదవారికి పెన్షన్ ఇస్తామని 2020–21 బడ్జెట్‌లో ప్రతిపాతన పెట్టినందుకు ప్రభుత్వాధినేత కేసీఆర్ గారిని అభినందిస్తున్నాను. రూ.2016 పెన్షన్ అందించడమనేది మామూలు విషయం కాదు. ఒక పేదవాడికి, భర్త చనిపోయిన వితంతువుకు, వృద్ధాప్యంలో ఉన్న పేదవానికి ఎంతో గౌరవప్రదంగా పెన్షన్ ఇస్తోంది. ప్రభుత్వ ఉద్యోగికి ఏరకంగా ప్రతి నెల పెన్షన్ వస్తుందో ఆ రకంగా 57 సంవత్సరాలు నిండిన ప్రతి పేదవాడికి రూ.2016 పెన్షన్ అందించే విషయంలో కేసీఆర్ గారిని అభినందిస్తున్నాను. గతంలో కొడుకుల మీద, కోడళ్ల మీద ఆధారపడిన అత్తలకు కూడా ఆత్మవిశ్వాసం పెరిగింది. నువ్వు చూస్తే చూడు లేకపోతే నా పెద్ద కొడుకు కేసీఆర్ ఉన్నాడు బిడ్డా నీ సంగతి చెప్తా అనే పరిస్థితి రావడం అనేది నిజంగా అభినందించదగ్గ విషయం.

దళితులకు మూడు ఎకరాల భూమి అందజేయాలని ప్రభుత్వం భావించింది. కానీ, వ్యవసాయ రంగంలో, ముఖ్యంగా నీటిపారుదల రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా రైతులు ఎవరూ భూమిని విక్రయించడానికి ముందుకు రావడంలేదు. దాదాపు సంవత్సర కాలం నుండి నేను చాలా గ్రామాలు తిరుగి, పేద దళితులకు ఇవ్వడానికి ఎవరైనా భూమిని అమ్ముతారా అని రైతులను అడిగినప్పుడు, రైతులు ఏమన్నారంటే, ఇరిగేషన్ రంగం ద్వారా నీళ్లు, రైతుబంధు పథకం ద్వారా డబ్బులు వచ్చిన తరువాత భూమిని అమ్ముకోవాల్సిన అవసరమేముందని రైతులు అంటున్నారు.

ఎస్సీ, ఎస్టీలకు భూమి ఇవ్వలేకపోతే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఉపయోగించి ప్రత్యామ్నాయ పథకాల ద్వారా వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా చర్యలు చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారఖ్ విషయంలో ఎంత మంది వివాహితులు ఉన్నా వారందరికీ డబ్బులు చెల్లిస్తున్నారు. కానీ, కొంత ఆలస్యం జరుగుతోంది. రాబోయే రోజుల్లో పెళ్లి అయిన రెండు, మూడు నెలలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారఖ్ పథకం ద్వారా డబ్బులు చెల్లించినట్లైతే వారు కూడా గుర్తు పెట్టుకునే అవకాశం ఉంటుంది. వారికి ఇచ్చే మొత్తాన్ని ఏ విధంగానైనా ఇస్తున్నాం. కాబట్టి, కంచెం ముందుగా ఇస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

రాష్ట్ర స్థితిగతుల విషయంలోను, పారిశ్రామిక రంగాన్ని ముందుకు తీసుకెళ్లే విషయంలోను ప్రభుత్వం చాలా పెద్ద మనసుతో వ్యవహరిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారంటే దానికి ప్రధాన కారణం శాంతిభద్రతలు మరియు ఇక్కడ ఉండే మంచి వాతావరణం రెండూ ముఖ్య కారణాలని చెప్పుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి మాఫియా లేదు. తెలంగాణ రాష్ట్రంలోని పోలీసులు ఎంతో సమర్థవంతంగా పని చేస్తున్నారు.

2.00 మ. (Hon'ble Speaker in the Chair)

తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి నేరాలకు, ఘోరాలకు తావు లేకుండా ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే ఎలాంటి ఇబ్బంది ఉండదు కాబట్టి ఐ.టి. రంగం కానీ, ఫార్మా రంగం కానీ ప్రతి రంగంలో పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెడుతున్నారు. ప్రభుత్వం తీసుకుని వచ్చిన టిఎస్ ఐ–పాస్ వల్ల కానీ ఇతర మెరుగైన విధానాల వలన పారిశ్రామిక రంగం చాలా వేగవంతంగా ముందుకు పోతున్నది. దాని వల్ల చాలా మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కొరకు 2020–21 సంవత్సరానికి గాను ఆర్థిక శాఖామంత్రి హరీశ్‌రావుగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలు ఏ రంగాన్ని కూడా విస్మరించకుండా

వ్యవసాయరంగం, పారిశ్రామిక రంగం, ఉపాధి రంగం, సంక్షేమ రంగం అన్నీ రంగాల మీద దృష్టి పెట్టి చాలా పెద్దమొత్తంలో నిధులను కేటాయించడం జరిగింది. విద్యారంగం విషయంలో కూడా ప్రతి నియోజకవర్గంలో మంచి రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి, అందులో మంచి భోజన వసతి కూడా ఉన్నది. ప్రైవేటు పాఠశాలల్లో లక్షా, రెండు లక్షల రూపాయలు ఫీజులు చెల్లిస్తూ ఏలాంటి భోజనం, ఎలాంటి వాతావరణం ఉంటున్నదో, ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలల్లో కూడా అదే రకంగా ఉండడమనేది గొప్ప పరిణామంగా తెలియజేస్తూ, ఇదే పద్ధతిలో తెలంగాణ రాష్ట్రం బడ్జెట్‌తో ముందుకు పోయినట్లయితే రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో మొదటి వరుసలో ఉంటుందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదనే మాటను గుర్తు చేస్తున్నాను. ఈ బడ్జెట్ ద్వారా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో పురోగతి సాధిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, ఈ బడ్జెట్ విషయమై ఎలాంటి చర్చ లేకుండా, ఎలాంటి ఈకలు పీకకుండా ఏకకంఠంతో ఆమోదించాలని మీద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):- అధ్యక్షా, 2020-21వ సంవత్సరం బడ్జెట్‌కు సంబంధించి సాధారణ చర్చలో పాల్గొనటానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రెండవసారి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన అనేక హామీలకు సంబంధించిన అంశాలను అమలు చేయాలన్న ఆలోచనతో రాష్ట్రమంతా ఎదురుచూస్తున్న సందర్భంలో బడ్జెట్‌ను ఆర్థిక శాఖామాత్యులు హరీష్‌రావు గారు ప్రవేశపెట్టినందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రజానికానికి బడ్జెట్‌పైన కొన్ని ఆలోచనలు, అనుమానాలు చాలా పెద్దఎత్తున ఉన్నాయి. మీ ద్వారా ఆర్థికశాఖా మాత్యులు, ముఖ్యమంత్రిగారు ఈ అంశాలను తప్పనిసరిగా సభ దృష్టికి, రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకుని రావలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, ఆర్థికశాఖామాత్యులు గారు మాట్లాడుతూ, బడ్జెట్ అంటే అంకెలు, సంఖ్యలు కాదు, సామాజిక స్పృహతో కూడిన ఆలోచనతో పెడుతున్న బడ్జెట్ అని చెప్పారు. కొన్ని దశాబ్దాలు పాటు ఈ ప్రాంత ప్రజానీకం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి కొన్ని లక్ష్యాలు ఉన్నాయి. ఆ లక్ష్యాలు ఏవంటే, నిధులు, నీళ్లు ఈ ప్రాంతానికి సమృద్ధిగా అందరికి సమానంగా అందుబాటులోకి రావాలి. రెండవది, ఆత్మగౌరవంతో ఈ ప్రాంత ప్రజానీకం ఎదిగేటట్లుగా స్వపరిపాలనతో కూడినటువంటి ఇన్‌క్లూజివ్ గ్రోత్‌తో ఈ రాష్ట్రం ముందుకు పోవాలని కోరుకున్నారు. అటువంటి గ్రోత్‌లో ఎవరూ లెఫ్ట్ ఓవర్ కాకుండా అందరికి అందుబాటులోకి వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని ఆశించాము కానీ, ఆ ఆశ బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా కనపడడం లేదు.

ఉదాహరణకు, ఆర్థికశాఖామాత్యులుగారు మాట్లాడుతూ, దేశంలో ఆర్థిక మాంద్యం ఉంది, రెవెన్యూ గ్రోత్ అనుకున్నంతగా లేదు, ఇబ్బందిగా ఉన్నది, గత 5 సంవత్సరాల క్రితం 21.5శాతం గ్రోత్ ఉన్నది 12శాతానికి పడిపోయినది, మేము అనుకున్న స్థాయిలో ఈ గ్రోత్ లేదని చెప్పారు. ఒక్కసారే ఆశ్చర్యకరంగా ఆరు నెలలు క్రింద ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ప్రస్తుత బడ్జెట్‌కు వ్యత్యాసం చాలా పెద్ద ఎత్తున కనిపిస్తున్నది. లక్షా ఎనభై రెండు వేల కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన ఆరు నెలల బడ్జెట్‌కు, ఈ బడ్జెట్‌కు తేడాను చూస్తే చాలా ఆశ్చర్యం కలిగిస్తున్నది. 2020-21 ఆర్థికసంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్‌కంటే ఇప్పుడు జరుగుతున్నటువంటి ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌కి తేడా ఉన్నది. గతంలో ముందుగా లక్షా ఎనభై రెండు వేల కోట్ల రూపాయలతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆరునెలలు తర్వాత రెగ్యులర్ బడ్జెట్ ప్రవేశపెట్టి లక్షా నలభై ఆరువేల కోట్ల రూపాయలకు తీసుకునివచ్చారు. ఇప్పుడు రివైజ్డ్ ఎస్టిమేట్స్ చూపిస్తూ లక్షా నలభైరెండు వేల కోట్ల రూపాయలకు తీసుకుని వచ్చారు. రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో లక్షా నలభై రెండు వేల కోట్ల రూపాయలను చూపిస్తూనే మార్చి చివరి నాటికి లక్షా ముప్పై ఆరు వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఆర్థిక శాఖ మంత్రిగారు తన ఉపన్యాసంలో చెప్పారు. Subject to

correction - అంటే, మీరు రివైజ్ చేసిన దాన్ని కూడా చేరుకుంటారో లేదో అన్న అనుమానం మీ ఉపన్యాసంలో వ్యక్తం అవుతున్నది.

ఒకేసారి లక్షా ఎనభై రెండు వేల కోట్ల రూపాయలతో మీరు బడ్జెట్ ప్రవేశపెట్టడం అనేది ఏ మాత్రం అంచనాలకు దగ్గరగా లేదు. ఇది భ్రమలతో పెట్టిన బడ్జెట్‌లాగానే కనిపిస్తున్నది. కేవలం, మీరు రెండవసారి అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను మొదటి సంవత్సరం ఏ విధంగా నెరవేర్చలేదో, కనీసం రెండవ సంవత్సరంలోనైనా మేము చేస్తామని బడ్జెట్‌లో ఆ లెక్కలు చెప్పకపోతే బాగోదేమో అన్న ఆలోచనతో ఆ హామీలకు సంబంధించిన అంకెలన్నింటిని ఈ బడ్జెట్‌లో పొందుపరచి ఆ సంఖ్య ఎంతవరకు వచ్చిందో అంతవరకు మాత్రమే బడ్జెట్ ప్రవేశపెట్టినట్టుగా కనిపిస్తున్నది తప్ప ఇది వాస్తవానికి దగ్గరగా ఎక్కడా లేదు. బడ్జెట్‌లో మొత్తం రెవెన్యూ రిసీట్స్ లక్షా నలభై మూడు వేల కోట్ల రూపాయలుగా చూపించారు. సెంట్రల్ టాక్సెస్ నుంచి వచ్చే షేరు పదహారు వేల ఏడు వందల ఇరవై ఆరు వేల కోట్ల రూపాయలు చూపించారు. రాష్ట్రానికి సంబంధించిన ట్యాక్స్ రెవెన్యూ ఎనభై అయిదు వేల కోట్ల రూపాయలు, నాన్ ట్యాక్స్ రెవెన్యూ ముప్పై వేల కోట్ల రూపాయలు చూపించారు. గత సంవత్సరంలో మీరు పెట్టిన నాన్ ట్యాక్స్ రెవెన్యూనే ఇంత వరకు చేరుకోలేదు. 2019-20వ సంవత్సరంలో పన్నెండు వేల రెండు వందల డెబ్బై అయిదు కోట్ల రూపాయలకు నాన్ ట్యాక్స్ రెవెన్యూ పెట్టారు. ఇదే చేరుకుంటారో లేదో ఇంతవరకు తెలియదు. అటువంటిది ఒక్కసారే ముప్పై వేల ఆరు వందల కోట్లు ఇందులో చూపిస్తున్నారు. లక్షా నలభై రెండు వేల కోట్ల బడ్జెట్‌లో ఫిస్కల్ డెఫిసిట్ ముప్పై మూడు వేల నూట తొంబై ఒక్క కోట్ల రూపాయలు చూపిస్తున్నారు. అంటే, ఇక్కడ నాన్ ట్యాక్స్ రెవెన్యూ ముప్పై వేల కోట్ల రూపాయలు, ఫిస్కల్ డెఫిసిట్ చూపిస్తున్న ముప్పై మూడు వేల కోట్ల రూపాయలు రెండు కలిపితే అరవై మూడు వేల కోట్ల రూపాయలు పెద్ద ప్రశ్నార్థకంగానే ఉన్నది. లక్షా ఎనభై రెండు వేల కోట్ల రూపాయలలో అరవై మూడు వేల కోట్ల రూపాయలు పెద్ద ప్రశ్నార్థకం. దీన్ని ఎట్లా తీసుకుని వస్తారు? ఏ రకంగా వస్తుందనేది ఎక్కడా చెప్పలేదు. గతంలో ఒకసారి నాన్ ట్యాక్స్ రెవెన్యూకి సంబంధించి భూములు అమ్మకం ద్వారా మేము తీసుకుని వస్తామని చెప్పారు కానీ దాంట్లో కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రియలైజేషన్ వచ్చినట్లు నాకు ఎక్కడా కనపడడం లేదు.

2.10 మ. పాజిటివ్‌గా ఉండమని చెప్పారు, నేను కూడా పాజిటివ్‌గానే లెక్కలు చెబుతున్నాను. రెవెన్యూ రిసీట్స్ యొక్క సరళిని పరిశీలించినట్లయితే 2015-16, 2016-17, 2017-18 సంవత్సరాలు అనేవి రాష్ట్రానికి ఒక అద్భుతమైన బూమ్ ఉన్న కాలం అది. అంటే మిగులు బడ్జెట్‌తో, గతంలో పెట్టిన పెట్టుబడులతో వస్తున్న ఆదాయంతో మంచి బూమ్ ఉన్న రోజులలోనే సంవత్సరం వారీగా చూసినట్లయితే 2015-16 సంవత్సరానికిగాను గ్రోత్ రేటు 15 శాతం మాత్రమే ఉంది. 2016-17 సంవత్సరానికిగాను 13 శాతం మాత్రమే పెంచి బడ్జెట్ తయారు చేశారు. 2017-18 సంవత్సరానికిగాను 15 శాతం మాత్రమే గ్రోత్ రేటు పెంచి బడ్జెట్ తయారు చేశారు. 2018-19 సంవత్సరానికిగాను కేవలం 17 శాతాన్ని చూపించారు.

2019-20 సంవత్సరానికిగాను (-19) శాతానికి వెళ్లారు. అంటే 2018-19 సంవత్సరం బడ్జెట్ కంటే సహజంగా 15 శాతం నుంచి 20 శాతం మధ్యలో పెంచుకునే బడ్జెట్, 2019-20లో (-20) శాతానికి చూపించారు. అంటే లక్షా ఎనభై రెండు వేల కోట్ల రూపాయాల నుంచి ఒక లక్షా నలభై రెండు వేల కోట్ల రూపాయలకు తీసుకువచ్చారు. అటువంటి (-19) శాతం చూపించి ఆర్థికమాంద్యం ఉందని చెబుతూనే, 2020-21వ సంవత్సరం బడ్జెట్‌లో (+29) శాతం గ్రోత్ రేటు తీసుకువచ్చారు. ఇది ఏ రకంగా వాస్తవానికి దగ్గరగా ఉంది అధ్యక్షా? ఇవన్నీ పెంచి ఎందుకు చూపిస్తున్నారు? నాకు తెలిసి మొత్తం బడ్జెట్‌లో గ్రోత్ రేటు రెండే అంశాలలో కనిపిస్తుంది. ఒకటి - అప్పులు, రెండు - మద్యం. ఈ రెండింటిలో తప్ప, ఈ రాష్ట్రంలో గ్రోత్ రేటు ఎక్కడా కనిపించడం లేదు. ఈ రెండూ రాష్ట్రప్రజల ఆరోగ్యానికి

మంచిదా? రాష్ట్రభవిష్యత్తుకు మంచిదా? అప్పులు అత్యంత భయంకరంగా పెరిగిపోయాయి. ఈ అప్పుల చెల్లింపులను 40 సంవత్సరాల వరకు చేస్తామని చెబుతున్నారు. ఆ విషయానికి సంబంధించి ఆర్థిక మంత్రి గారు గాని, గౌరవ ముఖ్యమంత్రిగారు గాని రిప్లై ఇచ్చేటప్పుడు కొంత సమాచారం సభకు సమర్పిస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

మద్యానికి సంబంధించి, పోయిన సంవత్సరం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.12,000 కోట్ల ఆదాయం చూపించి, ఈ సంవత్సరం రూ.16,000 కోట్ల ఆదాయాన్ని చూపించడం జరిగింది. ఏ ప్రభుత్వమైనా మద్యం అమ్మకాలను తగ్గించుకుందామని ప్రయత్నం చేస్తుంది. ఈరోజు రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందంటే, మద్యం తాగండి, అమ్మండి అని ప్రచారం విరివిగా చేస్తున్నారు. ఏ దాబాలో గాని, పాన్ షాప్‌లో గాని, ఏ కిరాణ షాపులో చూసినా మద్యమే అమ్ముతున్నారు. ఏమిటి ఈ దౌర్భాగ్యం?

గ్రామాలలో ఒక క్వార్టర్ మద్యం అమ్మితే ప్రభుత్వానికి రూ.30ల పన్ను రూపంలో ఆదాయం వస్తుంది. ఈ రకంగా ప్రభుత్వం పేదవారికి రూ.2,016, రూ.3,016 పింఛను ఇచ్చి వారి వద్ద నుంచి పన్ను రూపేణ రూ.70,000 నుండి రూ.80,000 వసూలు చేయడం జరుగుతున్నది. ఇది ఎంత అన్యాయం? తమరి ద్వారా ఈ రాష్ట్రప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రం బాగుపడాలంటే దయచేసి మద్యపానం అమ్మకాల విషయంలో కొన్ని నిబంధనలు పెట్టవలసిన అవసరముంది. బెల్టుషాపులు బంద్ చేయించండి. గ్రామాలలో అనేక అక్రమాలు గాని, దాడులు గాని లేదా మహిళలపై దాడులు జరుగుతున్నా, లేదా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా అవన్నీ యువత మద్యం మత్తులోనే చేస్తున్నారు. ఇది వాస్తవం.

ఈ మధ్య హైదరాబాద్ నగరం నడిబొడ్డున జరిగినటువంటి దిశ, ఆదిలాబాద్ జిల్లాలో సమత మీద జరిగిన అత్యాచార సంఘటనలు కూడా నిందితులు తాగిన మత్తులో చేసినవే. తాగిన తరువాత మనిషి మృగంలా మారి ఏమి చేస్తున్నాడో తెలియని పరిస్థితి ఈనాడు నెలకొంది. ఈ సమాజానికి మద్యం ఒక పెద్ద భారమవుతోంది. అందుకనే రాష్ట్రప్రభుత్వం రెగ్యులేటరి బాడీగా ఉండి, మద్యాన్ని కంట్రోల్ చేస్తూ, తగ్గించుకుంటూ రావాలి తప్ప, పెంచుకుంటూ, తాగమని ప్రచారం చేయకూడదు. ఎందుకంటే నేను చాలా బాధతో చెబుతున్నాను.

ఖమ్మం జిల్లాలో ఒక సర్పంచ్ బెల్ట్ షాపులు గ్రామ పంచాయతీలో వద్దు అన్న పాపానికి అతని మీద ఫిర్యాదు చేసి, సర్పంచ్‌గా అతనికి ఉన్న చెక్ పవర్‌ని కూడా తీసివేశారు. చివరికి అతను కోర్టుకు వెళ్లి చెక్ పవర్ తెచ్చుకోవలసి వచ్చింది. ఆ విధంగా ప్రభుత్వ పరంగా ఆయా ప్రాంతాలలో ఉన్న ప్రజల మీద ఒత్తిడి తీసుకువచ్చి, మద్యాన్ని విపరీతంగా అమ్మిస్తున్నారు. దయచేసి దీనిని కంట్రోల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక మంత్రి గారికి మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా 2019-20వ సంవత్సరంలో రివైజ్‌డ్ ఎస్టిమేట్స్‌లో రూ.12,275 కోట్ల ఆదాయాన్ని చూపించి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నాన్ ట్యాక్స్ రెవెన్యూ రూ.30,600 కోట్లు చూపిస్తున్నారు. ఇన్ని కోట్లు ఎక్కడి నుంచి తీసుకువస్తారు? ఏ మార్గం నుంచి తీసుకు రాబోతున్నారు? నేను గతంలో మంత్రిగారి ఉపన్యాసంలో చదివాను. రాజీవ్ స్వగృహ గృహాలు మరియు ఇతర ప్రభుత్వ భూములను అమ్మి దాని ద్వారా ఆదాయాన్ని రాష్ట్ర ఖజానాకు చేరుస్తామని చెప్పారు. లేకపోతే ఆ రోజులలో ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటు చేయబడిన డిల్ (దక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ అండ్ ల్యాండ్ హోల్డింగ్స్ లిమిటెడ్) అనే కార్పోరేషన్‌కు హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాలలో కేటాయించిన భూములను అమ్మి కొంత డబ్బులను జమ చేస్తామని అంటున్నారు. చిన్న, మధ్య తరగతి ఉద్యోగస్తులు, చిరు వ్యాపారస్తుల కోసం రాజీవ్ స్వగృహ ఇళ్లను ఇన్‌స్టాల్‌మెంటు పద్ధతిలో కన్‌స్ట్రక్షన్ కాస్ట్‌కే వారికి కేటాయించే విధంగా గతంలో హౌజింగ్ బోర్డు వారు కట్టించి ఇచ్చారు. ఆ విధంగా ప్రణాళిక తయారు చేసి కట్టించి ఇవ్వాలి. ఈ విషయం మీకు కూడా తెలియనిది కాదు.

ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఇళ్లు లేనటువంటి పేద, మధ్య తరగతి కుటుంబాలు చాలా పెద్ద ఎత్తున ఉన్నాయి. అటువంటి వారికోసం ఆ ఇళ్లను కేటాయించే ప్రయత్నం చేయాలి తప్ప, దానిని మీరు వ్యాపారాత్మకంగా ఆలోచన చేసి, ఆ ఇళ్లను అమ్మి దానినుంచి డబ్బులు చేసుకుందామనే ఉద్దేశ్యం మంచిది కాదని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం ఈనాడు రెండు పడకల గదుల ఇళ్లను కట్టించి ఇస్తామని, ఇంతవరకు కట్టించి ఇవ్వలేదు. మొదటి టర్మ్ అయిపోయింది. రెండవ టర్మ్‌లో మొదటి సంవత్సరం కూడా పూర్తయిపోయింది.

హైదరాబాద్‌లో దాదాపు 200 నుంచి 300 వరకు మురికివాడలు ఉన్నాయని చెబుతున్నారు. మరి వాళ్లందరికి ఇళ్లు కావాలి కదా! ఈనాడు రెండు పడకల గదుల ఇళ్ల కొరకు రూ.11,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించామని చెప్పారు. చాలా సంతోషం. ఎవరికైతే భూములు ఉన్నాయో వారికి ఈ పథకం పేరు మీద ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. హైదరాబాద్ నగరంలో ఎవరికీ భూములు లేవు అధ్యక్షా. అందుకోసమే రాష్ట్రప్రభుత్వ పరంగా భూములు సేకరించి, ఆ భూములలో రెండు పడకల గదుల ఇళ్లను కట్టిస్తే బాగుంటుంది. ఎందుకంటే ఈనాడు హైదరాబాద్ నగరం విస్తరిస్తోంది. ఇది విశ్వ నగరంగా మారుతోంది. అందరూ ఇక్కడికే వస్తున్నారు. ఇంకా నగరం పెరగబోతోంది. Sir, the Telangana State is nothing but an extension of Hyderabad City.

హైదరాబాద్ నగరం చుట్టూ పరిసర ప్రాంతాలలో ఉన్న జిల్లాలన్నీ హైదరాబాద్‌తో కలిసే ఉన్నాయి. అందరూ ఇక్కడికే వస్తున్నారు కాబట్టి వారందరికీ ఇళ్లు కావాలి. దయచేసి ఆ ఇళ్లకు సంబంధించిన భూములను అమ్మే ప్రక్రియను పక్కకు పెట్టాలని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయనే అంశం గురించి సభలో గాని, బయటి గాని మనం మాట్లాడుకున్నాం. ఉదాహరణకు మియాపూర్‌లో భూములు ఉన్నాయి. అక్కడ రెండు పడకల ఇళ్లను నిర్మించే విధంగా ఆలోచన చేయవచ్చు. గతంలో ఆ భూముల అమ్మకం విషయంలో పెద్ద ఎత్తున స్కామ్ జరిగితే, రాష్ట్రప్రభుత్వం వాటిని కాపాడి, ప్రభుత్వానికి తిరిగి వచ్చేటట్లు చేసిందని చెప్పారు. అటువంటి భూములలో ఈ డబుల్ బెడ్రూం ఇళ్లను కట్టించండి.

2.20 మ. అలాగే 2007-2008వ సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ప్రభుత్వం కొన్ని భూములను వేలం వేసింది. ఆ భూములను వేలంలో దక్కించుకున్న వాళ్లు కొద్ది మంది డబ్బులు కట్టలేకపోడం, ఇతర కారణాల వల్ల ఆ భూములు ఇంకా అలాగే పడి ఉన్నాయి. బహుశా వాటి కాలపరిమితి 2012వ సంవత్సరంలోనే ముగిసింది అనుకుంటున్నాను. భూములకు సంబంధించి ప్రభుత్వానికి మేము కట్టిన డబ్బులు తిరిగి చెల్లించాలని వేలంలో దక్కించుకున్న వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు అప్పుడెప్పుడో వార్తాపత్రికల్లో చదివాను. చాలా విలువైన భూములు ఉన్నాయి. ఉదాహరణకు రిలయన్స్ కంపెనీకి సంబంధించిన భూములు కూడా వేలంలో కొనుగోలు చేసి ఎక్కడో పెండింగ్‌లో ఉంది. అవి రాష్ట్ర ఖజానాకి ఆదాయం వచ్చే భూములు. ఆ భూములలో మన వాళ్లందరికీ ఇల్లు కట్టించినా బ్రహ్మాండంగా ఉంటుంది. మరొకటి తెల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో ఎన్‌సీసీ, ఐసిఐసిఐ వాళ్లు కలిసి దాదాపు నాలుగు వందల ఎకరాలు వేలంలో దక్కించుకొని ప్రభుత్వానికి డబ్బులు చెల్లించకపోవడం వల్ల వదిలేసినట్టుగా పత్రికల ద్వారా సమాచారం తెలిసింది. అటువంటి భూములను వెనక్కి తీసుకొని వేలం పెట్టి వాటి ద్వారా రాష్ట్ర ఖజానాకు వచ్చే డబ్బుతో సాధ్యమైనంత వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడానికి ఉపయోగముంటే దాని కోసం ఖర్చు పెట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే కోకాపేట భూములు – ఈ విధంగా చెప్పుకుంటు పోతే రాష్ట్రంలో కొన్ని లక్షల మందికి ఇళ్లు లేవు. గ్రామాల్లో కూడా లేవు. మీరు చెప్పిన 11వేల కోట్ల రూపాయలు గ్రామాల్లో కొన్ని లక్షల మంది ఎదురుచూస్తున్న వారికి సరిపోతాయా? ఉన్న స్థలాల్లోనే ఇళ్లు ఇస్తామని చెబుతున్నారు. గత ఆరు సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలో కూడా హౌస్ సైట్స్ అక్విజిషన్ జరగలేదు. గతంలో అదొక డ్రైవ్‌లాగా నడిచేది. ప్రతి గ్రామంలో ఇండ్లు లేని కుంటుంబాలకి హౌస్ సైట్స్ కోసం భూములు సేకరించి దాని ద్వారా ప్లాటింగ్ చేసి వారికి ఇళ్లు పంపిణీ

చేయడం జరిగింది. ఆరు సంవత్సరాల కాలం నుంచి ప్రజా సంక్షేమం, పేదవాళ్ల ప్రభుత్వం అంటున్నారు. ఇంతవరకు ఇళ్లు లేవు, ఇళ్ల పట్టాలు లేవు, ఇళ్ల స్థలాలు కూడా లేవు. గ్రామాల్లో కూడా భూములు సేకరించి సాధ్యమైనంత వరకు ఇళ్లు, ఇళ్లపట్టాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టవల్సిందిగా కోరుతు, 2007-08వ సంవత్సరంలో వేలం వేసిన భూములకు సంబంధించిన వివరాలు తెప్పించి, తిరిగి ఇళ్లు కట్టే కార్యక్రమం లేదా రాష్ట్ర ఖజానాకి డబ్బు తీసుకురావడం కోసం లాంటి పనులు చేసి సభ ముందు ఉంచితే చాలా సంతోషిస్తాం. విలువైన భూములు అన్యాక్రాంతం కాకుండా చూడవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పరిశ్రమలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చాలా గొప్పలు చెప్పుకుంటోంది. హైదరాబాదు నగరం చుట్టూ ఉన్న ఇండస్ట్రియల్ జోన్స్‌లలో ఒకటో రెండో తప్ప, ఉన్న జోన్స్ అన్నీ ఆనాటి ప్రభుత్వాలు ఎస్టాబ్లిష్ చేసినవే. మీరు కొత్తగా చేసింది ఏమీ లేదు. హైదరాబాద్ చుట్టూ ఉన్న నగర ప్రాంతాల్లో ఇండస్ట్రీస్ పెట్టుకోవడానికి పనికి వచ్చే భూములను గుర్తించండి. గుడిమల్కాపూర్‌లో చేసిన విధంగా చేస్తే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు పెద్ద యెత్తున ఉపయోగపడుతుంది.

ప్రభుత్వం ఐటీ ఎక్స్‌పోర్ట్స్ గురించి ఒకటే చెప్పుకుంటుంది. పరిశ్రమలంటే ఐటీ ఎక్స్‌పోర్ట్స్ మాత్రమే కాదు. పరిశ్రమలంటే ఒక బిహెచ్ఇఎల్, పరిశ్రమలంటే ఒక హెచ్ఏఎల్, పరిశ్రమలంటే కొన్ని వేల మందికి రకరకాల ఉద్యోగవకాశాలు కల్పించే కోర్ ఇండస్ట్రీస్. గత ప్రభుత్వాలు అలాంటి కోర్ ఇండస్ట్రీస్‌లను తీసుకువచ్చి ఎస్టాబ్లిష్ చేశాయి. ప్రస్తుత ప్రభుత్వం ఇంత వరకు ఒక్క కోర్ ఇండస్ట్రీని కూడా హైదరాబాద్ నగరం చుట్టూ తీసుకువచ్చే పాపాన పోలేదు. ఎంత సేపు ఐటీ ఇండస్ట్రీ, టీయస్ ఐపాస్ గురించే మాట్లాడుతున్నారు. ఐటీ ఎక్స్‌పోర్ట్స్ గురించి వీరు చేసింది ఏముంది అధ్యక్షా? ఆ రోజుల్లోనే హైటెక్ సిటీ ఎస్టాబ్లిష్ అయిపోయింది. హైటెక్ సిటీ ఫేజ్-1,2 ఫైనాన్షియల్ సిటీ, ఆ తరువాత అక్కడ ఉన్న రకరకాల ఇన్‌ఫ్రాస్టక్చర్ లేదా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కావచ్చు గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసినవే. అవుటర్ రింగు రోడ్డు, మెట్రో రైల్, హైదరాబాద్ నగరంలో నిర్మించిన ఇంటర్నల్ రోడ్లు, ఫ్లైఓవర్స్ రకరకాల ఇన్‌ఫ్రాస్టక్చర్స్‌తో ఐటీ పరిశ్రమలు ఆటోమాటిక్‌గా పెరిగాయి. మీరు కొత్తగా చేసింది ఏమి లేదు. ఐటీ పరిశ్రమలను టైర్-2 సిటీస్‌కి మేము తీసుకుపోతున్నామని మీరు కొత్తగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. లేకపోతే మా మిత్రుడు అక్బరుద్దీన్ గారు అడిగినట్లు మాదాపూర్ గచ్చిబౌలి పరిసర ప్రాంతాల్లోనే కాకుండా శంషాబాద్, ఓల్డ్ సిటీ ప్రాంతాన్ని కూడా ఐటీ పరిశ్రమలను తీసుకురావాలని అనేక సందర్భాల్లో వారు, మేము కూడా చెప్పాము. ఆ విధంగా మీరు ఐటీ ఎక్స్‌పోర్ట్స్‌ను ఏమైనా చేసి ఉంటే దానిని మీరు చేసిన ఖాతాలో చెప్పుకోవచ్చు. ఐటీ ఎక్స్‌పోర్ట్స్ లేదు. కోర్ ఇండస్ట్రీలు లేవు. ఏమీ లేకుండానే అన్నీ మేమే చేశామనే ప్రచారం చేస్తున్నారు. ఇంకా కొన్ని విషయాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

సాధారణంగా పరిశ్రమల్లో ఎక్కువ మందికి ఉద్యోగావకాశాలు కల్పించగలిగేది స్మాల్, మీడియం మరియు మైక్రో ఇండస్ట్రీస్. స్మాల్, మీడియం మరియు మైక్రో ఇండస్ట్రీస్ వారికి ఆర్గనైజేషన్ ఉంది. గత ప్రభుత్వాలు అవి ఇక్కడ ఇండస్ట్రీస్ స్థాపించి ఉద్యోగావకాశాలు కల్పిస్తే కొన్ని ఇన్సెంటివ్స్ ఇచ్చేవి. ఆ ఇన్సెంటివ్స్ తెలంగాణ ఏర్పడిన 2014-15వ సంవత్సరం నుంచి ఈనాటి వరకు ఎవ్వరికీ ఇవ్వలేదు. పొరపాటున ఎవరికైనా ఇస్తే దానికి ఒక ప్రత్యేకమైన జీవో ఇచ్చి ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు సంబంధించిన వారికి మాత్రమే ఇన్సెంటివ్స్ ఇస్తున్నారు. కానీ, 2014-15వ సంవత్సరంలో నుంచి ఉన్న పరిశ్రమలన్నింటికి వరుస క్రమంలో ఇన్సెంటివ్స్ క్లియర్ చేసే పద్ధతి లేదు. దానికి సంబంధించి నా దగ్గర రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలు కూడా ఉన్నాయి. వాటిని మీకు చదివి వినిపించదలుచుకున్నాను. ఇన్సెంటివ్స్ ఫర్ భువనగిరి ప్లాంట్ – యాదాద్రి, హెచ్‌యస్ఐఎల్ లిమిటెడ్ వారికి, భగవతీ ప్రొడక్ట్స్ వారికి. అలాగే ఐనాక్స్ ఎయిర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ వారికి, ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్ వారికి. అలాగే ఎన్‌సీఎల్ పరిశ్రమలకు పవర్ సబ్సిడి కింద వారికి ఒక జీవో విడుదల చేశారు. ఇలా చాలా జీవోలు ఉన్నాయి.

జనరల్‌గా ప్రొసీజర్ ఏమంటే రాష్ట్ర ప్రభుత్వం స్మాల్, మీడియం మరియు మైక్రో ఇండస్ట్రీస్ వారందరికి అనౌన్స్ చేసిన ఇన్సెంటివ్స్‌ను సంవత్సరం ప్రకారం ఆర్డర్‌లో విడుదల చేసుకుంటూ రావాలి. కానీ, ఈ క్లస్టర్‌లో పరిశ్రమలను నెలకొల్పిన వారందరికీ విడుదల చేయకుండా ప్రభుత్వ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్న వారికి, లేక పరిశ్రమల్లో ఎవరైనా భాగస్వాములు ఉంటే వారికి ఇన్సెంటివ్స్ ఇస్తున్నారు తప్ప, మిగతావారికి ఇవ్వడం లేదు. గతంలో ఇలాంటి విధానం ఎప్పుడూ లేదు. తనకు కావల్సిన వారికి ఒక విధంగా, తనకు దగ్గరగా లేనటువంటి వారిని ఇంకో విధంగా ప్రిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్ ఇస్తుంది. దీనివల్ల అందరిని ఈ రాష్ట్ర ప్రభుత్వం సమానంగా చూడడం లేదనే భావన కలుగుతుంది. ప్రజాస్వామ్యంలో ఇది సరైనది కాదు. అందరిని సమానంగా చూడడమే ప్రజాస్వామ్యం యొక్క ప్రాథమిక సూత్రం. పై విషయాలన్నింటిని పరిశీలన చేసి, ఆ జీవోలను ఎవరు రిలీజ్ చేశారు? ఎందుకు రిలీజ్ చేశారనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే విజిలెన్స్ ఎంక్వైరీ చేసి దీనికి సంబంధించిన సమాచారాన్ని మీరు తెప్పించుకోండి, అవసరమైతే సభ ముందు కూడా ఉంచాలని తమరి ద్వారా గౌరవ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

2.30 ను. వ్యవసాయ రంగానికి, వ్యవసాయ అనుబంధ రంగాలకు మేము చాలా మేలు చేస్తున్నామని చెబుతున్నారు. సంతోషం, మేలు జరగాలనే నేను కూడా కోరుకుంటున్నాను. అలాగే మైక్రో, మ్యాక్రో ఇరిగేషన్, భారీ నీటి పారుదల ప్రాజెక్టుల పనులు బాగా జరగాలని కోరుకుంటున్నాను. వాటిల్లోకి పోయేముందు ఒక చిన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తాను. ఈ రాష్ట్రంలో పౌల్ట్రీ రంగం వ్యవసాయానికి అనుబంధంగా ఉంది. హైదరాబాదు నుంచి మామూలు గ్రామాల వరకు చాలా పెద్ద ఎత్తున రైతులు దీని మీద ఆధారపడి బతుకుతున్నారు. ఈ మధ్యన పత్రికలలో మక్కలు బొక్కారని పెద్ద ఎత్తున రాశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా సేకరించిన మొక్కజొన్నలను పౌల్ట్రీ ఫెడరేషన్‌కు టన్ను రూ.18,000 చొప్పున ఇవ్వడం జరిగింది. పౌల్ట్రీ రైతులకు మేలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆవిధంగా ఇచ్చి ఉండొచ్చు. కానీ పౌల్ట్రీ ఫెడరేషన్ వాళ్లు మామూలు రైతులకు ఇవ్వకుండా, తీసుకున్న లక్షల టన్నుల మొక్కజొన్నలను మార్కెట్లో టన్ను రూ.26 వేల చొప్పున అమ్ముకున్నారు. దీని వల్ల బడా పారిశ్రామికవేత్తలు లాభపడ్డారు తప్ప సామాన్య పౌల్ట్రీ రైతులకు ఉపయోగం జరగలేదు. అధ్యక్షా, మీరు పర్మిషన్ ఇస్తే దీనికి సంబంధించిన పూర్తి సమాచారం మీకు కూడా పంపిస్తాను. లక్షల టన్నుల మొక్కజొన్నలను తీసుకున్న కొద్ది మంది పెద్ద మనుషుల పేర్లు మీదృష్టికి తీసుకొస్తున్నాను. స్నేహ రామిరెడ్డిగారనే ఒక పెద్ద మనిషి పౌల్ట్రీ ఫెడరేషన్ నుంచి 1,24,000 టన్నుల మొక్కజొన్నలను తీసుకున్నారు. వారికి ఎలిజిబిలిటి ఉంటే రమారమి ఒక పది, పదిహేను వేల టన్నులుంటే ఉండొచ్చు, subject to correction, అంతకంటె ఎక్కువ ఉండదు. అటువంటి పెద్ద మనిషి 1,24,000 టన్నులు అలాట్ చేయించుకొని ఉపయోగించుకున్నాడా, మార్కెటింగ్ చేశాడా, లేక మిస్‌యూజ్ చేశాడా అన్నది మీరు ఎంక్వైరీ చేయించాలి. శ్రీ రాజరాజేశ్వర హ్యాచరీస్‌కి చెందిన రంజిత్‌రెడ్డి గారు 98,500 టన్నులు తీసుకున్నారు.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట్):- స్పీకర్ సార్, ఎవరి మీదైనా ఆరోపణలు చేసే ముందు, he has to seek your permission. గౌరవ పార్లమెంటు సభ్యుల పేర్లు తీసుకునే ముందు మీ అనుమతి తీసుకోవాలి. విక్రమార్క గారికి డెప్యూటీ స్పీకర్‌గా పని చేసిన అనుభవం కూడా ఉంది. ఒక చట్ట సభలో ఉన్న మెంబర్ పేరు తీసుకోవాలంటే ముందు మీ అనుమతి తీసుకోవాలి. వారు ఆవిధంగా తీసుకున్నారా? తీసుకోకపోతే వారు కరెక్టు చేసుకోవాలి. మీరు దాన్ని రికార్డుల నుంచి తొలగించాలి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- నిజానికి ఆయన పార్లమెంటు మెంబరని నాకు ఇప్పటి వరకు తెలియదు. I have not mentioned that he is a Parliament Member. ఆయన శ్రీ రాజరాజేశ్వర హ్యాచరీస్‌కి సంబంధించి 98,500 టన్నుల మొక్కజొన్నలు తీసుకున్నారు. ఈ ఒక్క హ్యాచరీస్ లెక్క తీస్తే, అందులో రూ.60 కోట్ల దాకా మిస్‌అప్రోప్రియేషన్ జరిగింది.

(అంతరాయం)

ఇది బడ్జెట్ మీద జరుగుతున్న జనరల్ డిస్కషన్. ఈ రాష్ట్రానికి సంబంధించిన వనరులు, ఆదాయాలు, దోపిడీ అన్నీ మాట్లాడుతాం. That is what General Discussion on Budget means. హరీష్‌రావు గారూ, మీరు లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గా పని చేశారు, ఇప్పుడు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నారు. ముఖ్యమంత్రి గారు సభలో లేనప్పుడు మీరే అంతా కోఆర్డినేట్ చేసుకొని సభను నడపించాల్సింది పోయి మీరే డిస్టర్బ్ చేస్తే ఎలా? వెంకటేశ్వర హ్యాచరీస్ అనే ఒక ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఉంది. వీళ్లకు 60,520 టన్నులు ఇచ్చారు. రైతులకు ఇవ్వాల్సింది ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి ఇస్తున్నారు. It is a biggest scam in the State. దీని మీద తప్పకుండా ఎంక్వైరీ చేయించాలి. రాష్ట్ర ఖజానాకు రావలసిన డబ్బు, సామాన్య రైతులకు పోవలసిన డబ్బు, ఈ పెద్దలందరూ కలిసి కాజేశారు. దీనికి సంబంధించి ఎంక్వైరీ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విధంగా తీసుకున్న వాళ్ల లిస్టు ఉంది, కావాలంటే మీకు పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, నేను ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ తరపున మాట్లాడుతున్నాను. ప్రతిపక్షాల సభ్యులను మాట్లాడించకపోతే ఇంకెవరిని మాట్లాడిస్తారు?

మిస్టర్ స్పీకర్:- ఆల్‌రెడీ 35 నుంచి 40 నిమిషాలు అయిపోయింది. మాట్లాడించడానికి మాకు అభ్యంతరం లేదు. You have already taken 35 to 40 minutes. It is not like that you have not been given enough time. I have given you sufficient time.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఇక విద్య విషయానికి వస్తే, ఎక్కడైతే విద్య బాగుంటుందో అక్కడ సమాజం బాగుంటుందని భావిస్తాం. అటువంటి ఆలోచన మన రాష్ట్రప్రభుత్వానికి కూడా ఉంది. ఉన్నత విద్యారంగానికి కేవలం రూ.1723 కోట్లు కేటాయించి ఏమి చేద్దామని ఈ రాష్ట్రాన్ని? అది కేవలం శాలరీస్, ఎస్టాబ్లిష్‌మెంటు ఎక్స్‌పెండిచర్‌కి తప్ప దేనికీ సరిపోదు. దురదృష్టం ఏమంటే ఈ రాష్ట్రంలో ఉండే ఏ ఒక్క యూనివర్శిటీకి కూడా వైస్ ఛాన్స్‌లర్ లేరు. ఉస్మానియా యూనివర్శిటీ ఈ దేశానికే ప్రామాణికమైనది. దానికి వైస్ ఛాన్స్‌లర్ లేరు. స్టాఫ్ లేరు. తెలంగాణ యూనివర్శిటీ, పాలమూరు యూనివర్శిటీ. ఇలా చెప్పుకుంటే పోతే అనేక యూనివర్శిటీలలో రిక్రూట్‌మెంటు లేదు, వైస్ ఛాన్స్‌లర్స్ లేరు. ఇవి పబ్లిక్ యూనివర్శిటీలు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, హెల్త్‌కి ఎక్కువ ఖర్చు పెట్టాలి. సమాజం బాగుపడాలంటే ఈ రెండు రంగాలకే రాష్ట్రప్రభుత్వం ఎక్కువ ఖర్చు పెట్టాలి. అటువంటిది ఈ ప్రభుత్వం పబ్లిక్ యూనివర్శిటీలను పూర్తిగా నిర్వీర్యం చేస్తోంది. ఎప్పటిలోగా ఈ యూనివర్శిటీలకు వైస్ ఛాన్స్‌లర్స్, స్టాఫ్‌ని నియమిస్తారో మీరు సమాధానం ఇచ్చేటపుడు చెప్పాలని కోరుతున్నాను. ఈ స్టాఫ్‌కి, మేనేజ్‌మెంట్లకు సరిపోక, మనం ఇచ్చే అరకొర నిధులతో అక్కడ చదువుకుంటున్న విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.

మొన్న ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన పిహెచ్‌డి విద్యార్థులు/రీసెర్చ్ స్కాలర్స్ నాదగ్గరకు వచ్చారు. తమరి ద్వారా వారు పడే బాధలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. వారి పరిస్థితి ఎంత patheticగా ఉందో నాకు చెప్పారు. అన్నా, మేము పిహెచ్‌డి చేస్తున్నాం, ఆరు సంవత్సరాల నుంచి ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తున్నాం. గ్రూప్-I నోటిఫికేషన్ వస్తే రాద్దామని ఎదురుచూస్తున్నాం, ఇంత వరకు గ్రూప్-I, గ్రూప్-II నోటిఫికేషన్స్ రాలేదు. ఉద్యోగాలు లేవు, ఏమీ లేవు. బతకడం కోసం మేము ఇక్కడ ఉండి పిహెచ్‌డి చేసుకుంటుంటే, ఇక్కడ రీసెర్చ్ స్కాలర్స్‌కి సరైన వసతులు లేవు, టాయిలెట్స్ లేవని చెప్పారు. వేకువజామున నాలుగు గంటలకు లేచి లైనులో నిలబడితే తప్ప వాష్‌రూముకి పోయే పరిస్థితి లేదట. దోమలు, ఈగలు, మురుగునీరుతో నానా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో కరోనా వైరస్ వ్యాపిస్తున్న సందర్భంలో అత్యంత శుభ్రంగా ఉండవలసిన పరిస్థితుల్లో, ముఖ్యంగా గర్ల్స్ హాస్టల్స్‌లో ఇంకా భయంకరమైన పరిస్థితులున్నాయి. అమ్మాయిలు వేకువజామున మూడు, నాలుగు గంటలకు లేచి లైనులో నిలబడితేగానీ వాష్ రూమ్ ఉపయోగించుకునే పరిస్థితి లేదు. ఇదెంత బాధ అధ్యక్షా? ఉస్మానియా యూనివర్శిటీ మీద ఎందుకు మీకు ఇంత కక్ష?

అది ఈ రాష్ట్ర ఏర్పాటు కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన యూనివర్శిటీ. యూనివర్శిటీలో ఉండే స్కాలర్స్ నాతో చెప్పారు. అన్నా మేము పిహెచ్‌డి చేసుకుంటూ బతకడానికి కేటరింగ్ పనులకు పోతున్నామన్నారు. రీసెర్చ్ స్కాలర్స్ కేటరింగ్ చేసుకొని బతకవలసిన దౌర్భాగ్య పరిస్థితి గురించి మీరు ఆలోచించకపోతే ఎలా? మీరు బాగా చదువుకున్న వాళ్లు, దయచేసి ఆలోచన చేయాలి. తప్పకుండా చర్యలు తీసుకోవాలి, చాలా బాధాకరమైన పరిస్థితులు యూనివర్శిటీలో ఉన్నాయి. వాటిని చక్కదిద్దడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రైవేటు యూనివర్శిటీలను ప్రోత్సహించడం కోసం చేసే కార్యక్రమాన్ని పూర్తిగా ఖండిస్తూ, ఈ విద్యార్థులకు కావలసిన వసతులు, వాళ్ల చదువు పూర్తయిన తర్వాత కావలసిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగ భృతి తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

విద్యా రంగంలో ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి మేము చాలా గొప్పగా చేస్తున్నామని మంత్రి హరీష్‌రావు గారు చెప్పారు. చాలా సంతోషం, అలా చేయాలని నేను కోరుకుంటున్నాను.

2.40 మ. ఈ రాష్ట్రంలో 58లక్షలా 71వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ 58లక్షలా 71వేల మంది విద్యార్థులలో మనం గొప్పగా మాట్లాడుకునే రెసిడెన్షియల్ పాఠశాలల్లో కేవలం 3లక్షలా 2వేల మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. అంటే కేవలం 5.14 శాతం మాత్రమే, మిగతా 20లక్షలా 47వేల మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ఇప్పటికి కూడా 46.82 శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతున్నారు. వీళ్లందరూ బలహీన వర్గాలకు సంబంధించి వారి బిడ్డలే. నాకు తెలిసి ఈ సభలో ఉన్న మనందరం ఈక్విటీ గ్రోత్ ఉండాలని కోరుకుంటున్నాము. వాళ్లు కూడా ఎదగాలని కోరుకుంటున్నాము. వాళ్లు ఈ రాష్ట్ర మానవ వనరులు. మానవ వనరులు అద్భుతంగా ఎదగాలని కోరుకునే మనందరం కూడా వారి విద్య కోసం కావలసిన నిధులు ఖర్చు పెట్టాల్సిన అవసరమున్నదని నేను భావిస్తూ మీద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని కోరుతున్నాను. అంతే కాకుండా ఆనాటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన "రైట్ టు ఎడ్యుకేషన్"ను ఈ రాష్ట్రంలో కూడా అమలుచేసి పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులందరికీ ప్రైవేట్ పాఠశాలల్లో కూడా తప్పనిసరిగా 25 శాతం విద్యను అభ్యసించే అవకాశం కల్పించింది.

ఇప్పుడు ఈ రాష్ట్రంలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ బోర్డు పర్మీషన్‌లు లేకుండా నడిపిస్తున్న కళాశాలలు చాలా ఉన్నాయని పత్రికలలో చదువుతున్నాము, దీని గురించి ప్రభుత్వం కూడా ఎంక్వైరీ చేయించాలని కోరుతున్నాను. విద్యాశాఖ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి, ఆర్థికశాఖ మంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నదేమంటే ఈ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంటర్మీడియట్ కళాశాలైన నారాయణ, శ్రీచైతన్య వంటి కళాశాలల యాజమాన్యాలు కేవలం కొన్ని కళాశాలలకు మాత్రమే ఇంటర్మీడియట్ బోర్డు పర్మీషన్ తీసుకొని మిగతావి పర్మీషన్ లేకుండా పుట్టగొడుగుల్లాగా నగరం చుట్టూ పెద్దఎత్తున అపార్టుమెంట్లు కట్టి అందులో విద్యార్థులను కుక్కితే వారు మానసిక క్షోభకు గురై ఆత్మహత్యలు చేసుకోవడానికి కూడా కారణం అవుతున్నాయి. కాబట్టి ఇంటర్మీడియట్ బోర్డు పర్మీషన్ తీసుకోని కళాశాలల మీద గట్టి చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒకవేళ పర్మీషన్ లేకుండా కళాశాలలను నడుపుతుంటే అటువంటి వాటిపై ఈ రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే విద్యార్థుల ఆత్మహత్యలు రోజూ చూడాల్సి వస్తుందని మీద్వారా తెలియజేస్తూ తప్పనిసరిగా చర్యలు తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను.

అట్లాగే హైదరాబాదు నగరానికి సంబంధించి రూ.10వేల కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించామని చెప్పారు, చాలా సంతోషం. హైదరాబాదు నగరానికి నిధులు కేటాయించాలి. కానీ దేనికోసం కేటాయించారనే విషయం చెప్పలేదు. నేను మీద్వారా ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే రేపు సమాధానం చెప్పేటప్పుడైనా రూ.10వేల కోట్లు నగరంలో దేని కోసం ఖర్చు చేస్తారనేది చెప్పాలని కోరుతున్నాను. ఈ బడ్జెట్‌లో మూసీ

రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ గురించి చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో పుట్టి ఇంకొక రాష్ట్రంలో కలిసే నది మూసీనది. అనంతగిరి కొండలో పుట్టినటువంటి మూసీ, ఈసీ అనే రెండు నదులు హైదరాబాదు నగరానికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువుల ద్వారా పెద్దఎత్తున అనేక దశాబ్దాలుగా తాగునీటిని అందిస్తున్న ఆ చెరువులు ఇప్పుడు ఆక్రమణలకు గురై ఎండిపోయాయి, ఏయే కళాశాలల యాజమాన్యాలు ఎంతెంత ఆక్రమణలు చేశారనే లిస్టు కూడా నా దగ్గర ఉన్నది. అది కూడా నేను చెబుతాను. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులు ఎండిపోవడం చాలా ప్రమాదకరం. మూసీ ప్రక్షాళన, రివర్ ఫ్రంట్ ప్రొటెక్షన్ రెండూ జరగాలి. మూసీ నదికి, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు క్యాచ్‌మెంట్ ఏరియాగా ఉన్నటువంటి భూములకు సంబంధించి జి.ఓ.నెం.111ను తీసుకొచ్చారు.

(ఈ దశలో గౌరవ ఆర్థిక శాఖామంత్రి శ్రీ హరీష్‌రావు గారి నుంచి అభ్యంతరం)

హరీష్‌రావు గారూ మీరు మంత్రిగా ఉన్నారు. అలా చెయ్యకూడదు. ఈ జి.ఓ.నెం.111ను ప్రొటెక్ట్ చేస్తూ క్యాచ్‌మెంట్ ఏరియా దెబ్బతినకుండా ఆ చెరువులు నిండేటట్లు చేయాలి. ఎందుకంటే వారు మిషన్ కాకతీయ పథకం కింద పూడికలు తీయడం వలన రాష్ట్రవ్యాప్తంగా 46వేల చెరువులు తణుకులీనుతున్నాయని చెప్పారు. అందుకే నేను దీనిని కోట్ చేస్తున్నాను. దయచేసి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులు ఎండిపోకుండా జి.ఓ.నెం.111 ద్వారా ఆక్రమించుకొని ఇండ్లు నిర్మాణం చేసుకొని ప్రభుత్వానికి సంబంధించిన పెద్దలే అక్కడ నివాసముంటున్నారనే విషయం తెలుస్తున్నది. దానికి సంబంధించిన వివరణ కూడా చెప్పాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అట్లాగే మూసీ రివర్ ఫ్రంట్ గురించి కూడా ఈ ప్రభుత్వానికి దగ్గరగా ఉన్న కొంతమంది పెద్ద మనుషులు ఆక్రమించుకొని పెద్ద బంగ్లాలు కట్టుకొని చివరకు మూసీనది మీద పర్మీషన్ లేకుండా బ్రిడ్జీ నిర్మాణం కూడా చేపట్టి ఆక్రమించుకున్న పెద్దల భాగవతాన్ని కూడా ఈ రాష్ట్రప్రభుత్వం చూసి నదులను రక్షించాలి. దీనికి కావలసిన సమాచారం నా దగ్గర ఉన్నది, కావాలంటే ప్రభుత్వానికి ఈ సమాచారాన్ని అందజేస్తాను. అవసరమనుకుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం వస్తానంటే తీసుకెళ్లి చూపించడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. కాబట్టి వాటిని రక్షించే కార్యక్రమాలు చేపట్టాలని మీద్వారా కోరుతున్నాను.

నిన్న గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం...

(ఈ దశలో సభ్యులు శ్రీ కె.పి.వివేకానంద గారి నుంచి అభ్యంతరం)

అయితే అప్పుల గురించి మాట్లాడుకుందాం. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం అయిపోయిందని అంటున్నారని నేను అప్పులకు సంబంధించిన సబ్జెక్టు తీస్తున్నాను.

MR.SPEAKER:- Bhatti Garu, I have given you sufficient time. Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను మాట్లాడుతుంటే what is this running commentary sir? వీళ్లు మంత్రులా, సభ్యులా అని అడుగుతున్నాను. ఈ సభ హుందాగా ఉండాలని మొట్టమొదటిసారి గవర్నర్ గారు వచ్చి ఉభయసభల నుద్దేశించి మాట్లాడబోతున్నారు, సభ హుందాగా జరగాలి, బడ్జెట్ ప్రజెంటేషన్ ప్రాపర్‌గా ఉండాలి, అందులో ఉన్న అంశాలపై లోతుగా చర్చ జరిగి రాష్ట్రానికి మేలు జరగాలని మేము ఆశించి సహకరించాము. కానీ ఈ ప్రభుత్వం చేసిందేమిటంటే మా సభ్యుడు గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడుతున్న సందర్భంలో ఇంకొక మంత్రిగారు లేచి “కుక్కలను కొట్టినట్లు కొడతారు, ప్రజలు తరిమి కొడతారు, నువ్వు నావెంట రా బయటికి” అని ఒక మంత్రి మాట్లాడటం అంటే ఇదెక్కడి సభ అని అడుగుతున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

MR. SPEAKER:- Bhatti Garu 50 minutes is over. I have given you sufficient time. If you go on speaking for hours together, it is not possible. Already, much time has been given to you. Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, అప్పులకు సంబంధించి గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని అప్పులు చెయ్యలేదు, అన్ని అప్పులు చెయ్యలేదని చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రప్రభుత్వం 2020 – 21 వరకు తీసుకొచ్చిన అప్పులు రూ.3 లక్షలా 19వేల కోట్లుగా కనిపిస్తున్నది. బడ్జెట్ బారోయింగ్స్ ప్లస్ బడ్జెటేతరగా కార్పోరేషన్‌లకు ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు కలిపితే నా దగ్గర ఉన్న సమాచారం మేరకు రూ.3 లక్షలా 19వేల కోట్ల అప్పులు తీసుకొచ్చినట్లుగా కనిపిస్తున్నది. ఈ అప్పుల భారాన్ని 40 సంవత్సరాలు ఈ రాష్ట్రం మీద వేయబోతున్నారు. నాకు తెలిసి ఈ సంవత్సరమే రూ.14వేలా 500 కోట్లు ఇంట్రస్ట్ కడుతున్నది. అంటే దాదాపుగా రూ.22వేల కోట్లు అప్పులు కట్టడానికే ఈ ప్రభుత్వానికి సరిపోతున్నది. వచ్చే సంవత్సరం నుంచి ఇలాగే పెంచుకుంటూ పోతే సంవత్సరానికి 7 నుంచి 8వేల కోట్ల రూపాయలు పెరిగే ప్రమాదమున్నది.

2.50 ము. అప్పులు కుదించుకోకపోతే, ఈ అప్పుల్ని ఆపకపోతే, ఇది పెద్ద ప్రమాదకరంగా, భారంగా మారి రాష్ట్రం మోయలేనటువంటి పరిస్థితి వస్తుంది. అలాగే రాష్ట్రప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించారు. ఉదాహరణకు కాళేశ్వరం ప్రాజెక్టు తీసుకుంటే దానికి లక్ష కోట్ల పైననే అయినట్లు ఉంది. సీతారామ ప్రాజెక్టుకి రూ.15వేల కోట్ల నుండి రూ.20వేల కోట్లు పెట్టారు. అలాగే దుమ్ముగూడెం దగ్గర ఇంకో ప్రాజెక్టు నిర్మిస్తామంటున్నారు. దానికి రూ.20వేల కోట్ల నుండి రూ.25వేల కోట్లు అంటున్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకి రూ.33వేల కోట్ల నుండి రూ.35వేల కోట్లని అన్నారు. ఇలా ఈ ప్రాజెక్టులకి ఇన్ని లక్షల కోట్ల ఖర్చును చూపించి ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.11వేల కోట్లు కేటాయిస్తే ఈ ప్రాజెక్టులన్నీ ఎప్పుడు పూర్తి చేస్తారు?

ఈ పదకొండు వేల కోట్లలో కూడా సగం నిధులు కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు యొక్క విద్యుత్తు బిల్లులకే పోతుందేమోనని నా అనుమానం. ప్రభుత్వానికి మిగిలేది ఆరు నుండి ఏడు వేల కోట్ల రూపాయలు మాత్రమే. ఇన్ని లక్షల కోట్లతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామన్న ప్రభుత్వం సంవత్సరానికి ఏడు వేల కోట్లు ఇస్తే ఈ ప్రాజెక్టులన్ని ఎన్ని సంవత్సరాల్లో కట్టాలి అధ్యక్షా? కాబట్టి ప్రభుత్వం తప్పనిసరిగా మళ్లీ ఋణాల కొరకు బ్యాంకుల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నం చేస్తుంది. దయచేసి ఇకనైనా అప్పులు తీసుకురావద్దని, అప్పులు తీసుకువచ్చి ప్రజల మీద భారం వేయవద్దని కోరుతున్నాను.

గతంలో కూడా చాలా ప్రభుత్వాలు ప్రాజెక్టులు నిర్మించారు. ఈ రకంగా అప్పులు తీసుకువచ్చి నిర్మించలేదు. నాగార్జున సాగర్, ఎస్ఆర్ఎస్పి, శ్రీశైలం లాంటి ప్రాజెక్టులు నిర్మించారు. దేవాదుల, కడెం, శ్రీపాద ఎల్లంపల్లి అదే రకంగా రక రకాల సాగునీటి ప్రాజెక్టులు కట్టారు. కానీ, ఈ రకంగా అప్పులు తీసుకువచ్చి నిర్మించలేదు. ఇలా అప్పులు తీసుకువచ్చి కొద్దిమంది కాంట్రాక్టర్లు లబ్ధి పొందడం కొరకు చేసేటువంటి కార్యక్రమం మాత్రం చేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గౌరవ సభా నాయకుడు మమ్మల్ని సస్పెండ్ చేయించి బయటకు పంపించి మేము సభలో లేనప్పుడు నా గురించి, బయటకు పంపించిన రాజగోపాల్ రెడ్డి గారి గురించి మాట్లాడారు. ఇలా మేము సభలో లేనప్పుడు మాట్లాడారు కాబట్టి, ఈ సభలో ఈ అంశాలపై తప్పనిసరిగా క్లారిఫికేషన్ ఇచ్చుకోవాల్సిన అవసరం నాపై ఉంది.

MR. SPEAKER:- It is not correct. You confine to debate on Budget. Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మా గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడితే అది బడ్జెట్ అవుతుంది. వారి గురించి నేను మాట్లాడితే అది బడ్జెట్ కాకుండా ఎట్లా పోతుంది సార్? ఇది కరెక్ట్ కాదు సార్. You have to come to our rescue. సార్ నేను ఏమని అంటున్నానంటే, మిషన్ భగీరథ గురించి మా దగ్గరికి కూడా లేఖ పంపించారు. రూ.41,000 కోట్లు ఖర్చయిందని లెక్కలు చెబుతున్నారు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, వారు మాట్లాడుతూ, ఇప్పటికే 50 నిమిషాలు దాటిపోయింది. సభలో లేనటువంటి సభా నాయకుడి గురించి మాట్లాడుతూ, అనవసరంగా టైమ్ ప్రొలాంగ్ చేస్తున్నారు. దయచేసి ఇంతకంటే ఎక్కువ సమయాన్ని ఇవ్వవద్దు. వాళ్లున్న సభ్యుల సంఖ్యను బట్టి ఇప్పటికే వారికి చాలా ఎక్కువ సమయాన్ని ఇచ్చారు. ఇంకా సమయం ఇవ్వవద్దని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారు ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి. Don't prolong.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్ష మీరు కూడా ఉన్నారు. మీ ఆధ్వర్యంలోని బిఏసిలోనే మీరు ఎన్ని గంటలైనా మాట్లాడండి తప్పనిసరిగా వింటామని చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు ఇచ్చాం కదా!

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు మాట్లాడుతూ, సభలో లేనటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారి గురించి మాట్లాడుతున్నానని అంటున్నారు. మరి, నేను లేనప్పుడు వారు మాట్లాడవచ్చా? ఇదెక్కడి న్యాయం సార్. ఇద్దరికీ ఒకటే సమ న్యాయం ఉంటుంది కదా.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారు Please take your seat. You are deviating from the subject. Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మిషన్ భగీరథ గురించి మాట్లాడుతున్నాను. మిషన్ భగీరథకు సంబంధించి మా దగ్గరకు కూడా ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చారా? లేదా అని చెప్పి సంతకం పెట్టించుకోవడానికి వచ్చారు. నేను ఆ లేఖలని మొత్తం చదివాను, నా నియోజకవర్గంలోనైతే ఇది మొత్తం పెద్ద ఫ్రాడ్ అధ్యక్షా, ఈ విషయాన్ని మీ దృష్టికి కూడా తీసుకువచ్చాను. ఇప్పటి వరకు కూడా ఏ ఇంటికి ట్యాప్ పెట్టి నీళ్లు ఇవ్వడం లేదు. కానీ, ఇస్తున్నట్లుగా సంతకం పెట్టమని అన్నారు. Even రాజగోపాల్ రెడ్డి గారు సంతకం పెట్టి ఇచ్చింది కూడా వారి ఇంటికి నల్లా కనెక్షన్ రాలేదని, తాను సంతకం పెట్టాలంటే ఈ, ఈ పనులు చేయాలని వారు వ్రాసి సంతకం పెట్టి ఇచ్చారు అధ్యక్షా. దానిని కావాలంటే మీకే పంపిస్తాము అధ్యక్షా. మీరు చూడాలి.

రాజగోపాల్ రెడ్డి గారు పెట్టిన సంతకం చూపించి సభ మొత్తాన్ని తప్పుదోవ పట్టించారు. ఇది సభా హక్కులకు భంగం అధ్యక్షా. It is not correct.

(గౌరవ సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు తన దగ్గర ఉన్న పత్రాలను గౌరవ స్పీకర్ గారికి అందజేయడం జరిగింది)

MR. SPEAKER:- Bhatti garu, number of times I have appealed you to conclude. It is not proper. You are a senior Member. You have been given sufficient time. మీరు ఊహించిన దానికంటే ఎక్కువ ఇచ్చాం.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- రాష్ట్రప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా అభూత కల్పనతో ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు భ్రమలు కల్పించి సాధ్యాసాధ్యాలు లేనటువంటి ఇంత అమౌంట్‌ని లక్షా ఎనభై రెండు వేల కోట్ల రూపాయలకు పెంచి, ఇంత వస్తున్న ఆదాయంలో నేను ఆసరా పింఛను ఇస్తాను, రైతుబంధు ఇస్తాను, loan waiver చేస్తా, హౌసింగ్ చేస్తాను, ఎస్సీ డెవలప్‌మెంట్‌కి రూ.16,534కోట్లు ఇస్తాను అని ప్రభుత్వం చెబుతోంది.

MR. SPEAKER:- Batti garu you are once again deviating from the subject.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఇది బడ్జెటే కదా.

మిస్టర్ స్పీకర్:- అదంతా ఇదివరకు మీరు చెప్పారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను ఇదివరకు చెప్పలేదు. ఇవన్నీ ఇస్తానని ఒక భ్రమను కల్పించడం కోసం ఈ సంఖ్యను పెంచి ఈ సభని, ఈ రాష్ట్ర ప్రజల్ని మోసం చేస్తున్నారు. అధ్యక్షా, గతంలో కూడా రైతుబంధు పథకం క్రింద కేటాయించిన నిధులను అప్పుడు హుజూర్‌నగర్ ఉప ఎన్నికలు వచ్చినప్పుడు నిధులను విడుదల చేయడం జరిగింది. కాబట్టి, ఈ రకమైనటువంటి బడ్జెట్ రాష్ట్రానికి

క్షేమం కానేకాదు. వాస్తవాలకి దగ్గరగా ఉండేటట్లుగా ప్రజలకి ఇచ్చే హామీలు నెరవేరేటట్లుగా, ప్రధానంగా నిరుద్యోగ యువతకు మేలు చేసేటట్లుగా ఈ బడ్జెట్ కేటాయింపులు ఉండాలి, ఖర్చు ఉండాలి. అలా లేకుండా ఈ రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టిస్తున్న ఈ బడ్జెట్‌తో నేను పూర్తిగా విభేదిస్తున్నాను.

MR. SPEAKER:- Now, the House is adjourned to meet again at 10.00 am tomorrow.

(The House then adjourned at 2.59 PM to meet again at 10.00 AM on Thursday, the 12th March, 2020.)

"PUBLISHED UNDER RULE 347 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE TELANGANA LEGISLATIVE ASSEMBLY AND PRINTED AT ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD."